Registered No. 1118

విడివర్తక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 9-2-42 సోమవారము MADRAS, MONDAY FEBRUARY 9, 1942 ★ No. 307

315160

ప్రకటన

"ఎలెక్ట్రిషియన్సు వుద్యోగములకు అనుభవము (experience) కలవారు 15-2-42 తేదీలోగా కావలసిన మినిమమ్ జీతము నుపహరించుచు దరఖాస్తులు పంపగలవచ్చును. గవర్నమెంటు వైరింగుకోసం సర్టిఫికెట్టున్నూ, ప్రసిద్ధిగల కంపెనీలలో, "A C 3-phase power and lighting" విషయమై వైరింగులో అధమపక్షమ మూడు సంవత్సరములు అనుభవముగలవారు మాత్రము దరఖాస్తులను, వుయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ - జనరల్ మేనేజరుగారికి పంపగలవలెను."

- జనరల్ మేనేజరు,
షుగర్ ఫ్యాక్టరీ, ఉయ్యూరు.

టెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 18-2-42 తేదీ పగలు 2 గంటల వరకు గ్రేటు వార్తరక్ ట్రంకురోడ్డుయొక్క మైలు 226/8 4 లో కుప్పగంజి వానకు అడ్డముగా ఒకొక్కటి 30 అడుగులు గల రెండు స్పానులు బ్రిడ్జి కట్టుట (యెస్టిమేటు రూ. 60,000/-)కు టెండర్లు స్వీకరించబడును.

పూర్తి ప్లానులు స్పెసిఫికేషనులు సెట్టు 1-కి రూ. 15/-కును టెండరు అప్లికేషను ఫారం ఒకొక్కటి రు 0-4-0 కును అమ్మబడును. టెండరు నోటీసును ఆఫీసు పనిచేయు రోజులలో పని 11 గంటలనుంచి సాయంత్రము 4 గంటలలో పని యీ ఆఫీసులో చూచుకొనవచ్చును.

బెజవాడ ఇంజనీరింగు ఆఫీసు, తే 3-2-42. } (సం.) పి. యస్. బాబ్జీ, జిల్లాబోర్డు యింజనీరు, సబ్ డివిజను.

వేలము నోటీసు

పశ్చిమగోదావరి జిల్లాబోర్డు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1-4 1942 నుండి 31-3 1943 వరకు ఆఖరువరకు ఒక సంవత్సరమునకు పశ్చిమగోదావరి జిల్లాబోర్డు యాజమాన్యమున గల పశువధశాల పశులలోను, సుంకము వసూలు చేయుట కొరకు క్రింద తెలిపిన నెల జీతాలు పాటలలో ప్రచురించిన నోటీసుకు మనలో నమోదు చేయబడిన వాటి కెదురుగా చూపిన జేదేలు సుంకము, ఆయా స్థలములలో ఆ గ్రామపుద్యోగస్తులు వల్ల బహిరంగముగా వేలము వేయబడును. యీ దుమూలముగా ప్రచురణ నోటీసు కలిగియున్నవారు యీ జిల్లాలోని యేయే కలెక్టరు ఆఫీసు లేదా యింజనీరుగారి ఆఫీసు లేదా సబ్ ఆఫీసరుగారి ఆఫీసులోగాని లేక జిల్లాబోర్డు ఆఫీసులోగాని తగు సమాచారమును దరఖాస్తుమీద తెలుసుకొనవచ్చును.

పశ్చిమగోదావరి జిల్లాబోర్డు ఆఫీసు, ఏలూరు 2-2-42 } (సం.) మూ. రంగయ్య, అధ్యక్షులు.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీ క్రింద మందులు యీ క్రింద వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ: సమస్త రోగ సంబంధ వ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
స్త్రీసుధ: స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు 60 మాత్రలు రు. 3-0-0
ఆనందసుధ: బలహీనత, సమస్త వ్యాధుల కు॥ రు. 2-8-0
ప్రదరామృతము: స్త్రీల శ్వేత రక్త ప్రదరములకు 60 మా॥ రు. 4-0-0
ప్రమేహసుధ: సమస్త శుక్లనష్టములకు 60 మాత్రలు రు. 4-0-0
రత్నసుధ: చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
దివ్యసుధ: గర్భిణీ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
సర్వసుధ: ముష్టిమైథునము, నరముల బలహీనతకు 60 మా॥ రు. 10-0-0
సర్వామృతము: పాండువు, మధుమేహము మొ॥ వానికి 60 మా॥ రు. 4-0-0
సుధానిధి: దగ్గు, ఆయాసము, క్షయలకు 60 మాత్రలు రు. 4-0-0

ఇంకను శాస్త్రీయమగు సమస్తాయుర్వేద ఔషధములను, ఆత్యుపయోగకరము లగు వైద్యగ్రంథములను దొరకగలవు. కేట్లాగు ఉచితము.

FREE
STANDARD HEALTH
A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.
GREENFIELDS LIMITED SRINAGAR KASHMIR

వధువు కావలెను

"గౌరవకుటుంబమునకు చెందిన ఆర్య వైశ్య యువకునకు నక్కని వధువు కావలెను." బాక్సు నెం. 159 c/o ఆంధ్రపత్రిక.

రైస్ మిల్లులకు ఎమరీ
EMERY FOR RICE MILLS

ఫార్వర్డ్ కాంట్రాక్టు యివ్వబడును టన్ను 1 కి రు 160/లు. పూర్తి వివరములకు 0-1-3 అణా పంపవలెను.

Diamond Emery & Products co,
Wigram Rd. Rajahmundry.

-:జాతక ఫలములు:-

జననతేది జననకాల ఘడియలుగాని యించుమించుగా ప్రస్తుత వయస్సుతో 2అ: చేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు; కళత్ర సుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని 1 సం॥ వరకు మాసవారీ ఫలములకుగాని రు 1/4 అగును.

ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము.
(వయా) కేసుబ. తూర్పుగోదావరిజిల్లా.

అద్భుతమైన 2-వ వారము

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

6-2-42 శుక్రవారం

శోభనాచల పిక్చర్సువారి క్రొత్త తెలుగు టాకీ

భక్త ప్రహ్లాద

గగ్గయ్య, రాజేశ్వరి, రామకృష్ణ శాస్త్రి, కుంచట్ల, నారాయణరావు, వరలక్ష్మి, వరిపూర్ణ, కోటీశ్వరరావు మున్నగు సుప్రసిద్ధులు నటించినది.

ఇందుతో ప్రసంగములు జరుగు యువదర్శీలుకూడా తెలుగులో ప్రదర్శించబడును.

భారతదేశ రక్షణము

పండలపాక చేనేత వస్త్రములు

వాడి, భారతదేశ సౌభాగ్యమును పెంపొందింపుడు.

ది ఇండియన్ హేండ్‌లూం టెక్స్‌టైల్స్ కంపెనీ (రిజిస్టర్డు)
పండలపాక, తూర్పు గోదావరిజిల్లా.

స్థాపితము 1928. శ్రీరామజయం. టెలిగ్రాములు: "STARLO"

తాము దయచేసి దీనిని తమ బంధుమిత్రులకును, షరాఫ్ వ్యాపారులకును, నగలవర్తకులకును, విశ్వబ్రాహ్మణులకును తెలియజేయవలయునని ప్రార్థించుచున్నాను. తగ్గింపు ధరలు.

తమ విలాసములను వివరముగ వ్రాయవలయును

నెం. 1 ఇమిటేషన్ చక్రసాన ఎఱుపు.				రంగూన్ కమలములు.		
బర్మాసైజు.	కారట్ సైజు.	వెల రు. అ. పై.	సైజు.	1-వ రకం రు. అ. పై	2-వ రకం రు. అ. పై.
నాయకు		0 7 6	½ రతినుంచి 3 రతుల వరకు రతి 1 కి	0 12 0	0 10 0
1, 11-16		0 7 6			
2 బర్మా	7 కారట్ సైజు	0 8 0	100 స్టోనులకు రతి 1-కి 2½ మంచిరాళ్లు 3	27 8 0	22 0 0
3 ...	8 ½	0 9 0			
4 ...	2 కారట్ ఒకటి	0 9 6	4, 5 ...స్టోనులకు	22 8 0	19 0 0
5 ...	2½, 3	0 9 9	6, 7 ... ,,	19 8 0	16 0 0
6 ...	3½, 4	0 10 6	8, 9, 10... ,,	16 8 0	13 8 0
7 ...	4½, 5	0 11 6	11నుంచి 16వరకు,,	14 8 0	12 0 0
8 ...	5½, 6	0 12 6	17 ,, 20 ,, ,,	13 8 0	10 8 0
9, 10...	7, 8, 9	0 13 6	21 ,, 30 ,, ,,	11 8 0	8 8 0
	10, 12	0 15 6	31 ,, 100 ,, ,,	9 8 0	8 0 0
కోడిబర్కటి ఎర్ర రాళ్లుపన్నా		1 2 0			

సరకులు వి. పి. పి. ద్వారా పంపబడును.
డిస్కౌంట్లుగాని, కమీషన్ గాని లేవు

యస్ జె. సుబ్రహ్మణ్యశ్రేష్ఠి,

షరాఫ్ అండ్ జూయలర్, తిరుచినాపల్లి.

నోటీసు

ఈ దిగువ తెల్పిన వీధిలోని నివాసులు తమకొవీధిలో 20 సం॥రములకు పైగా రహదారి హక్కుకలదనియు, కాబట్టి సదరు వీధిని కార్పొరేషనువారు స్వాధీనపర్చుకొని, బహిరంగ బాటగా ప్రకటించవలసినదనియు కోరుటచే యిందుమూలముగా తెలియజేయునదేమనగా, అట్టి ప్రకటనకు యెవరికైనను ఆక్షేపణ లున్నయెడల, యీ నోటీసు తేదీ లగాయితు పదునైదు దినముల లోపల తమ ఆక్షేపణలను, కమీషనరుగార్కి తెలియపర్చవలెను. ఆలోపుగా ఎట్టి ఆక్షేపణలు చేరనిచో, సదరు వీధిని కార్పొరేషనువారు స్వాధీనపర్చుకొని బహిరంగ మైనదిగా ప్రకటించెదరు

వీధి పేరు ఆర్. యస్. నెంబర్లు. 30, 31, 79 లోని భాగములలో అమ్మాయి అమ్మాళ్ వీధి యందలి ప్రైవేట్ పోర్షన్.

మదరాసు కార్పొరేషను 3-2-1942 } ఓ. పుల్లారెడ్డి, కమీషనరు.

కుష్ఠు, బొల్లి వగైరా

ఈ వ్యాధులకు, సిగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. శ్యాంపిలుకు ఇనిషియల్ వి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, టి. రెడ్డి & కంపెనీ, [illegible]

ఆయుర్వేద సౌషధ శాల,

[illegible]

మెస్సర్స్ ఎంకరాలజీ ఇన్స్టిట్యూట్ కాలుండివసతి, దక్షవరసు. రు 2. లిబర్టీ-సుబ్రదాయకమైన సంతానసాధనము. రు 2.
Dr. C. Bhattacharjee H.M.D.
40 యేండ్ల అనుభవము
120, Ashutosh Mukherjee Road.
Calcutta. Phone—South—2467.

మదనరామేశ్వరలేహ్యము

మేహము, నిస్త్రాణ, నిస్పృహ, బిళ్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలి వీర్యవృద్ధి బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4 వి. పి. రు 0-7-0 క్యాటలాగు యాచితము.

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేసి, (నెల్లూరుజిల్లా)

నోటీసులు

దిగువ తెల్పిన రసుములను, 1942-43 సం॥రము వసూలుచేసుకొను హక్కులు ది 25-2-1942 తేదీన మధ్యాహ్నం గం॥ 1 నుంచి, మునిసిపల్ ఆఫీసువద్ద బహిరంగముగా వేలం వేయబడును

(1) జంతువధశాల,
(2) కృష్ణాపడవలరేవు,
(3) ఇసుక ప్రోసుచేసుకొనుట,
(4) బళ్ల స్టాండు,
(5) బస్సుస్టాండు,
(6) కోర్టు, బస్సు స్టాండులలోని చెత్త ప్రోసుచేసుకొనుట హక్కు.

2 అచ్చుపనికి, కిరసనాయిలు, పెట్రోలు, చిల్లరసామానులు, జొన్నలు, శెనలలు, ఉప్పు, నువ్వులనూనె, తెలకపిండి జొన్నచొప్ప, ఆయుర్వేద ఔషధములు, స్టేషనరీ వస్తువులు, చెత్త, పాకీబళ్లకు కావలసిన కమ్మలు, యితర భాగములు 1942-43 సం॥రమునకు సరఫరాచేయుటకు గాను ది 25-2-42 వ తేదీ సాయంత్రము గం. 4 ల వరకు సీలుచేయబడిన టెండర్లు తీసుకొనబడును. వివరములకు బెజవాడ మునిసిపాలిటీ కమీషనరుగార్కి వ్రాసుకొనుడు.

6-2-42, కమీషనరు.

శ్రీకాకుళం సబ్ జడ్జి కోర్టు ఫయిలు O. P. 2/42

పిటీషనరు:—కొర్లాం వెంకటరమణరావు మైనరుగా॥ పితామహుడు చెహోరా ఆదినారాయణపట్నాయకు.

రెస్పాండెంటు:—కొర్లాం సీతారామస్వామి మైనరుగా॥ తల్లి సూరమ్మ.

ఈ నెంబరు పిటీషనరుని తండ్రి కొర్లాం ఆదినారాయణ పట్నాయకు చనిపోయినందున వానికి తెలుగులో వాగ్పూర్ రైల్వే కంపెనీనుండి రావలసిన రు 7850/-లు యీపిటీషనరు రాబట్టేనిమిత్తం యీకోర్టులో Succession Certificate నుప్పొందుటకు దాఖలు చేసిన పిటీషను 20-2-1942 తేదీకి వాయిదాపడియున్నది. అందుకు యెవరికైనా ఆక్షేపణయున్నయెడ వాయిదాతేదీనాడు పగలు 11 గంటల యీకోర్టులో తెలియపర్చుకోవలెనని యీ గుమూలముగా ప్రకట చేయబడినది.

నర్సాపూరు 4-2-42 } పి. సూర్యనారాయణరావు, పిటీషనరు తరుపు ప్లీడరు.

చిత్తూరు జిల్లా కోర్టులో
O. E. P. No 400 of 1941
O. S. No. 110 of 1939

వాదులు:—బి. జి. చిన్నసామినాయుడు వగైరాలు.

ప్రతివాదులు:—మేడిత మునిసామిశెట్టి వగైరాలు.

పై నెంబరులో అడుమానము డిక్రీ దాఖలాపత్రములను వాదులు ఏలమనకు కోరినందున ఏలమత్తులు నిర్ణయించుటకు గాను 16-2-42 తేదీకి వాయిదా వేయబడియున్నది

ప్రతివాదులు లాదినము హాజరు కానంతట వారి పక్షాన తీర్పుకాబడునని తెలియచేయడమైనది.

చిత్తూరు 7-2-42 } ఇ. శాస్త్రి, వాది వకీలు.

"పల్నాటి పౌరుషము"

(నాటక. 10 అ.) అశోకవనము, రామదాసు; కురంగి (కావ్య) ఒక్కొక్కటి 10 అ. పాపులలో' హృదయమూర్తి వాచేవి. నాగార్జ్ఞ దమ్మపేయింపుడు మీషోటోలేర్చి (పంగ నామముల రామచంద్రరావు, (రాడీపేట, గుంటూరు.)

ప్రకటన

అసంఖ్యాకులగు మా పాలిసీహోల్డర్లకు, శ్రేయోభిలాషులకు ఏజంట్లకు సంతోషపూర్వకముగా తెలియజేయునదేమనగా, 1941 డిశంబరు 31 వ తేదీతో అత్యమైన సంవత్సరమునకు పూర్తి సిన కంపెనివారి వ్యాపారము రు.1,66,00,000లకు మించియున్నది. అందులో రు 13,57 524లు క్యాపిటల్ ఆబ్లిగేషన్ ఫండుకు చేరియున్నది.

నేషనల్ యిన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: కలకత్తా.
(స్థాపితము 1906)
బ్రాంచి ఆఫీసు:
నేషనల్ యిన్‌స్యూరెన్సు బిల్డింగ్సు,
362, చైనాబజార్ రోడ్,
టెలిగ్రాఫ్ అడ్రెస్: మదరాసు.

సబ్ ఆఫీసు: 171, న్యూ స్ట్రీట్, మధుర.
సబ్ ఆఫీసు: 5, కెంపెగౌడ రోడ్, బెంగుళూరు.

Why Worry About Your Investments?

In these days of World War Western India's Policy is the Safest and most remunerative investment.

★

Ordinary Paper investments may be affected by market fluctuations, but the Insurance Policy increases by addition of Profits and is always above par.

★

Unsurpassed Triennial Bonus Per 1000

W. Life Rs. 67-8 Endowment Rs. 54

Wanted District Organisers.

For particulars apply to:—

WESTERN INDIA LIFE INSURANCE CO. LTD., SATARA.

M/S KOMMAREDDI BROTHERS, Chief Organiser.
Municipal Buildings Road, Ellore.

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి శుక్లమును నిలిపి, [illegible] వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములకు, రతి దారుఢ్యమును కలిగించు. సీసా 1-కి రు. 2-8-0 పోస్టేజితో. కేటలాగు పుచితము. పి. ఆర్. [illegible] రాజమండ్రిపురం, తూ॥గో॥

గుట్టుం మార్కు అమ్మాదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

"6-వ పశు వ్యావసాయక వస్తు ప్రదర్శనము"

గోవాడలో (తేనాలితాలూకా)

[illegible] జనవరి 13, 14 వ తేదీలలో ఎద్దులపందెములు జరుగును [illegible] సువులకు 40 బహుమతులు

రైతుమహాసభలు

[illegible] నాయుడుగారు, అడ్వకేటు. [illegible] నారాయణమూర్తి నాయుడుగారు, [illegible] రు. 116/-లు బహుమతులు [illegible] భాస్కరీయ ఏటుకూరి నరసయ్య చౌదరిగారికి వ్రాయబడిన "రైతు [illegible] 12 [illegible] బాలికచే చెప్పబడును.

ఆలపాటి సూర్యనారాయణ.

ఆంధ్రదేశ వార్తలు

కడప

ఫిబ్రవరి 7:—కడప మునిసిపల్ పభ్యురాలైన శ్రీమతి బి. కోటమ్మగారిని గౌరవ ఎక్స్ట్రా అసిస్టెంటు రిక్రూటింగు ఉద్యోగినిగా మిలిటరీ అధికారులు నియమించిరని తెలియుచున్నది. (స్వ. వి.)

శ్రీకాకుళం

ఫిబ్రవరి 6:— శ్రీకాకుళం డిప్యూటీ సూపరెండెంటు శ్రీ ఎ. రామారావుపంతులుగారు బళ్లారికి బదిలీ చేయబడినందున వారి స్థానే శరచ్చంద్రపాణిగారు (విశాఖపట్నం జిల్లా సూపరెండెంటు గారి వద్ద అసిస్టెంటుగా నున్నవారు) యీవూరు బదిలీ కాబడిరి. (స్వ. వి.)

అనకాపల్లి

ఫిబ్రవరి 6:—అనకాపల్లి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ బుద్ధ మహాలక్ష్మి నాయుడుగారికి రావుసాహెబ్ బిరుదొసంగబడిన సందర్భమున శ్రీ గౌరి జాతీయసంఘమువారు శ్రీ వారి గౌరవార్థము గవరసాలెం ఎలిమెంటరీ స్కూలుభవనమందు మొన్న సాయంకాలము అల్పాహార విందొసంగిరి. (స్వ. వి.)

బరంపురం

ఫిబ్రవరి 6:—గతదినము 25 సంవత్సరములక్రితం స్థాపించబడి యిప్పటివరకు నిర్వహించబడుచున్న వేసుజాక్క ముద్రణాలయము స్వంత భవనప్రవేశము గావించబోవు సందర్భమున పురప్రముఖులకు, ఆఫీసర్లకు పత్రికలు, ముద్రణాలయాధికారులకు అల్పాహారవిందు శ్రీయుత దేవరాజు వెంకటకృష్ణారావుగారు గావించిరి. (స్వ. వి.)

మంగళగిరి

ఫిబ్రవరి 6:—స్థానిక సబ్ మేజస్ట్రేటు జనాబ్ సైయ్యద్ మహబూబ్ సాహెబుగారు సేల్స్‌టాక్స్ ఆఫీసరుగా తెనాలికి మార్చబడిరి. జి. సింహాద్రిగారు యీచటి మేజస్ట్రేటు ఛార్జి పుచ్చుకొనిన సందర్భములో యీరోజు సాయంత్రం పురప్రముఖులపై ఇరువురకు విందొసగిరి. (స్వ. వి.)

బెజవాడ

ఫిబ్రవరి 7:—బెజవాడ మాజిక్ ఎకాడమీహాలు శ్రీ హెచ్. నారాయణరావుగారిని అధ్యక్షులుగను, జి. నాగలింగయ్యగారిని కార్యదర్శిగను, మరికొంతమంది సభ్యులను ఎన్నుకొనిరి. పింగరాజు కృష్ణమోహనరావుగారిని పుపాధ్యక్షులుగా ఎన్నుకొనిరి. ఈ సంఘము ధన స్వీకరణ నిమిత్తం ఒక నాటకము చేయవలెనని నిర్ణయించిరి. (స్వ. వి.)

పలమనేరు

మదనపల్లి, ఫిబ్రవరి 7:—

పలమనేరు మాజిస్ట్రేటు శ్రీయుత జానవిశ్వేశమ్ గారు, ఈతరాజులు నాగడు, మరియు బయన్ సాహెబ్‌లను సెమన్సుకు కమిట్ చేసిరి.

వీరు నవంబరు నాల్గవతేది జానకమ్మ అను 25 సంవత్సరముల వితంతువును నగలకై హత్య చేసి శవమును బావిలో వేసిరని నేరము మోపబడియుండెను. (స్వ. వి.)

రేలంగి

ఫిబ్రవరి 7:— రేలంగిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణ మహోత్సవము యీసంవత్సరము మిక్కిలి వైభవముగా జరుపబడినది. యిచ్చట దేవస్థానముల యెగ్జిక్యూటీవు ఆఫీసరుగారయిన శ్రీ రామినీడి సత్యనారాయణగారు యాత్రికుల యొక్క సౌకర్యార్థం చక్కని యేర్పాట్లు గావించిరి దాదాపు 8000 లు ప్రజలకు అన్నదానము విరివిగా జరిగినది.

మాసావేట

కడప, ఫిబ్రవరి 7:-ఈనెల 4 తేది రాత్రి చోటి తాలూకా మాసాపేట గ్రామములో రాయచోటితాలూకా సబ్ రిజిస్ట్రారుగారైన శ్రీ కె సత్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతక్రింద యుద్ధప్రచారక సమావేశము జరిగెను. చాలామంది ప్రజలు హాజరైయుండిరి. యుద్ధమునకై ద్రవ్యసహాయము, జనసహాయము వస్తుసహాయము చేయవలెనని కోరబడెను. (స్వ. వి.)

సత్తెనపల్లి

గుంటూరు, ఫిబ్రవరి 6:—

ఇచ్చటి శ్రీ శరబయ్య హిందూహైస్కూలు, వార్షికోత్సవము ఇటీవల శ్రీయుత పి. అచ్యుతమేనన్ ఐ. సి. యస్. గుంటూరు కలెక్టరుగారి అధ్యక్షతక్రింద జరుపబడెను. శ్రీయుత సుబ్బయ్యశెట్టి, హెడుమాస్టరు, తమనివేదికను చదివిరి. శ్రీయుత ఆర్. ఎం. వి పి. నరసింహారావుగారిచే యివ్వబడిన రేడియో ప్రారంభమహోత్సవమును శ్రీయుత డా॥ ఎ॥ తెల్లాకుల జాలయ్యగారు జరిపిరి. (స్వ. వి.)

ఆంధ్రదేశంలో సభలు

ఆంధ్రరాష్ట్ర ఆరోగ్యప్రచారక సభ

తెనాలిలో మార్చి 3 వ తేదిన జరుగును

ఆంధ్రరాష్ట్ర ఆరోగ్యప్రచారక మహాసభ ప్రథమసమావేశమును తెనాలిలో మార్చి 3 వ తేదీ జరుపుటకై ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆహ్వానసంఘ మేర్పరుపబడినది ఈ సంఘమునకు పండితులు రామలింగయ్యగారు అధ్యక్షులుగా కందుకూరి సూర్యనారాయణగారు వేదాంతం శ్రీనివాసాచార్యులు గారు ఉపాధ్యక్షులుగను డాక్టరు డి. వి. కృష్ణకట్టాచార్యులుగారు కోశాధికారిగాను డాక్టరు కనుపులేటి కృష్ణమూర్తిగారు కార్యదర్శిగాను, డాక్టరు మురికిపూడి రామకోటీశ్వరరావు, చావలి రామకోటీశ్వరరావుగారు సహాయకార్యదర్శులుగను యెన్నుకోబడిరి.

గోవాడ పశుప్రదర్శనము

గుంటూరు సీమస్థితసంఘమువారి యాజమాన్యమున గోవాడవద్ద శివరాత్రిమహోత్సవ సందర్భమున పశుప్రదర్శనము ఫిబ్రవరి 16, 14వ తేదీలలో జరుగును. ఆరోజున సాయంకాలం సీమర్యయితు మహాసభ జరుగును ఎడ్లపోటీలు, పందెములు గ్రామ చేతిపరిశ్రమ ప్రదర్శనములు, స్వదేశీయ ప్రదర్శనము జరుపబడును.

భీమవరం

వ్యవసాయ పారిశ్రామిక వస్తు ప్రదర్శనము

శివరాత్రికి ద్వితీయ వ్యవసాయ పారిశ్రామిక వస్తు ప్రదర్శనము, భీమవరములో శ్రీయుత అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారి (ఎం. ఎల్. ఏ) ఆధిపత్యమున భీమవరం బోర్డు ప్రాథమికోన్నత పాఠశాల భవనమున జరుగును.

ఈ ప్రదర్శనములు, 13-2-42 మొదలు 17-2-42 తేదీవరకూ, నిత్యమూ సభలు సమావేశములు జరుగుచుండును. గృహపరిశ్రమలు, వ్యవసాయ విషయములు, పశుపోషణ పద్ధతులు, వేదాంత గోష్ఠులు, ఖగోళ శాస్త్ర విషయములు, గ్రంథాలయోద్యమ వృత్తాంతములు మొదలైన అనేక విషయములపై ప్రముఖులచేత ఉపన్యాసములు యేర్పాటుచేయబడినవి.

ఇంతే గాక, మంచిపోషణలో ఉన్న పశువులయిన ఆవులకు, మంచినిదరైన గిత్తలకు, డ్లజతకు, గృహపరిశ్రమలకై, స్త్రీ వస్త్రములకు, అల్లిక, కుట్టుపనులలో ప్రవీణత కలిగినవారికి, నూలు వడుకు పోటీలో గెలుపొందిన బాల బాలికలకు, మంచిజాతి కూరలు, కాయలు పండించినవారికి, బహుమతులు యిచ్చుటకు యేర్పాటులుకూడ చేసినారు. (స్వ. వి.)

వేదన పారిశ్రామిక విజ్ఞానమండలి

పెడన, ఫిబ్రవరి 7:—

పైమండలి ప్రథమ వార్షికోత్సవం 15 వ తేదీన బందరు మునిసిపల్ కమిషనరు శ్రీ వి. మల్లప్పగారి అధ్యక్షతన జరుగనున్నది. శ్రీమతి జొన్నలగడ్డ అన్నపూర్ణాదేవిగారు సభను ప్రారంభించెదరు. (ఒ. వి.)

పామర్రు విద్యార్థిసంఘము

పైన పేర్కొనబడిన యీ సంఘ యాజమాన్యమున యీ నెల 18, 19, 20 తేదీలలో గ్రామ సైన్సుకళాశాల కృష్ణాజిల్లా యువజనసంఘం అధ్యక్షులు శ్రీ కె. ఎన్. దాసుగారి యాజమాన్యమున జరుగును. ఆటలు, పోటీలుగూడ జరుగును.

అనంతపురం రాయలసీమ కళాశాల వార్షికోత్సవము

ఈనెల 14 తేదీ అనంతపురం కాలేజి వార్షికోత్సవము జరుగును. బెంగుళూరు ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు డా॥ జె. సి. గోషుగారు అధ్యక్షత వహింతురు. 13 తేదీ పూర్వ విద్యార్థులతో గూడ సంబరములు జరుగును. 15 తేదీన పాతవిద్యార్థుల సమావేశము ఏర్పరుపబడినది. (స్వ. వి.)

అహోబిలంలో బ్రహ్మోత్సవం

శ్రీ అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవం ఈనెల 20 మొదలు మార్చి 4 వరకు జరుపబడును.

కృష్ణాజిల్లా హిందీసభలు

ఈనెల చివరి వారములో బెజవాడలో కృష్ణాజిల్లా హిందీసభలు, హిందీప్రచారక మండలి సమ్మేళనము జరుపుటకు యేర్పాట్లు చేయబడుచున్నవి.

కర్నూలుజిల్లా కాంగ్రెస్ సంఘము

కర్నూలుజిల్లా కాంగ్రెస్ సంఘము యొక్క సాధారణసమావేశము జిల్లాకాంగ్రెస్ ఆఫీసులో మార్చి 24 వ తేదిన మంగళవారంనాడు జరుగును.

నెల్లూరు మండల కవులచరిత్ర

సంకటించుటకై నెల్లూరివారి ప్రయత్నము

నెల్లూరుసభ తీర్మానాలు

(స్వకీయవార్త)

నెల్లూరు, ఫిబ్రవరి 8:—

ఉపాధ్యాయపండితపరిషత్ కార్యదర్శి మహామహోపాధ్యాయ శ్రీ నన్నపనేని సుబ్బరాయుడు గారి ఆహ్వానమును మన్నించి తదధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన నెల్లూరి భవనములో నెల్లూరు విద్యాసంస్థలలోని మహోపాధ్యాయులు మరి కొందరు పండితులును 7-2-42 నాడు సాయంకాలము సమావేశమై.

అధ్యక్షులను శ్రీ రెడ్డిగారు తొలిదొట్ట కుండలకవుల చరిత్రావశ్యకతను గూర్చియు, వారి స్వరూపమును గూర్చియు, ప్రసంగించి నడిపిరి.

గ్రంథరచనా ప్రణాళిక

అంత శ్రీ సుబ్రహ్మణ్యశర్మగారు విషయవిభాగము గావించి తొలుత ప్రణాళికనుచదివి అధ్యక్షులవారి కందిస్తూగా వారిమీద అధ్యక్షులు కొన్ని యంశములపై ఈక్రింది యభిప్రాయములను సూచించిరి

1. 19 వ శతాబ్దముకడవరకుఉన్నకవులందరి విషయము ఈ చరిత్రమున నుండవలయును.

2 ప్రకృతము నెల్లూరు మండలమువ్యాప్తి చేలిపోయిన ఒంగోలు తాలూకా పూర్వకవులచరిత్రములను ఇం దుండవలెను.

3 మండలమున ందలి ప్రభువుల కంకితముగా గ్రంథములు వ్రాసిన యితర మండల కవులచరిత్రమును యథోచితముగ నిందుండవలయును.

(4) బహుకాలవాసము చేసి, పర్యటనమునజేసి ఈ మండలమున స్థిరపడిపోయిన కవులచరిత్రములను అందుండదగును.

ఆవల శర్మగారి పత్రికలో సూచింపబడినట్టియు, పండితులు అప్పటప్పటికి జెప్పిన బహువిషయములను గూర్చి చర్చలు జరిగి సిదప ఈక్రిందితీర్మానములు గావింపబడెను

తీర్మానములు

(1) పరిషత్కార్యదర్శులు ఇప్పటికి జెలిసిన నెల్లూరు కవుల పట్టికనొకదానిని యీయూరుచేసి పండితులందఱికిని బంపి ఆపట్టికలో జేర్చదగినవేర్లు ఇంకను ఉన్నయెడ ఒక్కొక్కరును కార్యదర్శులకు గ్రాయట్లు ప్రార్థింపవలయును, ఇందు పద్యకవులు, గద్యకవులు, యక్షగానకవులు, ఇట్టి వారందఱు నుండవచ్చును.

(2) ఈపట్టికి తయారైనపదప మరల పండితులు సమావేశమై చరిత్రనిర్మాణక్రమమునుగూర్చి ఆలోచింపవలయును.

సభకు ఉపాధ్యాయపండితులు గాక సుబ్బరామయ్య, నేలటూరు రామకృష్ణయ్యంగారు, సుబాపాటి యానాదిరెడ్డి, కేసరి సుందరరామశర్మ మొదలునవారును వచ్చేసియుండిరి.

ఆంధ్రమహాసభ ఆర్గనైజరు రాయలసీమ ప్రచారం

బెజవాడ, ఫిబ్రవరి 7:—

ఆంధ్రమహాసభ వ్యవహర్త పొణుసుపాటి వెంకటనారాయణమూర్తిగారు రాయలసీమ నెల్లూరు జిల్లాలందు ఆంధ్రమహాసభ ఆర్గనైజరుగా నియమితులై ఈ గోజున రాయలసీమకు బయలుదేరనున్నారు. 15-2 42 తేదీ నుండి ఆరిల్లాలందు సంచారము చేసెదరు. (స్వ. వి.)

శ్రీశైలంలో అడ్డపల్లికి మహోత్సవము

శ్రీశైల వీరశైవమహాసభవారు ఈనెల 12 వ తేదీని అడ్డపల్లికి మహోత్సవము 13 వ తేదీన మల్లికార్జునస్వామి వంశీతారాధ్య జయంతి జరుపెదరు. 14 వ తేదీన మహాభిషేకము జరుగును.

బందరు తాలూకా రైతుసంఘ

పైసంఘకార్యనిర్వాహకవర్గ సమావేశము ది 14-2-42 నందమూరు గ్రామమున కాకూరి రంగదాసుగారి తోటలో సాయంత్రము 3 గంటలకు జరుగును. అధ్యక్షులు: చదలవాడ పిచ్చయ్యగారు, ప్రారంభకులు: చాగర్లమూడి బ్రహ్మానందరావుగారు.

ఆంధ్రరాష్ట్ర రాడికల్ డెమోక్రాటిక్ పార్టీ

ఆంధ్రరాష్ట్ర రాడికల్ డెమోక్రాటిక్ పార్టీ ద్వితీయ వార్షిక మహాసభ యీనెల 21, 22, తేదీలలో బెజవాడలో జరుగును.

మా హైదరాబాదు లేఖ

భువనవిజయ సప్తాహం

హైదరాబాదులో జరుపబడుట

ఆముక్తమాల్యదపై శ్రీ అనంతకృష్ణశర్మగారి విమర్శ

(స్వకీయవిలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 6:—

"కథాసంవిధానము" కథల చెప్పబలో పూర్వాపరముల సంగతి సరిగా లేదని మనము మన పూర్వకవుల తప్పిపట్టకూడదు. వారి కథ తమ విశేషానుభవాన్ని పాండితిని, అపూర్వకల్పనాసామర్థ్యాన్ని ప్రదర్శించటానికి నిమిత్త మాత్రమే" అని శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం భువనవిజయ సప్తాహం మూడవదినమున అధ్యక్షత వహించిన శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు చెప్పిరి.

శ్రీ కృష్ణదేవరాయలున్నూ 'కవి సార్వభౌముడు' అనునవిషయమై శర్మగారు ఉపన్యసించుచు ఆముక్తమాల్యద కర్తృత్వ విషయము శంకించిరి. శ్రీ కృష్ణదేవరాయలు గ్రంథారంభానికి ముందు తెనుగులో నే ఎందుకు కవిత్వం చెప్పాలని ప్రశ్నవేసికొని దేశభాషలందు తెలుగులెస్స"యని సమాధానం చెప్పుకొనుట, తిరుపతిలో గల రాయలయొక్క రాయల భార్యలయొక్క విగ్రహాలక్రింద కన్నడ భాషలో పేర్లుండుట, గ్రంథంలో ఉపయోగించిన భాషకులికి ఆంధ్రభాషా పరిచయం కంటె పాండిత్యం ఎక్కువ ఉన్నట్లు తెలియపర్చుచున్నందున శ్రీరాయలు ఆంధ్రుడు కాడేమోయన్న సందేహము హెచ్చుచున్నదని. ఇక గ్రంథం నారికేళపాకంలో అందు నూనూ మట్టనారికేళపాకంలో ఉన్నదని ప్రతిపద్యంలోను ఏదో ఒక అపూర్వకల్పనా విషయం గలదని, సంస్కృతాంగ్లసమాసాలు రెండు వ్యాకరణదోష విరహితములైనను పండితులకు కూడ కష్టమై, విశిష్టతను గలిగిఉన్నవనియు, వర్ణనావసరమున నీచ ఉత్తమ పాత్రలను భేదములేకుండా అన్నిటిని సమానాభిమానముతోనే, సమదృష్టితోనే రాయలువర్ణించినాడని అందరు నిందించు నట్టి కాకిని గూర్చి రాయలు వ్రాసిన పద్యమును చదివి నిరూపించిరి. మన కండ్లకు మామూలుగా కనపడునట్టి విషయాలే రాయలనిశిత దృష్టిలోపడి అపూర్వ విషయముల చెల్లడించుచున్నవనియు అనేక యుద్ధములచేసి, రక్తప్రవాహాల గాంచినందువల్లనేమో రాయలు ఇతర కవులు జాబులేయునట్టి సందర్భాలను కూడ నిలచి సావకాశముగ వర్ణించుచుయు (ఉదాహరణగోవును పెద్దపులిచంపబోవుట) అవసరమైన పదములకంటె ఎక్కువ ఉపయోగించని తిక్కన కంటె కూడ రాయలు పనిని గొట్టువాడని అముక్తమాల్యద ఒకమారు చదివిన లోపం కావ్యముకాదనియు, ఎన్నిమారులు చదివిన అంతే లాభమనియు చెప్పిరి. కాండ్యనిసభకు యామునాచార్యుడు వెళ్లు సందర్భమునగల పద్యాలు ఆనాటి ఆచారవ్యవహారాల నెట్లు తెలుపునో చదివి తెల్పిరి.

కార్యక్రమవివరాలు

రెండవరోజు కార్యక్రమం శ్రీ రాజా బహదూరు వెంకట రామారెడ్డిగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ కోటమర్తి నాగేశ్వరశర్మగారు ప్రబంధయుగసమీక్ష గావించిరి.

నాల్గవదినం సభకు శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు అధ్యక్షత వహించిరి. శ్రీ దేవుల్లి సూర్యప్రకాశరావుగారు విజయనగర సామ్రాజ్యమునాటి కళాశిల్పము గురించి పట్లాడిరి.

పై పంక్తులన్ని శ్రీ తిమ్మాపురం దొరగారు కాంతిమోగారిని శ్రీజమీందారుగారికి వ్రాసి ప్రతి అంశమునకు జవాబు తెప్పించి ఆపైన శ్రీ జిల్లాకలెక్టరుగారికి వ్రాస్తానని వాగ్దానమిచ్చారు. (స్వ. వి.)

గరజాల సత్యాగ్రహి పై న్యూసెన్సు కేసు

మాజిస్ట్రేటు తోసివేయుట

గరజాల, ఫిబ్రవరి 7:—

లోగడ సత్యాగ్రహముచేసి అరెస్టుకాని చలవాది పుల్లయ్య అను సత్యాగ్రహి తన స్వగ్రామమైన గంగవరములో శాంతి భంగకరమైన విషయముల నుపన్యసించుచున్నాడనియు, బ్రిటిషు గవర్నమెంటును ఉద్యోగీయులను దూషించుచున్నాడనియు, గంగవరము గ్రామమునకు వ్రాసిన రిపోర్టుపై గరజాల పోలీసువారు గరజాల మ్యాజిస్ట్రేటు గారిదగ్గ చలవాది పుల్లయ్యపై న్యూసెన్సు కేసు పెట్టిరి.

తాను సత్యాగ్రహ ప్రమాణపత్రములో విషయములనే చెప్పితినియు, గ్రామోద్యోగి రిపోర్టు నాధారమైన దనియు, పుల్లయ్యగారు స్టేటుమెంటునిచ్చి ఆ గ్రామీయులు తిలుపునే సాక్ష్యము చెప్పించెను. మాజిస్ట్రేటుగారు కేసును త్రోసివైచిరి. (స్వ. వి.)

వేనవేలు గృహములు 'ఆస్ప్రో'కు స్వాగతమిచ్చుచున్నవి

MADE IN ENGLAND
ASPRO
5 TABLETS
REG. TRADE MARK

'ఆస్ప్రో' గుండెకుగాని కడుపుకుగాని చెరుపుచేయదు

దనిపిద్ద సయితము 'ఆస్ప్రో'ను నిర్భయముగా వాడవచ్చును.

జ్వరము, నొప్పి 'ఆస్ప్రో'తో పారద్రోలబడును.

లోగడ, ఒక్కొక్క ప్రత్యేక వ్యాధికి ఒక్కొక్క ప్రత్యేక ఔషధమును సేవించవలసియుండెడిది. ఆస్ప్రోతో అట్టిఅవసరము తొలగిపోయినది: ఆస్ప్రో ఒక్కటే 12 మందుల గుణముల నిచ్చును. ఇది శీఘ్రముగా పనిచేసి అద్భుతమయిన గుణముల నిచ్చును.

ఆస్ప్రో పెద్దలకును పిన్నలకునుకూడ మేలుచేయును.

ఆస్ప్రో మలేరియా జ్వరమును త్వరగా పోగొట్టును; పోటులను నొప్పులను నిలిపివేయును.

ఆ స్ప్రో గుణములు

2 బిళ్లలు మలేరియాను నివారించును.
2 బిళ్లలు తలనొప్పిని 5 నిమిషములలో పోగొట్టును.
2 బిళ్లలు జ్వరమును 10 నిమిషములలో కుదుర్చును.
2 బిళ్లలు నరములనొప్పిని వెంటనే తొలగించును.
2 బిళ్లలు మంచి నిద్రను కలిగించును.
2 బిళ్లలు స్త్రీల బాధలను పోగొట్టును,
2 బిళ్లలు పుక్కిలించిన గొంతు రాచుకొనుటతగ్గును.
2-3 బిళ్లలు జలుబు, యిన్‌ఫ్లుయంజాలను పారద్రోలును.
2-4 బిళ్లలు కీళ్లజాతిను, కాళ్లవాపు మొదలైనవాటిని కుదుర్చును.

'సీల్‌టైట్' స్టాక్‌లోని 'ఆస్ప్రో' ఏండ్ల పర్యంతము శుద్ధముగాను తాజాగాను ఉండును.

డిస్ట్రిబ్యూటర్లు:
జె. యల్. మారిసన్, సన్ అండ్ కోస్ (ఇండియా) లిమిటెడ్.
బో. బా. 1370, మద్రాసు. (ఫోను 3126), బ్రాంచీలు

3 బిళ్లలు అణా 1.
వెల: 30 బిళ్లలు అణాలు 10.

అన్నిబోట్లు అమ్మబడును

కీ॥ శే॥ వేములపాటి రంగయ్య పంతులుగారు

నెల్లూరు, ఫిబ్రవరి 6:—

శ్రీ వేములపాటి రంగయ్యపంతులుగారు (71) గత మంగళవారం దివంగతులయినారని తెలుపుకు విచారమగుచున్నది. వీరు మదనపల్లి ప్రముఖవ్యాపారస్థులు. ధర్మవంతులు పేరుబడినవారు. వారసులు సుబ్బయ్యశెట్టి ధర్మవలవారు రాయపురం ధర్మప్రబోధిని ధర్మకర్తలుగ 20 సంవత్సరములు పనిచేసిరి. సవాతైన ధర్మశీలులు.

మనగాలి రైతుయాత్రలు

మునగాల, ఫిబ్రవరి 6:—

మునగాల 4 వ తేదీన జగ్గయ్యపేట శ్రీ ప్యాటి తిమ్మాపురం గారి వద్దకు మునగాల మాస్టేటునుంచి సుమారు 200 మంది రైతులు కూలీలు డిప్యుటేషన్ వచ్చారు. కరవు వంటి, రెమిషన్ యిప్పించాలని, జమీందారుగారిచే చెరువుల మరమ్మతు చేయించియు రోడ్లు వేయించియు కూలీలకు పని కల్పించాలని, కోరిరి.

పై పంక్తులన్ని శ్రీ తిమ్మాపురం దొరగారు కాంతిమోగారిని శ్రీజమీందారుగారికి వ్రాసి ప్రతి అంశమునకు జవాబు తెప్పించి ఆపైన శ్రీ జిల్లాకలెక్టరుగారికి వ్రాస్తానని వాగ్దానమిచ్చారు. (స్వ. వి.)

యుద్ధనిధి సంఘసిరాళములు

మలకపల్లిలో విమానదాడులవల్ల నష్టపడినవారి సహాయముకొరకు రు 5000 లు బర్మాలో విమానదాడులవల్ల బాధితులైన వారిసహాయార్థము రు 5000 లును హైదరాబాదు యుద్ధనిధిసంఘ కార్యనిర్వాహకవర్గం వారు మంజూరుచేసినట్లు తెలియుచున్నది.

యుద్ధసంబంధ విషయ ప్రదర్శనపు రైలు

యుద్ధప్రదర్శనరైలు బీగంపేట రేటువద్ద నిలచినది. అందరు పల్లె చూచుటకు వీలుగా నిజాంప్రభుత్వమువారు నిన్న ఆఫీసులకు బడులకు సెలవు నిచ్చిరి. హైదరాబాదు తక్కు రైలుదగ్గరనే చేరినట్లు కనపడినది. పదర్శనము చూచుటకు చాలమందికి వీలు కాలేదు.

ధర్మవరం వ్రాంతమున ఒకస్త్రీ ఆత్మహత్య

5 ఏండ్ల బిడ్డతో బావిలోపడి మరణించుట

ధర్మవరము, ఫిబ్రవరి 6:—

గత శుక్రవార మీతాలూకాకు చేరిన ఓబళనాయనిపల్లె గ్రామములో నొకసుంకాలి స్త్రీ ఐదేండ్లబిడ్డతో గూడ బావిలోపడి మరణించినది. పంచాయతీలో ఆత్మహత్య యని తీర్మానింపబడినట్లు తెలిసెను. (స్వ. వి.)

ఈ స్పెషల్ సబ్బుతో గుడ్డలను ఇంటిలో ఉతుకుట కష్టమనిపించదు.

★ గుడ్డలను మిక్కిలి తెల్లగాచేయును.
★ నాజూకైన గుడ్డలను చెరచదు.
★ పసుపుఛాయ ఏమాత్రము లేదు.

టామ్‌కో సేల్స్ డిపార్టుమెంటు 19ఏ, వానియర్ వీధి, మద్రాసు.
ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.
తాతాపురం అంచు బొంబాయి.

50 TATA SPECIAL ASPRO

గెల్వండి! గెల్వండి!! గెల్వండి!!!

రూ. 40,000 లు బహుమానములు

[మూడు రూపాయల గవర్నమెంటులో రిజిస్టర్డు అయినది. రిజిస్ట్రేషను నం. 642. స్టాంపు 1936]

పోటీ నెం. 19

మా సీలు ఆన్సరుతో ప్రతిసంఖ్య పరిగా పదిపోట్ల ఆన్సర్లు పంపినవారికి రూ 28,000 లున్నూ, మా సీలు ఆన్సరులోని 2 వరుసలతో మీరు పంపెడి ఆన్సర్లలో ఆవే రెండు వరుసలు సరిగా పంపినవారికి రూ 7,000 లున్నూ, మా సీలు ఆన్సరులోని 1 వరుసతో మీరు పంపెడి ఆన్సర్లలో ఆదే వరుస సరిగా పంపినవారికి రూ 3,500 లున్నూ, హెచ్చు ఆన్సర్లు పంపినవారికి రూ 1500 లున్నూ యివ్వబడును. సీలు ఆన్సరు మద్రాసు పి. ఆర్. బ్యాంకు లిమిటెడ్‌లో వుంచితిమి.

62

10				

ప్రవేశరుసుము రెండు చతురములకు రు 1.
ప్రతి 5 చతురములు రు. 1/-కి పంపుచున్నాము.
ముగింపు దినము: 18-2-42 ఫలితములు: 27-2-42.

ఈచతురములో 8 మొదలు 23 వరకుల సంఖ్యలు వాడి అడ్డము, నిలువు, మూలగానుపేరు కూడ 62 పెట్టితిం రావలెను. ప్రతి చతురములోను ఒక్కొక్కటే పేరు మాత్రమే వేయవలెను.

నిబంధనలు:—పైన తెల్పిన రేటుప్రకారం యెన్ని చతురములైన పల్లకానితము మీద పేరు పంపవచ్చును. ప్రవేశరుసుము మనియార్డరుద్వారా గాని పోస్టల్ ఆర్డరు ద్వారా గాని పంపవలెను. మనియార్డరు కట్టినయెడల మనియార్డరురసీదు చతురములతో పంపవలెను. బహుమతులు పంచిపెట్టు పెట్టెలు మాకు వచ్చేసామ్యుపై ఆధారపడియుండును. ఫలితములకొరకు చతురములతో అణా కాని కవరు పంపవలెను. ముగింపు లోజునకూడా మీ గ్రామములో సామ్యు మనియార్డరుచేసి చతురములు పంపుకోవచ్చును. మద్రాసులో వున్నవారు స్వయముగా మా ఆఫీసుకు వచ్చి కట్టి రసీదు పొందవచ్చును.

సీలు ఆన్సరు నెం. 17

1 వరుస	7	21	12	14
2 వరుస	19	16	9	10
3 వరుస	8	11	18	17
4 వరుస	20	6	15	13

ఈపోటీకి సంబంధించిన అన్నివిషయములలోను మేనేజరు నిర్ధారణే కడపటిది. అదే న్యాయరీత్యా బద్ధమైనది. ఇది ప్రవేశమునకు ముఖ్యమైన షరతు. షరతు:—సామ్యు పంపకుండా చతురములు పంపినయెడల అవి తొలగించబడును యీపజిలు విషయమై పుత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. ఆన్సర్లుమనియార్డర్లు యీ క్రింద చిరునామకు పంపవలెను.

The National Competition (A. P.)
P. Box No. 174 G. P. O. MADRAS.

మన స్వాతంత్ర్యానికి భంగం కలిగిన ప్రాణాలనర్పించి యుద్ధం చేయవలెను

బళ్లారిలో శ్రీ రాజగోపాలాచారి ప్రసంగము

(మా విలేఖరులవద్దనుండి)

బళ్లారి, ఫిబ్రవరి 8:— సి. రాజగోపాలాచారి ప్రభృతులు నిన్న హోస్పేట, ఇండి ఇచ్చటకు వచ్చిరి.

నిన్నరాత్రి బళ్లారిలో జరిగిన బహిరంగ సభలో సి రాజగోపాలాచారిగారు ఉపన్యసిస్తూ యీలాగు చెప్పారు. సభకు మిక్కిలి హెచ్చుమంది వచ్చారు. సభలో లవుడ స్పీకరు యేర్పరచబడెను.

రాజగోపాలాచారి ప్రసంగము

"బ్రిటన్ దేశంలో రాజకీయ నాయకులు ఆత్మవంచనకు గురి అవుతున్నారా లేక, యుద్ధంవల్ల కలుగుతూవున్న కష్టపరంపరవల్ల వారి భావనాశక్తి తిరోహితమయిందా? ఈ రెండిటిలో యేదోవకటిజరిగివుండకపోతే యిటువంటి దారుణ యుద్ధసమయంలో కూడా భారత స్వపరిపాలనమును గురించి వారు ప్రతికూల భావమును వెల్లడించుటకు యింత ఉదార భావంతో ఆలోచించినామరే కారణముకూడా నాకు కనపడడంలేదు. యుద్ధము చేయుటకు భారతీయులను బ్రిటన్ దౌరతనమువారు సిద్ధపరచి యుండలేదు. వారికి ప్రేయిసింగు నిచ్చియుండలేదు. వారికి ఆయుధపరికరాలను సమకూర్చియుండలేదు. అయినప్పటికి చీనావారివలెనె భారతీయులు కూడా రణరంగములో తమ ప్రతాపము చెల్లడించి భారతదేశమును రక్షించుటకు వారికి స్వాతంత్ర్యము నియ్యరలేదు. బ్రిటన్ దౌరతనమువారు భారతీయులను విశ్వసించుటలేదు. భారతదేశ రక్షణమునకు వారు సమగ్రులైన యేర్పాటులను చేసియుండలేదు.

ముందు మనవారు చేసినత్యాగ

పూర్వకాలంలో మనదేశీయులు నవాబుల పరిపాలనమువల్ల తమకు కలిగిన ప్రతికూల భావంవల్ల బ్రిటనుదేశంనుంచి ఇండియాకు వచ్చిన తూర్పుఇండియా కంపెనికి సహాయం చేశారు. ఇదే నన్ను అనర్థాలకు కూడా ప్రధాన కారణముగా యేర్పడ్డాయి. దాని ఫలితం మనకు మనప్పుడు భరిస్తున్నాము. కాన భావికాలంలో మన దేశీయులు తుదకంటి పోరాటాలు యెంతమాత్రము చెయ్యకూడదు. ఇప్పుడున్న విశేషాయ ప్రభుత్వము పోయి మరియొక విదేశీయ ప్రభుత్వము యిండియాలో యేర్పడవలెనని మన పంతితివారు కలలోనైనా కోరగూడదు. జపానువారు మన స్వాతంత్ర్యమును భంగపరచుటకు ప్రయత్నించినయెడల మనము వారితో యుద్ధముచేసి యుద్ధగములలో మన ప్రాణముల నర్పించవలెను." గ్రామముల రక్షణము నిమిత్తము కాంగ్రెసు వర్కరులు నెరపేర్చవలసిన కార్యములను గురించి ఆచారిగారు ఒకస్కీమును సూచించారు.

జిల్లాబోర్డు సన్మానము

ఆచారిగారు లండనునుండివారి బాలికా పాఠశాలను హరిజనవిద్యార్థుల వసతిగృహమును చూచారు. తరువాత జిల్లాబోర్డు కార్యాలయమునకు వెళ్లారు. జిల్లాబోర్డువారు ఆచారిగారికి సన్మానపత్రమును సమర్పించారు. జిల్లాబోర్డు హాలులో ఆచారిగారు గాంధిమహాత్ముని బట్టను వెల్లడిచేశారు. "జగద్వందనీయుడైన మహాత్ముని విగ్రహమును యీహాలులో వుంచుటవలన బోర్డువారు తమ్ము తామే గౌరవించుకొన్నారు. మహాత్మునకు కొత్తగా కలగవలసిన గౌరవమేమీలేదు." అని ఆచారిగారు చెప్పారు.

తుంగభద్రా ప్రాజెక్టు

జిల్లాబోర్డువారు ఆచారిగారికి కిచ్చిన సన్మానపత్రమునకు ప్రత్యుత్తరమిస్తు ఆచారిగారిలాగు చెప్పారు. "నేనిప్పుడు ప్రధాన మంత్రిగా లేను గనక నేను దీనినిగురించి నిర్బంధంగా మాట్లాడగలను. ఈప్రాజక్టు యెప్పుడు కొనసాగుతుందా అని బళ్లారి, కర్నూలు, అనంతపురం జిల్లాలవారు చాలా ఆశతో నిరీక్షిస్తున్నారు. మా మంత్రివర్గంవారధికారంలో వుండగానే యిది కొనసాగకపోవుటకు నేను కొంతవరకు బాధ్యుడనే కాని యీ ఆటంకం మంత్రుల ఆశక్తివల్ల కలగలేదు. దీనిలో చాలాకష్టాలు వున్నప్పటికి వాటినన్నిటినీ తొలగించుటకు మంత్రివర్గంవారు సర్వశక్తులను వినియోగించి వాటిని తొలగించుటకు వారిని మీరు ప్రశంసించక తప్పదు. ఈవిషయ [illegible] హైదరాబాదు దొరతనమువారు [illegible] దను నేను పరిష్కరించుటలోనూ [illegible] యంలో నాసామర్థ్యమును నేనే [illegible] చుకుంటాను. నిరంకుశ ప్రభుత్వవారైనే పదియేళ్లకాలానికైనా యీవిధానవారు పనిచేయగలిగియుండరని నేనే నిర్ధారణగా చెప్పలేను.

రాజగోపాలాచారి గోపాలరెడ్డి కాశీశ్వర [illegible] నేను బళ్లారి [illegible] వెళ్లారు

శ్రీ ప్రకాశంగారి ప్రచారము

రాష్ట్రకాంగ్రెసు సంఘంవారు చర్చించెదరను సూచన

(ప్రత్యేకవిలేఖరి)

గుడివాడ, ఫిబ్రవరి 8:— ఇటీవల ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘపు అధ్యక్షులు శ్రీ ప్రకాశంపంతులుగారు బార్డోలీ తీర్మానమును విమర్శించుచు ప్రచారము సాగించుచున్నారు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గములోని ప్రముఖులు కొంతమంది ఈ ప్రచారమునకు విముఖులైయున్నారనియు, 10 వ తేదిన విశాఖపట్నములో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో ఈ విషయమై కొంత రాద్ధాంతము జరుగనున్నదనియు తెలియుచున్నది. ఉభయపక్షములవారికి ఈవిషయమై పట్టుదల యుండుటచే విశాఖపట్నం సభలో పరిస్థితు లేవిధముగ మారునో ఊహించుటకు వీలులేకున్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఛాన్సలరుపదవి

సర్ విజయా పోటీచేయుదురట

మద్రాసు, ఫిబ్రవరి 9:— ఆంధ్రమహాసభ అధ్యక్షులు విజయనగరం కుమారరాజా సర్ విజయ గారు త్వరలో ఖాళీ పడనున్న "ఆంధ్ర విశ్వవిద్యాలయం" వైసు ఛాన్సలరు పదవికి పోటీచేయ నుద్దేశించుచున్నట్లు తెలియుచున్నది. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారుకూడా పోటీ చేయుచున్నారు.

హొసపేటలో స్వాగతము

హొసపేట, ఫిబ్రవరి 7:— శ్రీమాన్ శ్రీ సి. రాజగోపాలాచార్యులవారు, శ్రీ గోపాలరెడ్డిగారు, అయ్యదేవర కాళేశ్వరరావుగారు, శ్రీ కట్టూరి వెంకటరావుగారు మొదలగువారు నిన్నటి మద్రాసు పుష్పరైలునకు అనంతపురమునుండి యిచ్చటికి విచ్చేసిరి

వారియందరును పాపినాయకనహళ్లి రైల్వేస్టేషన్ యందున ఆ పల్లెటూరిప్రజలు వీరందరికి ఫలపుష్పములను సమర్పించి జయధ్వనములను గావించిరి.

హొసపేట రైల్వేస్టేషన్ యందున ఆగంతకుల కందరికిని ఘనమగు స్వాగత మొసగబడినది. వీరందరును శ్రీమాన్ బి అనంతాచార్యులవారి యింటియందున విడిసి, విశ్రాంతిని గైకొని. అనంతరము స్థానిక చక్కెరఫ్యాక్టరీని సందర్శించిరి.

సాయంకాలమున స్థానికమునిసిఫలీ రీడింగరూమునందున బహిరంగసభ ఏర్పాటు గావింపబడినది. ధ్వనివిస్తారకయంత్రములు అమర్చబడి యుండినవి. బళ్లారిజిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ ఆర్. నాగనగౌడుగారు అధ్యక్షస్థానమును అలంకరించి యుండిరి. ఆగంతకుల పరిచయానంతరము జయజయధ్వానములు, మోగ శ్రీ ఆచార్యులవారు లేచి ఈక్లిష్టసమయములో భారతీయుల కర్తవ్యమును వివరించుచు ఒకటిన్నర గంటకాలము గంభీరోపన్యాసము గావించిరి.

ఇచ్చట నుండి రాజగోపాలాచారిగారు ఇతరనాయకులు బళ్లారివెళ్లిరి.

ధోనులో స్వాగతము

ధోను, ఫిబ్రవరి 8:— శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు బళ్లారినుంచి యీదినము 10-15 గంటలకు ధోనుకు వచ్చిరి. ప్లాటుఫారంమీద శ్రీ కోట్రికె. వెంకయ్యశెట్టిగారు స్వాగతము నొసంగిరి రాజగోపాలాచారిగారి తరపున శ్రీ కాశేశ్వరరావుగారు పుష్పవర్షం చేశారు. తర్వాత రాజగోపాలాచారిగారు 11-5 నిమిషములకు కర్నూలు కు వెళ్లిరి.

తిరుపూరు ఖద్దర్ కర్మాగారం

చెన్నపురి, ఫిబ్రవరి 9: [illegible] తమిళనాడు [illegible] ఖాదీ సంఘ కార్యదర్శి [illegible] యున్నారు:

శ్రీ [illegible] రాజగోపాలాచారిగారు 15 వ తేదీ ఉదయం తిరుపూరు వత్తురు. 8-30 గం॥ [illegible] గరకు [illegible] తెచెదరు అంగుళో [illegible] పరిక [illegible] తయారు చేయుచున్న ఖద్దరు కార్మాగార [illegible] శంకరగారు [illegible] రాజగోపాలాచారిగారు [illegible] 6 [illegible] సించి రాత్రి మదరాసుకు వెళ్లిపోదురు.

సరిహద్దుగాంధి

అ. భా. కాం. సంఘ సభ్యత్వమునకు రాజీనామా

బార్డోలీ తీర్మానము అనంతరము సభ్యులుగనుండ వీలులేదనునమ్మకం

పెషావరు, ఫిబ్రవరి 8:— ఈవారాన యిక్కడ సరిహద్దురాష్ట్రం రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘ సభ్యత్వము తాను రాజీనామా నియ్యడానికి గల కారణములను యీ సభలో ఖాను అబ్దుల గఫ్ఫారుగారు తెలియజేశారని తెలిసింది. అహింసవిషయంలో నాకు దృఢతను మైన నమ్మకం వుండడంవల్ల బార్డోలీ తీర్మానం వార్ధాలో ఆమోదించబడిన విషయాట భారతకాంగ్రెసు సంఘసభలో నేను సభ్యుడనుగా వండడానికి నా అంతరాత్మ యెతిమాత్రం అంగీకరించడంలేదు." అని ఖానగారు సభలో చెప్పారు. ఇది వుచితమా కాదా అని సభవారిని అడిగారు. "మీ నమ్మకంప్రకారం పనిచేయుటకు మీకు స్వాతంత్ర్యమునియ్యటంవల్ల యేవిధమైన నష్టము కలుగదు. కాని యీ రాష్ట్రంలో ప్రజలు నిర్మాణ కార్యక్రమమును సరిగా కొనసాగించేలాను మీరు ప్రజలను యిటుపైనికూడా నడిపిస్తూనే వుండవలెను. మీరు అన్నివిషయాలలో రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలకు సలహాలు నిస్తూనేయుండవలెను. రాష్ట్రీయ కాంగ్రెసు సంఘములసభలకు రావలెనని మిమ్ములను వారుకోరినప్పుడు మీరువస్తూనే వుండవలెను. అని కార్యసంఘంవారు ఖానగారిని కోరారు. దీనిని గురించి యిప్పుడు రాష్ట్రీయకాంగ్రెసుసంఘంవారు ఆలోచిస్తూవున్నారు.

ఖాన్ సాహేబు ప్రకటన

దీనిని గురించి డా॥ ఖానసాహెబుగారిలాగు చెప్పారు. "ఖాను అబ్దుల్ గఫ్ఫార్ ఖానుగారు కాంగ్రెసును పూర్తిగా వదలివేయలేదు. వారిని కోరినప్పుడల్లా వారు కాంగ్రెసువారికి సలహా యిస్తూనేవుంటారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెసువారికి యిటుపైన కూడా ఖాను అబ్దుల్ గఫ్ఫారుఖానుగారి ప్రధానసాయకులుగావుంటారని యీరాష్ట్రములోని కాంగ్రెసువారందరూ కూడా గట్టిగా నమ్ముతూనేవున్నారు."

రాష్ట్రసంఘాధ్యక్షుని ప్రకటన

రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఖాను అలీముల్ ఖానుగారు దీనిని గురించి ఈలాగు ఒక ప్రకటన చేశారు.

"భారత కాంగ్రెసు సంఘసభ్యత్వమున్నూ భారత కాంగ్రెసు కార్య సంఘ సభ్యత్వమున్నూ కూడా ఖాను అబ్దుల్ గఫ్ఫారుఖానుగారు రాజీనామా నిచ్చారు. వారు పాపులాచందానుచెల్లించే సభ్యుడుగా కూడా వుండరు. కాని వీరు యీరాష్ట్రంలోని కాంగ్రెసుసంఘాలతోను కాంగ్రెసు వర్కరులతోను సంబంధమును వదులుకోరు. వీరే మాగాంధిగారికి యిటుపైనకూడా ప్రధానసాయకులుగా వుంటారు. వీరి పుత్రులువుల ప్రకారమే యిటుపైనికూడా కాంగ్రెసువర్కరులందరు పనిచేస్తూవుంటారు. రాష్ట్రీయ కాంగ్రెసుసంఘంవారు చేయవలసినపనులలో యేవిధమైన మార్పూ కలగదు."

"ఇది యీలాగు జరుగుతుందని మాకందరికి తెలిసేవున్నది. ఈకారణ వల్లనే 1940 జూలైలో వీరు భారత కాంగ్రెసు కార్యసంఘ సభ్యత్వమునకు రాజీనామా నిచ్చారు "అహింస నాకు ముఖ్యతమమైనది కేవలం రాజకీయముల కొరకు నేను దీని అంగీకరిస్తూ వుండలేదు [illegible] జాతివారికి [illegible] బాల్యనాకలగి [illegible] చేయదగిన ప్రజాతమమైన శక్తి బహిరంగపరుచుట తప్ప మరి దేనికీకూడాలేదు." అని బాబాయి ఖాన్ [illegible] రు బహిరంగంగా ప్రకటించారు, అని పెషావరులో వున్న భారత కాంగ్రెసు సభ్యులు చెప్పారు.

రేపు [illegible] ఖాన్ [illegible] మా వుత్తరమును మాలానా [illegible] గారికి పంపుతారు.

మగ్గదీపము

గుంటూరు కృష్ణాశ్రమ పరిశోధనల ఫలితము

(మా ప్రత్యేక విలేఖరి)

వార్ధా, ఫిబ్రవరి 5:— గింజలనుండి తీయబడిన ఏనూనెతోనైనను వెలుగు దీపమును తయారు చేయుటకు, శాంతకాలమునుండి, అఖిల భారత గ్రామోద్యోగసంఘమువారు ప్రయత్నములు చేయుచున్నారు. వీరి తరపున గుంటూరు కృష్ణాశ్రమమువారు పరిశోధనలు జయప్రదముగా, గావించిరనియు, యీదీపము పెరుగవగనూనెతో వెలుగ గలదనియు తెలియుచున్నది. ప్రస్తుతమున కిరసనాయిలు ధరలు అధికముగా పెరుగుటచేతను, వేలు శతకయితర దేశములకు ఎగుమతి చేయుటకు వీలుకాక పోయినందువలన ధరలు పడిపోవుటచేతను, యీపరిశోధనలు ప్రజలకు చాలా లాభకారిగా యుండగలవు. త్వరలో పరిశోధనలు పూర్తగునని తెలియుచున్నది.

గుంటూరు కృష్ణాశ్రమ కార్యదర్శి విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 5:— గుంటూరు కృష్ణాశ్రమ కార్యదర్శి శ్రీ మద్ది వెంకటరంగయ్యగారిట్లు వ్రాయుచున్నారు:—

ప్రపంచమంతా జరుగుచున్న ఘోరసంగ్రామమువలన లాంతరులు దిగుమతిశాఖ చాలాభారం పెరిగియున్నవి. ముందు ముందు కిర్సనాయిల్ కూడా రాదేమోనని భయము కలదనవలసివచ్చుచున్నది. అందువలన మన దేశములో తయారగు పెరుకనగ నూనెతో వెలిగించుటకు వుపయోగపడు లాంతరులను తయారుచేసి అనుభవనీయులయొక్క తనఖీలకు వర్ధాకు పంపినాము. కిర్సనాయిల్ వుపయోగించు లాంతరులనుకూడా ఈయాశ్రమములో తయారుచేయుచున్నాము. కొద్దికొద్దిగా తయారగుచున్నవి. గృహపరిశ్రమలయం దభిమానము గలవారు కొనుక్కొనచ్చును. విద్యార్థులకు శేర్పులకు నవకాశములుకూడా కలిగించ ప్రయత్నించుచున్నాము. కాన హరిజన సేవాభిలాషులను, కుటీర పరిశ్రమాభిలాషులను మాయాశమమునకు సహాయపడి ప్రోత్సాహపరచిరోరుచున్నాము.

గుంటూరు శ్రీకృష్ణాశ్రమము

10 మంది హరిజన విద్యార్థులు స్థానములున్నవి

గుంటూరు, ఫిబ్రవరి 5:— గుంటూరులో శ్రీ కృష్ణాశ్రమపు కార్యదర్శి శ్రీ మద్ది వెంకటరంగయ్యగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈ యాశ్రమము హరిజనసేవకును గ్రామపరిశ్రమ లభివృద్ధిపరచుటకును నెలకొల్పబడినది. సిమెంటు కాంకిరేటుశాఖయు, వడ్రంగిశాఖయు, చేతికాగిత పరిశ్రమ శాఖయు, లోహములు కరిగి పోతపోయుశాఖయుకలవు. గుండీలను లక్కరంగు బొమ్మలను చేయుటయు నేర్పబడును. ప్రస్తుతం లోహములు కరిగి పోతపోయుశాఖలో మోల్డింగ్, కాస్టింగ్, టర్నింగ్ వగైరాలు కూడా నేర్పుటకు ప్రత్యేకయేర్పాట్లు చేయదలచినాము. 14 నుంచి 18 సంవత్సరములలోపు వయస్సుగలిగి 4 వ తరగతి ప్యాసు అయిన విద్యార్థులు 10 మంది వరకు నేర్పుకొనుటకు అవకాశముగలదు. భోజనవసతుల నుచితముగా నిర్వహింపబడును. విద్యార్థులు సర్వవిధాన కలిగియుండుటకై అధమము రు 2 లు డిపాజిట్ వుండవలయును. కృతార్థులై తిరిగివెళ్లునప్పుడు డిపాజిటు ద్రవ్యమును వాపీసు యివ్వబడును. కాబట్టి హరిజనోద్యమమునందు అభిలాషగలవారు ప్రోత్సాహపరచి విద్యార్థులను పంపించ కోరుచున్నాము. రాత్రిపాఠ హిందీ బోధింపబడును.

భారత కాంగ్రెసు సంఘంలో గఫ్ఫారుఖాను గారిస్థానమునకు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘంవారు డాక్టరు ఖానుసాహెబుగారిని యెన్నుకొన్నారు. డాక్టరు ఖానుసాహెబుగారిని భారత కాంగ్రెసు కార్యసంఘపు గఫ్ఫారుఖాన్ గారిస్థానంలో మౌలానా ఆజాదుగారు నియమిస్తారని యిక్కడ కాంగ్రెసు నాయకులు నమ్ముతున్నారు.

(అ. ప్రె.)

డాక్టరు ఖానుసాహెబుగారి ప్రకటన

పెషావరు, ఫిబ్రవరి 9:— ఖాను అబ్దుల్ గఫ్ఫారుఖానుగారి రాజీనామాలను గురించి డాక్టరు ఖానుసాహెబుగారు నేడీలాగు ఒకప్రకటన చేశారు.

ఖాన్ అబ్దుల్ గఫ్ఫారుఖానుగారు కాంగ్రెసు సభ్యత్వమునకు రాజీనామా నిచ్చినప్పటికి యిటుపైనికూడా పరిహద్దురాష్ట్రంలో వారే కాంగ్రెసు ప్రధాన నాయకులుగా వుంటారు. కాంగ్రెసువారందరి యెల్లప్పుడు సలహాగా నడిపిస్తూవుంటారు నిర్మాణ కార్యక్రమము ప్రత్యేకంగా వారి [illegible] పకారమే జరుపుచు [illegible] గ్రెసుసంఘ [illegible]థలకు ఖాన్ గారువచ్చి [illegible] యీలాటి [illegible] చేయుచేస్తూనే వుంటారు." (అ. ప్రె)

నంద్యాల ప్రాంతమున పశువులకు మేత సౌకర్యములు

డిసెంబరువరకు అడవులలో పశువులు మేయుటకు అనుమతింపవలెను

కలెక్టరుకు శాసనసభ్యులు వెంకటరెడ్డిగారి సూచన

నంద్యాల, ఫిబ్రవరి 7:— ఈ ప్రాంతము లందలి రిజర్వు ఫారెస్టులందు వుచితముగా పచ్చిగడ్డికొనుటకుగాను నంద్యాల డివిజను గ్రామీణులకు జిల్లా కలెక్టరుగారు ప్రకటించిన సౌకర్యములను గూర్చి యీనియోజకవర్గపు మద్రాసుశాసనసభాసభ్యుడగు శ్రీ యం. తి. జి. వెంకటరెడ్డి యిట్లు తెలుపుచున్నారు:—

కర్నూలు జిల్లా కలెక్టరుగారు పంటలు పోయిన నంద్యాల డివిజను నందలి కొన్ని గ్రామములకు, రిజర్వు అడవులనుండి గడ్డిని వుచితముగా బండ్లపై తెచ్చుకొనుటకు గాని, అందు గుచితముగా పశువుల మేపుటకు గాని అనుమతించుచు వుత్తర్వుల ప్రకటించియున్నారు. పై ప్రకటన ప్రశంసార్హమేయైనను ప్రస్తుత కాలపరిస్థితులకు తృప్తికరముగాలేదు. ఈ సౌకర్యము జూన్ నెలాంతము వరకే సంగబడియుంటున్నది. ప్రస్తుత జున అడవిలో గడ్డియెండిపోయి, ఎక్కువగా వుపయోగపడజాలదు. జూన్ మాసమునుండి పచ్చిగడ్డిమొలచి, కొంతవరకు వుపయోగపడును. కాన యీ సౌకర్యమును డిసెంబరు మాసాంతమువరకు పొడిగించినచో ఆయా గ్రామీయులకు తగుసహాయ మగును.

ప్రస్తుతము ప్రకటించిన వుత్తర్వులు ఎక్కువగా సహాయపడవు గావున ఆ సౌకర్యమునే డిసెంబరు మాసాంతమువరకును పొడిగించుటగాక అని అధికార్లను కోరుచున్నాము.

పొగాకులో క్షామనివారణపు చేర్పాటులు

నరిద్యాల, ఫిబ్రవరి 6 — పంటలు లేక క్షామమునకు గురియైన ప్రజల కుపయోగ కలుగునట్లుగా పొగాకు మరం గ్రామముల మధ్యగల బండ్లరస్తాను గోడ్డుచేయుటకు జిల్లాబోర్డువారు నిశ్చయించి పనిని ప్రారంభించియున్నారు పైబోర్డు పనికి గాను రు 4,000/-లు మంజూరు చేయబడియున్నది.

పొగాకు చెట్టువు వ్యవసాయమున కొసంగుట

పొగాకు ప్రాంతముల ప్రబలిన ఆర్థిక క్షామస్థితిని గమనించి, పొగాకు చెట్టువునందలి నూడు ఎకరముల భూమిని వ్యవసాయమునకు వుపయోగించ జిల్లా కలెక్టరుగారు అనుమతి చియున్నారు గాని ఆ భూములందు ఆహార పదార్థములను మాత్రమే పండింపవలసినదనియు, ఆ భూములను పది రూపాయల కంటెను తక్కువ శిస్తు చెల్లించుచు దు చిన్న రైతులకు మాత్రమే సాగుచేసుకొనుటకు యివ్వవలసినదనియు తీర్మానించిరి

(స్వ. జి)

కర్నూలుజిల్లా కాంగ్రెసుసంఘము

శ్రీ ఓబులురెడ్డిగారి ప్రకటన

కాంగ్రెసుఏజెంటు జవాబు

కర్నూలు, ఫిబ్రవరి 7: కర్నూలుజిల్లా కాంగ్రెసు ఏజంటుగా నున్న శ్రీ కే. శేషాచారిగారిని 5-2 42 తేదిన 'ఆంధ్రపత్రిక'లో కందుల ఓబులురెడ్డిగారు చేసినప్రకటన విషయమై నేను ప్రశ్నించగా వారు యీ క్రిందివిధముగా తెలిపిరి:—

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకమిటీ 1 న (23-1-42) సర్క్యులరు మేరకు శ్రీ ఓబులురెడ్డిగారిని కర్నూలుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుని స్థానమునుండి తొలగించి వారు యెన్ని కలు జరుపులకు ఉత్తరవు చేసియున్నారు. శ్రీ ఓబులురెడ్డిగారు సత్యాగ్రహములోపాల్గొనని కారణముచే అట్లు చేయవలసి వచ్చినదని పై సర్క్యులరులో తెలుపబడియున్నది. ఇదిగాక యితడు పూర్వము కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శిగా నుండిన చేగిరెడ్డి పాలిరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా నుండిన పి. వెంకటకృష్ణారెడ్డి, స్వామినాథానందగారుకూడా సత్యాగ్రహ [illegible] పత్రములో [illegible] గ్రెసు సంఘమునుండి దేలాటి మినహాయింపు పొందక, సత్యాగ్రహము చేయకనున్నందున పై సర్క్యులరు మేరకు వారి స్థానములుకూడ కాలీపడినవి పై స్థానములకు కూడ ఎన్నికలు యీ నెలలో జరుపబడును శ్రీకందుల ఓబులురెడ్డిగారు కార్యాలయమునకువచ్చి పైన గతులు విచారించి [illegible] యీలాటి ప్రకటనలు [illegible] గావించిరి." (స్వ. వి.)

కృష్ణానదికి మరియొక వంతెన

వాడపల్లి పొందుగలమధ్య నిర్మింపబడును

మద్రాసునుండి హైదరాబాదుకు దగ్గిర తోవ ఏర్పడును

(స్వకీయవిలేఖరి)

సరజాల, ఫిబ్రవరి 7:— ఇచ్చటకు సుమారు ఎలియిమైళ్లదూరములోనున్న కృష్ణానదిపై వంతెన కట్టుటకు గవర్నమెంటువారు తీర్మానించియున్నారు. నైజాము ఎస్టేటులోని కృష్ణ ఒడ్డుననున్న వాడపల్లికిని, గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా పొందుగలగ్రామమునకు మధ్య ఈకృష్ణానది ప్రవహించుచున్నది. వాడపల్లినుండి హైదరాబాదునకు రోడ్డు కలదు. పొందుగలనుండి పూర్వము వైస్రాయులు నడుచు "దండురోడ్డు" అని పిలువబడుచు రోడ్డు మద్రాసుకుపోవుచు ఇచ్చట ప్రారంభమగుచున్నది. ఈవంతెన కట్టుట వలన మద్రాసుకు హైదరాబాదుకు దగ్గర తోవ ఏర్పడుచున్నది. ప్రభుత్వమువారు 46 లక్షలు రూపాయలు కాంట్రాక్టుకిచ్చినట్లు తెలియుచున్నది. ఉద్యోగియులు కృష్ణ ఒడ్డున నుండి కార్యక్రమములు జరుపుచున్నారు.

కోగిరి రైటింగుకేసు

9 మంది అరెస్టు చేయబడుట

పెనుగొండ, ఫిబ్రవరి 6:— కడచిన సంవత్సరం డిసెంబరు నెలలో ఈ తాలూకా కోగిరిగ్రామాన గ్రామపురెడ్డి కుమారుడు నరసిరెడ్డికిని, గ్రామకరణం సుబ్బారావుగారి తమ్ముడు రమణప్పకును దొడ్డులను విడిపించుకొని పోవుటలో కొట్లాట జరిగెను. రమణప్పకు గాయములు తగిలి వైద్యశాలలో చికిత్స పొందుచున్నాడు. నిన్నటిదినం రొద్దపోలీసువారువచ్చి నరసిరెడ్డిని కరణం సుబ్బారావుగారిని మరి 7 మందిని అరెస్టుచేసి పబ్లిక్ జైలులో రిమాండు చేయించిరి. (స్వ. వి.)

పత్తికొండతాలూకాలో కలరా

పత్తికొండ, ఫిబ్రవరి 7:— పత్తికొండ తాలూకాకు 3 మైళ్ల దూరములోనున్న "హోసూరు" గ్రామంలో, నాలుగు రోజులనుండి కలరాప్రారంభమైనది. చావులు ఇప్పటికి 7 లేక 8 అయినవి. పోల్టు శాఖవారు మిగుల శ్రద్ధతీసుకొని ఇంజక్షన్ చేస్తున్నారు. ములుగుందం, తెరణికల్లు గ్రామములలో కలరా యింకను విశేషముగానే యున్నదని తెలియుచున్నది. (స్వ. వి.)

ఏలూరు గోసంరక్షణసమితి

ఏలూరు, ఫిబ్రవరి 7:— శ్రీ రావుబహద్దూరు మోతే నరసింహారావుగారి పతిమణి శ్రీమతి మోతే పద్మావతమ్మ జమీందారిణిగారు ఏలూరు గోసంరక్షణసమితి శాశ్వతనిధికి ధర్మం రు 1E0-0-0 దామరాజు రామస్వామిగారి భార్య శ్రీమతి మహాలక్ష్మిగారు శాశ్వతనిధి ధర్మం రు 500-0-0 ధర్మం యిచ్చినారు. (ఒ. వి.)

నంద్యాలలో శివరాత్రి ఉరేగింపులు

లైసెన్సుపొందిన జరుపబడెని ఉత్తరువు

నంద్యాల, ఫిబ్రవరి 7:— ఈ పురమున బహిరంగవీధులందు యిద్దరుల నాయించువిషయమునుగూర్చి హిందువులకును, మహమ్మదీయులకు వైమత్యములు పబలియున్నవి ఈ నెల 12 వ తేదీ నుండి 16 వ తేదీ వరకును శివరాత్రి వుత్సవముల సందర్భమున, పోలీసు బందోబస్తునుండి మూరుగా లయిసెన్సు పొందకుండా ఎట్టి వుత్సవములుగాని, వేడుకలుగాని జరుపరాదని ఈ స్థానిక అసిస్టెంటు జిల్లా పోలీసు సూపరింటెండెంటు గారగు శ్రీయుత ఆర్. యం. మహాజీవన్ గారు, ఇండియా పోలీసుఆక్టు 30 శెక్షను వినియోగించి యీ పురమున వుత్తరువుల ప్రకటించియున్నారు.

పై విధముగానే యీ తాలూకాయందలి బండి ఆత్మకూరుగ్రామమునను వుత్తరువులు ప్రకటి పబడియున్నవి. (స్వ. వి.)

గుంటూరు

ఫిబ్రవరి 7:— నిన్న సాయంకాలము హిందూకళాశాల చారిత్రక సంఘపువారి యాజమాన్యమున కవిసార్వభౌమోత్సవ శ్రీనాథునిజయంత్యుత్సవములు అత్యంతవైభవముతో జరుపబడెను. ఈయుత్సవమునకు శ్రీ అన్నంరాజు సీతాపతిరావుపంతులు బి. ఏ, బి. ఎల్, అధ్యక్షతవహించిరి. (స్వ. వి.



మలేరియా, విషజ్వరము, శీఘ్ర నిస్సారతుచేయు తదితర వ్యాధులవలన మాడు భాగపడి, స్వస్థతలేనివారికి పూర్తిగా ఆరోగ్యము బడసి, సోల్పోయినటువంటి శక్తి తిరిగి పొందుటకు వాటర్‌బరీస్ కాంపౌండు చక్కటి టానిక్ అగుచున్నది. ఆకలి పుట్టించి, రక్తవృద్ధిని కలుగజేయుచు, ఆరోగ్యమును పెంపొందించుటకు వాటర్‌బరీస్ కాంపౌండు ఒక్కటే సాటి. ఇది ఆకలి పుట్టించి, రక్తవృద్ధిని కలుగజేయుచు, ఆరోగ్యమును పెంపొందించుటకు వాటర్‌బరీస్ కాంపౌండు ఒక్కటే సాటి. ఇది ఆకలి పుట్టించి, రక్తవృద్ధిని కలుగజేయుచు, ఆరోగ్యమును పెంపొందించుటకు వాటర్‌బరీస్ కాంపౌండు ఒక్కటే సాటి.

వాటర్‌బరీస్ కాంపౌండులో లోహము, కాల్సియము, మాగ్నీషియము, సీరమ్, సోరము, బలము, పటుత్వము, పరిపక్వము, ప్రత్యేకత్వము వుత్కృష్టమూలపదార్థములు గలవు. శరీరమున కంతకు బల మివ్వగలదు. దేహవాయువును బడయుటకు తోడ్పడును.

వేడి వాటర్‌బరీస్ కాంపౌండు సేవింప ప్రారంభించుడు. శీఘ్ర ఆరోగ్య, పుష్టి ఉనికి కలిగియుండును. రెండు సైజులు 8 ఔం 16 ఔం కీసాలు.

వాటర్‌బరీస్ కాంపౌండు చేహదార్ఢ్యమునకు

డక్కన్ హైర్ ఆయిల్

అనుకరింప నసాధ్యమయినది.

H. E. H. నైజాం ప్రభుత్వంవారి పరిశోధనశాలలో పరీక్షింపబడి ఆమోదింపబడినది. అనేక ఓషధులను పరిమళద్రవ్యములను చేర్పబడి కేశవృద్ధికి ప్రశస్తమయినది. రుగ్మతచే తలవెంట్రుకలు రాలిపోవుట వాపును, ప్రత్యేకముగా స్త్రీలకు ప్రసవానంతర ముపయోగించును. విద్యార్థులకును, మేస్త్రీలకు పరిచేయువారికిని ఉత్తమమైనదని అనుభవముమీద తెల్పబడినది. మీ స్థానిక వర్తకులద్దద విచారింపగోరెదము. 4 ఔన్సుల సీసా 1-కి 14 అణాలు. పోస్టేజి, ప్యాకింగు అవసరము. తడవకు 3 సీసాలకు తక్కువ పంపబడవు.

డక్కన్ హైర్ ఆయిల్ కంపెనీ,

హైదరాబాదు, డక్కన్.

H. E. H. హైదరాబాదు, బీదరు, నైజాంగారి ప్రత్యేక సప్లయిదార్లు.

ARP

ఏ. ఆర్. పి.

వినూనదాడి ప్రతిహెచ్చరికకు జాగ్రత్తగా నుండవలెను.— ఆదిసాధనకు మాత్రమే నని అనుకొనవద్దు

గంగుల పంచాంగం

శ్రీప్లవ నం॥ మాఘ బ॥ దశమి 1942 సం॥ ఫిబ్రవరి 10 మంగళవారం మం॥ ద రా 1 11 తె 3-48 వర్జ్యం ప 10-42 మొ 12-12 కు.

బ॥ ఏకాదశి ఫిబ్రవరి 11 బుధవారం బు ఏ రా 10 51 మూ తె 2 10 వర్జ్యం రా 12-40 మొ 2-10 కు.

ఆంధ్రపత్రిక
1942 సం॥ ఫిబ్రవరి 9-వ తేది
సోమవారము

ధరల కంట్రోలు

భారత ప్రభుత్వ వాణిజ్యసభ్యుడగు సర్ ఎ రామస్వామి మొదలియారుగారు, ధరల నిర్ణయ సంఘ సమావేశమును ప్రారంభించుచు ఈ దేశమున ధరల కంట్రోలు నేర్పరుచు విషయము నాలోచింపవలసిన సమయము వచ్చిన దని హెచ్చరించిరి. కాని, ఏయే సిద్ధాంతములపై నీ ధరలు నిర్ణయించ దలచిరో మాత్ర మతడు వెల్లడింపయుండలేదు. బహుశా ఆ వివరములను, సమావేశమువారి సూచనల ప్రకారము నియమింపబడు ప్రాంతిక సంఘములకు వదలివేయ దలచియుందురు. ధరల నిర్ణయించుటయు, వాని నమలు జరుపుటయు గూడ చాల క్లిష్టమగు కార్యములు ఈ సందర్భమున మెలకువతో వ్యవహరింపనియెడల, అనలు పరిశ్రమలకే భంగము గలుగవచ్చును. అందుచే, ప్రభుత్వము వారు నియమింపబోవు ప్రాంతికసంఘముల యందు, ధరల నిర్ణయము వలన బాధింపబడు వ్యవసాయకులకును ఇతర ఉత్పత్తిదారులకును గూడ ప్రాతినిధ్యము నొసగుట అవసరము. ఇదివరకు వేర్వేరు జిల్లాలయందు నియమింపబడిన ధరల సలహాసంఘములయందు, ఉత్పత్తిదారులకు తగిన ప్రాతినిధ్యము నొసగిన నిదర్శనములు చాల అరుదు. భారతప్రభుత్వమువారిపుడు దలపెట్టిన ప్రాంతిక సంఘముల నిర్మాణమున గూడ అట్టి పొరబాటు జరుగకుండ జూడవలెను

ధరలకంట్రోలు చేయవలసిన పరిస్థితులకు వాణిజ్యసభ్యుడు కారణములదెలుపుచు, తగిన రవాణా సౌకర్యములు లేకపోవుట గూడ కొంతవరకు కారణమని అంగీకరించెను. వాగెనుసప్లయిలు లేక సంటసరకులకు విడుదల తగ్గి పలుప్రాంతములలో అటులనే నిలిచిపోవుచున్నవి. అచటి ఉత్పత్తిదారులకు, న్యాయమగు ధరలు లభించుటలేదు. ఆ సరకులను దిగుమతి చేసుకొనవలసిన ప్రాంతములవారు సప్లైలు లేక హెచ్చుధరలు చెల్లింపవలసి వచ్చుచున్నది. ఇట్టి సందర్భము లేర్పడునని తెలిసి ప్రభుత్వమువారు రవాణాసౌకర్యములగురించి మొదటినుండియు జాగ్రత్త పడియుండవలసినది. ఆంగ్ల దేశమున యుద్ధపరిస్థితులలో ప్రజలసప్లయిలకు రవాణాసౌకర్యములెంత అవసరమో గమనించి, పనిలేకుండ నున్న రైల్వే లైనులను, ఇతర యంత్రసామగ్రిని గూడ అటులనే యుంచిరిగాని, దానిని రద్దుచేసి ఇతరకార్యములకు వినియోగింప దలపెట్టియుండలేదు. భారత ప్రభుత్వమువారటులగాక, యుద్ధావసరములను పెరుతో, చాల రైల్వేయంత్రములను, వాగెనులను, ఇతర దేశములకు పంపివేసి యుండు టెంతయు పొరబాటు. బ్రిటిషు ప్రభుత్వమువలె, ప్రజల ఆవశ్యకతలను గూడ గుర్తించి యున్నయెడల, "రవాణా సౌకర్యములు లేమిచే," ధరల కంట్రోలు జరుపవలసిన స్థితి సంభవించెడిదిగాదు. ఈ కంట్రోలువలన నైనను, ధరలు హెచ్చకుండ చేయవచ్చునే గాని, సరకుల సప్లైల సమస్యను పరిష్కరింపజాలదు; ఎగుమతులు లేక ధరలు మందగించి యున్న ప్రాంతములలోని ఉత్పత్తిదారులకు, ప్రస్తుత పరిస్థితులలో న్యాయమగు ధరల కల్పించుటకు ఈపద్ధతి తోడ్పడజాలదు. ప్రభుత్వమువారు ధరల నిర్ణయించుటకు పూర్వము ఉత్పత్తదారులకు న్యాయమగు ధరలు లభించునటుల గూడ శ్రద్ధవహింపవలసియున్నది.

కాని, ఈ ధరల నిర్ణయముతో తమ పని ముగియునని ప్రభుత్వమువారు తలంచుట పొరబాటు అధికారులు నిర్ణయించిన ధరలనుగూడ చెల్లించుకొనజాలని పేద ప్రజలకోట్ల కొలదిగ నుందురు. వారికొరకు, ప్రభుత్వమువారే పదార్థముల కొని, చవుకధరలకు సప్లయి చేయవలసియున్నది. దీని యందు కొంతనష్టము వచ్చినను ప్రభుత్వమువారు భరించుటకు వెనుకాడరాదు. ఈ దేశమున పూర్తిగ వృత్తులు గల వారి సంఖ్యయే స్వల్పము. అందును యుద్ధపరిస్థితులవలన కొందరకుయుద్ధ సంబంధమగు పరిశ్రమలలో పనులలభించినను ఇతరపరిశ్రమలును, వాణిజ్యమును మందగించుటవలన, చాలమందికి రాబడి తగ్గిపోయినది. అట్టి స్థితిలో భారతప్రభుత్వ ఆర్థిక సభ్యుడగు సర్ జెరిమీ రెయిస్మన్ గారు, ప్రజల ఆదాయము పుడు హెచ్చిపోవు చున్నదనియు, వారు పదార్థములకు హెచ్చుధరల చెల్లించుటకు సిద్ధపడుచుండుట గూడ, ధరలు హెచ్చుట కొక కారణమనియు, దెలిపిన యభిప్రాయము ఏవో కొందరిపట్ల నిజమైనను, ప్రజాబాహుళ్యము సందర్భమున నిజము గాదు. ఈ దేశమున కార్మికులు లబ్ధత్యధికభాగము వ్యవసాయకపాటకజనులు. వారి కూలీలు అంత గ హెచ్చియుండలేదు. ఇక ఇతర పరిశ్రమలయందైనను, యుద్ధకారణములచే అదనపు భృత్యము లొసగబడుచున్న వారి సంఖ్య చాల స్వల్పము. ధరల పెరుగుదలతో పోల్చినయెడల, వారి కొసగబడుచున్న అదనపు భృత్యములు అత్యల్పము.

అంతియగాక, "ఖర్చుపెట్టుకొనకుండ దాచుకొనుడ"ను హితవు, వ్యక్తిగతముగ నెంతమంచిదైనను, దేశపు సమష్టిదృష్టితో చూచిన యెడల, ప్రస్తుత మీదేశమున అనుసరణీయమా అనువిషయము గూడ ఆలోచింపదగియున్నది. ఆంగ్ల దేశమున, ఆర్థికమాంద్యపురోజులలో పరిశ్రమల సరకులు విడుదలలేకయున్న సమయమున, సొమ్ము దాచుకొనక సరకుకొనుడను ప్రచారము సాగింపబడెను. ఈ దేశమున ప్రస్తుతమున్న పరిశ్రమలే స్వల్పము. ఈ ప్రచారమువలన, ఆ పరిశ్రమలయందలి సరకులకుగూడ విడుదల లేనియెడల, ఆ పరిశ్రమలును వానిపై నాధారపడి యుండు ప్రజలును ఏమగావలెను? రెయిస్మన్ గారింతకంటె, "దేశీయ వస్తువులను కొనుడు మీ ఆదాయమును వెచ్చింపు" డని ప్రోత్సహించియుండిన బాగుండెడిదిగాదా! ఈ స్థితిలో ప్రభుత్వమువారు, ధరల నిర్ణయించుటయే కాక, దీనితోపాటు, ప్రజల కవసరమగు వస్తువులన్నియు ఈ దేశమునందే ఉత్పత్తియగునటులు చేయుటకు నిశ్చితమగు నొక కార్యవిధానమును నిర్ణయించుకొనుట ఉచితముగాదా?

వ్యాఖ్యలు-విమర్శలు

—(1)—

రేపటిదినం విశాఖపట్నంలో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం సమావేశం కాబోతున్నది. ఈ సమావేశ యొక్క ప్రాముఖ్యతను గురించి రెండు అభిప్రాయాలుండటానికి వీలు లేదు. కాంగ్రెసుప్రభుత్వాలు కూలిపోయి, కాంగ్రెసు నాయకు లంతా కారాగారాల్లో బంధింపబడినతర్వాత దేశం నాథుడు లేని రాజ్యం ఐపోయింది. అడ్వయిజరుల హయాంలో ప్రజలకూ ప్రభుత్వానికీ వుండే దూరం మరింత ఎక్కువైంది.

* * *

నాయకులకు కారాగారి ఎముక్తి కలిగిందే గాని, భారతస్వపరిపాలనా విషయంలో బ్రిటిషు ప్రభుత్వం యొక్క వైఖరిమాత్రం మారలేదు. అందుచేత, కాంగ్రెసువారొకవంక స్వరాజ్య సంరంభాన్ని సాగిస్తూ, వేరొకవంక అంతర్జాతీయ పరిస్థితుల మూలంగా భారతదేశానికి వాటిల్లబోయే ముప్పును వారించవలసి వున్నారు. ప్రభుత్వం మనది కాకపోవడంవల్ల, ఈ ఆపత్సమయంలో ప్రజల నెడబాయక, వారికి అండగా నిలిచి, అనుక్షణం వారి కష్టనిష్ఠురాలను కనిపెట్టుతూ వుండవలసిన బాధ్యత కాంగ్రెసువారిపై మరింత అధికమైంది.

* * *

ప్రజాసేవకు మహత్తరమైన ఇలాంటి అవకాశం కలిగినందుకు కాంగ్రెసు సంతోషించవలసిందే గాని చింతించవలసిన పని లేదు. వర్ధాలో జరిగిన అ. భా. కాంగ్రెసుసంఘయొక్క నిర్ణయానుసారంగా ఆంధ్రరాష్ట్రంలో వుండే, ప్రతిపట్టణంలోనూ, ప్రతి ఖేడాలోనూ కాంగ్రెసు సంస్థలను పునరుద్ధరించి, కాంగ్రెసు వలంటీరు దళాలను స్థాపించి, ప్రజలకు కాంగ్రెసే నిక్కమైన బంధువు, మిత్రము, మార్గదర్శి అన్నమాటను కాంగ్రెసువారు తీమారు సార్థకం చేయాలి. రాబోవు భయంకర పరిస్థితుల్లో గ్రామాలను స్వయంపోషకాలుగా జేసి, ప్రజలలో స్వావలంబనాన్ని పెంపొందించాలి.

* * *

రాష్ట్రం అంతటా ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించటానికిగాను మన నాయకులలోనూ, ప్రచారకుల లోనూ, ఒక్కమతం, ఒక్కమాటా వుండటం అవసరం. కాంగ్రెసులో ఐకమత్యావశ్యకత ఇప్పటికంటె ఎప్పుడూ ఎక్కువగా లేదు. దీన్ని గమనించే గాంధిమహాత్ముడూ, వారితోబాటు బార్డోలీ తీర్మానానికి ప్రతికూలంగా వున్న వర్కింగుకమిటి సభ్యులందరూ వర్ధా సభలో తీర్మానాన్ని బలపరిచారు. నూటికి నూరు పాళ్లు అహింసలో విశ్వాసంవున్న కాంగ్రెసు నాయకులు సైతం గాంధిగారి ఆదర్శాన్ని అనుసరించడం సమంజసం.

* * *

హింసా, అహింసల విషయమై వ్యక్తిగతమైన విశ్వాసాలు ఎలా వున్నా, ప్రస్తుతం ఈ వివాదం కాంగ్రెసువారి ఐకమత్యానికి అడ్డురానక్కరలేదు. బార్డోలితీర్మానాన్ని ఆమోదించినంత మాత్రాన కాంగ్రెసు అహింసను పరిత్యజించ లేదు బ్రిటిషుప్రభుత్వం తనమతం మార్చుకొని, భారతదేశానికి స్వతంత్రం యిచ్చినప్పుడుగదా ఆ సమస్య ఉదయించేది. అలాటి సుదినమే వచ్చినప్పుడు స్వతంత్రభారతదేశం తన స్వాతంత్ర్యాన్ని ఏ విధంగా సంరక్షించుకోవాలో నిర్ణయించుకోలేదూ? ప్రస్తుతానికి సంబంధించని సమస్యను గురించి వాదప్రతివాదాలు పెంచుకోటం సబబుకాదు.

రష్యాకు సంపూర్ణముగా సహాయము చేయవలెను

చేయదగినదంతయు చేయుచున్నామా?

బ్రిటిష్‌ప్రజలకు సర్ స్టాఫర్డుక్రిప్సు ఉద్బోధనము

లండన్, ఫిబ్రవరి 8: —

"బ్రిటిష్ ప్రజ - అవసరమును సరిగా గుర్తింపలేదని రష్యానుండి తిరిగివచ్చినది లగాయతు నాకు తోచెను. నా యభిప్రాయము తప్పే కావచ్చును. కాని మనము చేయవలసినంత ప్రయత్నము పూర్తిగా మనము చేయలేదనియు, మనకుండవలసినంత సంకల్పబలము మనకు లేదనియు నాకు తోచెను." అని నేటి రాత్రి బ్రిటిష్‌ప్రజలకు బ్రాడ్‌కాస్టు చేయుచు మాస్కోయందలి మాజీ బ్రిటిష్ రాయబారి సర్ స్టాఫర్డుక్రిప్సుగారు ప్రకటించిరి. బ్రిటిషు ప్రజలను సర్ స్టాఫర్డు క్రిప్సుగారి ప్రశ్నలడిగిరి. అందరికిని కావలసిన ఈ యుద్ధములో యిప్పటికంటె మీరు యెక్కువచేయ వీలున్నదా? మీరు సోవియటు వారి విజయమునకై పోరాడుచున్నట్లే వారును మీ విజయమునకై పోరాడుచున్నారుగదా: అట్టి ఈయుద్ధంలో మీ కష్టములు, త్యాగములు సోవియటు ప్రజల కష్టములకు త్యాగములకు సమానమైనవిగానున్నవా?

రష్యావారు జయము గాంచుచుండుట చేత, మనము యెక్కువగా తోడ్పడవలసిన అవసరము లేదనియు, రష్యావారు ఒంటరిగా జర్మనీని జయింతురనియు తలచుట భ్రమ ఇప్పుడు రష్యావారికి విజయములు కలుగుచుండుటచేత రష్యనులకే విజయము కలుగునని అతి ధైర్యముతోనుండు టెంత ప్రమాదకరమో సోవియటు అధ్యక్షుడు కాలినిన్‌గారు నాతో చెప్పియుండిరి. త్వరలోనే హిట్లరు ఓడిపోవుట నిశ్చయము. కాని కాకసను నూనెకై వసంతకాలములో తిరిగి పోటు ప్రారంభించుబలము హిట్లరుకుండవచ్చును. బ్రిటిషువారు రష్యాకు ఎక్కువసహాయము పంపవలెను. వారి సంపత్తునంతటిని ఉపయోగించుమార్గము నందరు ఆలోచింపవలసియున్నది.

బ్రిటిష్ ప్రజల కష్టములు: రష్యను ప్రజల కష్టములు

ఈ యుద్ధములో బ్రిటిష్‌ప్రజలు పడుచున్న కష్టములనుగూర్చియు, రష్యాప్రజలు పడుచున్న కష్టములనుగూర్చియు ప్రస్తావించుచు సర్ స్టాఫర్డుక్రిప్సుగారిట్లు చెప్పిరి: మీరు చాలగంటలు పనిచేయుచుంటిరనియు, ఇప్పుడుగూడ పనిచేయుచున్నారనియు నే నెరుంగుదును. శాంతిసమయములో మీరు సమృద్ధిగా లభించుచుండిన భోజనము యిప్పుడు మీకు లభించుటలేదనిగూడ నాకు తెలియును. కాని మీకు అన్నము కరువు కాలేదు. వీధులలో చలియందు బట్టలులేక అవస్థపడవలసిన స్థితి మీకు రాలేదు. శత్రువులకై రాత్రింబవళ్లు పనిచేయుచు, రోడ్లు, గుర్రములు నిర్మించుచు, మీ దేశస్థులను మీరే పీడించుటకు పనిచేయవలసిన అవస్థ మీకింకను పట్టలేదు. మనము అంతకష్టములు పడకుండనున్న సమయమున యిట్టిగుర్భరకష్టములను రష్యాలో ప్రజలు అనుభవించుచున్నారు. యుద్ధ ప్రయత్నమును తగ్గించు పనులను, తమ సేనల శక్తి సామర్థ్యములను తగ్గించుపనులను రష్యావారెంతమాత్రము సహింపరు. రష్యాయందలి కష్టస్థితి నవకాశముగాగొని, ఆహారమును దాచుకొనువారు, లాభపడువారు రష్యాలో కఠినముగా శిక్షింపబడుచున్నారు.

సంపూర్ణముగా సహాయము చేయవలెను

జర్మనీకి నూనె అత్యావసరమగుట చేతను, కాకసను నూనెపై హిట్లరు కన్నువేసియుండుటచేతను ఏ క్షణములో హిట్లరు దక్షిణ రష్యాలో కాకసనునైపు క్రొత్తదాడి ప్రారంభింపవచ్చును. ఆ వైపు ఆతడు తన బలమునంతయు కేంద్రీకరింపవచ్చును. ఆదాడి భగ్నమగునట్లు చేయుటకు మనము సంపూర్ణముగా సహాయము చేయవలసియున్నది. ఇప్పుడు మనము విస్తారముగా సహాయము చేయ నవసరములేదని గాని, రష్యావారు ఒంటరిగా శత్రువును ఓడింతురని తలచుటగాని భ్రమ. రష్యాకు మనము తక్కువ సహాయము గాదు పంపవలసినది. ఎక్కువ సహాయము పంపవలసియున్నది ఇప్పుడు రష్యాలో జరుగుచున్న పోరాటమువలన మనము నేర్చుకొనవలసిన నీతి యిదియే రష్యావారి నష్టము చాల హెచ్చుగానున్నది. మందుసుండు సామగ్రి వినూనులు టాంకులు వారికి యెక్కువగా నష్టమగుచున్నవి. ప్రస్తుతము మనము సైన్యములను పంపలేక పోవచ్చును. కాని ముడిపదార్థములను భోజనపదార్థములను పంపగలము. పంపవలెను. ఈ యుద్ధమునందు సాధ్యమైనంత త్వరలో జయమునొందుట మన స్థిర సంకల్పమైయున్నది. మన క్షేమము మన సుఖము చూచుకొని మన మే మాత్రమున వెనకంజవేయరాదు. యుద్ధములో మనకు విజయము కలుగవలసియున్నది. ఈ విజయమునకై మనము సంపూర్ణముగా ప్రయత్నింపవలెను. యుద్ధము త్వరగా ముగిసిన యెడల అనేక కోట్ల ప్రజల కష్టములు, అనేక వేల పనివారి కష్టములు తొలగిపోవును. 'ఎంత కాలము'? అని ప్రపంచ ప్రజలందరూ ప్రశ్నించుచున్నారు. మన మందరము స్వార్థగరిహితమగు త్యాగము చేసినచో ఈ ప్రశ్నకు ప్రత్యుత్తరము మనలో ప్రతివాడయి వ్యక్తపడు. డన్‌కర్కు విపత్తు ప్రజలలో చాల ఉద్బోధము కలిగించియుండెను. అప్పుడు ప్రతి స్త్రీ పురుషుడు తన సర్వశక్తుల తోడ్పడియుండెను. మన సంశయములన్నియు నప్పుడు పటాపంచలయ్యెను. నేడు మన అవసరములు, మన మిత్రులగు రష్యనుల అవసరములు అంత ముఖ్యమైనవే అంతకొప్పవే. స్త్రీలు పురుషులు సంపూర్ణముగా తమ ధర్మమును నిర్వర్తింప సంశయించుచుండువరకు జయము యెవరికి కలుగునా యను విషయము సంశయగ్రస్తముగానే యుండును.

రష్యావిషయమై బ్రిటిష్ ప్రజల అలసత్వము

సర్ స్టాఫర్డుక్రిప్సు మందలింపు

బ్రిస్టలు, ఫిబ్రవరి 8: —

"తాముచేయగల సహాయమంతయు మిత్రమండలివారు రష్యాకు చేయుచో రాబోవు సంవత్సరము ఈ సమయమున జర్మనీ ఓడిపోవునవకాశ మొకేనికలదు" అని నేడు బ్రిస్టలులో నుపన్యసించుచు, మాస్కోలోని నిలవరకు రాయబారిగా పనిచేసివచ్చిన సర్ స్టాఫర్డుక్రిప్సుగారు చెప్పిరి.

ఆంగ్లో-సోవియటు సంబంధముల విషయమై క్రిప్సుగారిట్లుచెప్పిరి:—

యుద్ధములో మనకు విజయము కలుగవలసినచో భవిష్యత్తు విషయమై స్పష్టముగా మార్గము నిర్దేశించుటత్యవసరమని నా యభిప్రాయము. ముందుగా అమెరికాతో ఆలోచింపనిది యుద్ధానంతర అంతర్జాతీయ పునర్నిర్మాణము విషయమై మనమెట్టి నిర్ణయమునకు రామని మనము స్పష్టముచేసి యుంటిమి ఐరోపా పునర్నిర్మాణ విషయమున జరుగు నిర్ణయములలో అమెరికావారు మనతోబాటు పాల్గొనవలసినచో ఈ నిర్ణయములకు చాల కాలము పట్టియు చరాదని మన అమెరికను మిత్రులు గ్రహింపదగుదురు. ఆలస్యమువలన బ్రిటెను రష్యాల మధ్య నేర్పడియుండిన అపనమ్మకములు హెచ్చవచ్చును. చారిత్రక సంబంధములను కారణములవలన యీ అపనమ్మకము లింకను పూర్తిగా తొలగిపోలేదు."

స్వాతంత్ర్యంలేని కార్మికులు ఏమీ చేయజాలరు

అఖిలభారత ట్రేడుయూనియను సభలో కాలప్పగారి అధ్యక్ష ప్రసంగము

స్వతంత్రభారతదేశం బ్రిటనుపక్షము వహించుట

పండిత నెహ్రూగారి ప్రారంభోపన్యాసము

ట్రేడు యూనియను

కాన్పూరు, ఫిబ్రవరి 8: —

ఈవారి మధ్యాహ్నం ఇక్కడ వి. ఆర్. కాలప్పగారి అధ్యక్షతకింద భారత ట్రేడు యూనియను కాంగ్రెసు 19 వ సమావేశ జరిగింది. జవహర్‌లాలుగారు దీనిని ప్రారంభిస్తూ యీలాగు చెప్పారు.

నెహ్రూగారి ప్రసంగం

"ఇప్పుడు యుద్ధంవల్ల ప్రపంచమంతటా మానవరక్త ప్రవాహములు యేర్పడుతున్నాయి వేలకొలది ప్రజలు నిరాశ్రయులవుతున్నారు. ఇతర దేశముల లాభ నష్టములకు మనము బాధ్యులము కాము.

మన దేశములో స్వపరిపాలనము యేర్పడేలాగు చెయ్యడమే మనకు ముఖ్య కర్తవ్యమై వున్నది. "ఇది ప్రజల యుద్ధము గనక కార్మికులందరు యేకీభవించి పనిచేయవలెను, అని కొందరంటున్నారు. ఈలాగు చెప్పేవారు రైతులూ కారు కార్మికులూ కారు ప్రపంచంలో రైతులూ కార్మికులు యేకీభవించ గలిగినట్లయితే ప్రపంచపటము యిక్కడకే పూర్తిగా మారిపోయి వుండేది. మనదేశంలోని రైతులకూ కార్మికులకు మన దేశంలో స్వపరిపాలనము యేర్పడడంతోసంపని చేయడమే ప్రథమతమమైన కర్తవ్యము. చీనా రష్యా మొదలయిన దేశములపట్ల భారతకాంగ్రెసువారి రిదివరకే సానుభూతిని వెల్లడించారు. ఇదివారికి ముఖ్యకర్తవ్యమే. ఇప్పుడు ఇండియాకు స్వాతంత్ర్యమును సమకూర్చడమే మన ప్రథమకర్తవ్యం. బ్రిటిషు సామ్రాజ్యవాదులకు భారతీయులెంతమాత్రమును లొంగరు.

బ్రిటను స్వాతంత్ర్యం ఇచ్చివుంటే

ఇండియాకు బ్రిటిష్ దొరతనం వారు స్వాతంత్ర్యము నిచ్చియుండినయెడల భారతీయులు తమంతట తామే మనఃపూర్వకంగా బ్రిటిషువారికి యుద్ధములో సహాయంచేసి యుందురు. ప్రస్తుత స్థితిలో మన బానిసత్వము తొలగకుండా చేయుటకు కారకులయినవా రందరితోను మనవారొడాక తప్పదు. ఇది మనకు తప్పనిసరిగా నేర్పడ్డది. మనకు గత్యంతరములేదు జర్మనీవారి నాజీతత్వమును పరిపాలనను నేను పూర్తిగానిరసిస్తున్నాను. మరే దేశంవారైనా యిండియామీదకు యుద్ధానికివస్తే మనదేశమును కాపాడుకొనుటకు తగినశక్తి మనకు కలుగకుండా చేసిన బ్రిటను దొరతనంవారే. మనదేశంలో పరిశ్రమలు చాలా అధికం కాకుండా చేసినవారుకూడా బ్రిటిషు దొరతనంవారు. నేనవలు ప్లానింగు కమిటీవారు మనకుకూడా దొరతనంవారు చాలా నిరోధాలను కలగజేశారు.

కాన్పూరులో మిక్కిలి హెచ్చునుండి సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు నే నీ నగరవాసులనందరిని అభినందిస్తున్నాను. ఈసభలో కార్మికులకు సంబంధించిన విషయములను గురించిమాత్రమే మీరు తీర్మానములను చేయకోరుతాను. దేశంలోని ప్రజలలో అత్యధిక సంఖ్యాకుల అభిప్రాయములకు విరుద్ధములైన నిర్ణయములను యే సంఘం వారూగూడా చెయ్యగూడదు అటువంటి నిర్ణయాలను చెయ్యడంవల్లనే ప్రజలలో పార్టీలు యేర్పడుతాయి. ప్రబలమైన హానికూడా కలుగుతుంది."

ప్రతినిధులు

ఈ సభకు అన్ని రాష్ట్రాలనుంచీ కూడా ప్రతినిధులు వచ్చారు. ఎన్. ఎం. జోషీ, వి. వి. గిరి, బంకిం ముఖర్జీ, అశోక మెహతా, డా॥ సి. పి. పిళ్ల, శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ మొదలైన నాయకులు చాలామంది వచ్చారు (ఆ. ప్రె)

వి. ఆర్. కాలప్పగారి అధ్యక్షోపన్యాసము

జవహర్‌లాలుగారు పురస్కరించిన తరువాత సభకు అధ్యక్షతవహించిన వి. ఆర్. కాలప్పగారిలాగు చెప్పారు;-

"ఇండియాలోని కార్మికులు తమ ఆశయములు నెరవేయుటకు స్వయంగా పనిచేయవలెనేగాని యితరులున్నూ భగవంతుడున్నూ సహాయం చేస్తారని ఆశపెట్టుకోకూడదు. దేశమునకు రాజకీయమైన స్వాతంత్ర్యము కలిగితేనేగాని దేశంలో సామ్యవాద పద్ధతితోకూడిన ప్రభుత్వం యేర్పడజాలదు.

బ్రిటిషు ప్రజలు అవసరమును గుర్తెరింగినట్లు కనబడలేదు. కేవలము వెలుపలినుండి మాచుచువారివలె నగపడుచున్నారు. గాని, యుద్ధములో పాల్గొనువారివలె కనబడుటలేదు అని సర్ స్టాఫర్డు క్రిప్సుగారు చెప్పిరి.

ఎల్లప్పుడు ధనవంతులవల్లనే యుద్ధాలు కలుగుతూ వుంటాయి. తమకు కావలసిన ముడి వస్తువులు తమకు లభించుటకు లేక తమ ఫ్యాక్టరీలలో తయారు చేయబడిన వస్తువులను విక్రయించుటకు యితర దేశములను స్వాధీన పరుచుకునేందుకు ధనవంతులు యుద్ధములు జరిగేలాగు చేస్తూవుంటారు. చెనుకటి యూరపు యుద్ధం ముగిసి నప్పటి నుంచి యిటుపైని యుద్ధాలు జరుగగూడదని బ్రిటనులోని కార్మికులు కూడా ప్రకటిస్తూనే వున్నారు. అన్ని దేశాలలోని కార్మికులున్నూ, యుద్ధాలకు ప్రతికూలురుగానే వున్నారు.

యుద్ధము - ట్రేడు యూనియనులు

యుద్ధమునుగురించి భారతట్రేడుయూనియను కాంగ్రెసు సభవారు చేసిన తీర్మానము కేవలము సూచనయేగాని ఉత్తరువుకాదు. కార్మికసంఘంవారైనా యుద్ధానికి అనకూలంగా ప్రచారంచెయ్యగోరితే దానికి దీని వల్ల యే విధమైన అభ్యంతరము కలుగదు. పదేళ్లపాటు మనం చాలా కష్టపడిన తరువాత మన దేశంలోని కార్మికులలో యేకీభావం కలిగింది. ఈ తీర్మానంపై సభలో ఆమోదించబడగానే కార్మికులలో కొందరు యీ సంఘమునుండి చీలిపోయి ఫాసిస్టు ప్రతికూలపక్షమనే మీతో మరికక సంఘమును యేర్పాటు చేశారు. యిది మిక్కిలి సంతాపకరము. కొన్ని కార్మిక సంఘాలలో భారత కాంగ్రెసు సంఘంవారున్నూ, కాంగ్రెసు సోషలిస్టు సంఘంవారున్నూ సభ్యులలగా ఉన్నారు. వారి ప్రోత్సాహంవల్లనే యీ తీర్మానము ఆమోదించబడెనని కొందరంటున్నారు. ఇది కేవలం అసత్యమే.

బ్రిటీషువారి వాదము

"ఈ యుద్ధంలో భారత కార్మికులు బ్రిటీషువారికి సహాయంచేస్తే బ్రిటీషువారికి జయంకలుగుతుంది. నాజీఫాసిస్టు సిద్ధాంతాలు అంతరించిపోతాయి. బ్రిటనులో సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడుతుంది. వెంటనే ఇండియాలో కూడా సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడుతుంది" అని కొందరన్నారు. 1918 లో మొదటి యూరపు యుద్ధం ముగిసింది. బ్రిటిషువారికి విజయం కలిగింది. 1938 వరకు జర్మనీలో నాజీలకు ఆధిక్యత కలుగలేదు 1932 లోగా బ్రిటిషులో సోషలిస్టుప్రభుత్వం యేర్పడలేదు?

జర్మనీ మొదలైన శత్రుదేశాలకన్నిటికీ యీ యుద్ధంలో పరాజయంకలిగితే ప్రపంచంలో అన్ని దేశాలలోను సోషలిస్టుప్రభుత్వ విధానం యేర్పడుతుంది. ఇది శత్రువుల దేశాలలోకూడా యేర్పడుతుంది." అని మరికొందరన్నారు. అట్లాంటికు చార్టరులో కూడా యీలాగు తెలుపబడియుండలేదు గనక యీలాగు యెంతమాత్రం జరగదు.

భారతకార్మికులకు రష్యా కార్మికులపట్ల అధికమైన సానుభూతివున్నది కాని భారతదేశీయులు నిరాయుధులుగాను, నిర్ధనులుగాను వున్నందున వారి విధంగాను కూడా రష్యావారికి సహాయం చెయ్యజాలరు. మనం అంతగా రష్యావారికి సహాయం చెయ్యవలెనంటే వారికి వైద్య సహాయం చేసేందుకు మన దేశంనుంచి కొద్దిమంది డాక్టరులు నరసులు మొదలైనవారిని మనము పంపగలుగుతాము లేదా యేదో కొద్దిపాటి ధనమును పంపగలుగుతాము. అంతకంటె అధికమైన సహాయమును మన మిప్పుడు చెయ్యలేము.

రష్యాకు సహాయం

రష్యావారికి సహాయం చెయ్యవలెనని ఇండియా దొరతనంవారు మనఃపూర్వకంగా కోరుతున్నట్లయితే రష్యావారిపట్ల అధికమైన సానుభూతిని జర్మనీ జపాను ఇటలీ దేశాలపట్ల అధికమైన నిరసనభావమును చెల్లడి స్తూవున్న రాజకీయ ఖైదీలందరిని యిప్పుడు కూడా యెందుకు విడుదల చెయ్యడంలేదు? ఇండియాదొరతనంవారు రష్యలం బిషూవున్న కఠినవిధానంవల్ల యిండియాలో కార్మికసంఘాలవారికి కలుగుతూవున్నంత అధికమైన నష్టము మరే సంఘాలకుకూడా కలుగడంలేదు రాష్ట్రీయ దొరతనాలవారు కార్మికసంఘాలవారికి మిక్కిలి కఠినమైన శిక్షలను వేయుచుండడం వల్ల మీగుకార్మికసంఘాలమీద ప్రత్యేకమైన ఘాతలోవున్నట్లు కూడా కనబడుతూ వుంది. యుద్ధం లేనప్పుడు కూడా యే ఫాక్టరీలోనైనా కార్మికులు సమ్మెకట్టినయెడల మేజిస్ట్రేటులు పోలీసువారు కార్మికులను చాలా బాధలకు గురిచేస్తూనే వున్నారు.

(6 వ పేజీ చూడుము)

సింగపూరులో శత్రుసేన దిగినది

ఉత్తరకోస్తా నౌకాశ్రయమును బ్రిటిషు సేన ఖాళీ చేయుచున్నది

సింగపూరు సమీపద్వీపమున జపానుసేనలు

శీఘ్రవిజయము చేకూరునను ఆశ జపానుకులేదు

సింగపూరు, ఫిబ్రవరి 9:—

సింగపూరుదీవియొక్క పడమటితీరములో ఆదివారంరాత్రి జపాను సేన దిగినట్లు బ్రిటిషుప్రకటన వెలువడినది. తీవ్రమగుయుద్ధము జరుగుచున్నది.

ఉత్తరకోస్తా ఖాళీచేయబడుట

జోహోరుబహ్రూ ఇండి సింగపూరు ఉత్తరకోస్తామీద ఫిరంగిగుండ్ల ప్రయోగము ఎక్కువైనది. అచ్చటి నౌకాశ్రయమును ఖాళీచేసి కొంత బ్రిటిషుసేన వెడలిపోయెను ఇచ్చట నావలు ప్రవేశించు స్థానము శత్రువుకు ఉపయోగపడకుండ ధ్వంసము చేయబడెను.

సింగపూరుపై వేలకొలది ఫిరంగిగుండ్లు

సింగపూరు, ఫిబ్రవరి 9:—

సేనను పంపుటకు ముందు జపానువారు సింగపూరుపై వేసిన ఫిరంగిగుండ్లు కొన్నివేలు ఉండును. సింగపూరు ఉత్తర కోస్తాలోని బ్రిటిషువారున్న ప్రదేశములు రోడ్లు కొంత వరకు పాడయ్యెను. ఆదివారంమధ్యాహ్నము గుండ్లసంఖ్య మరింతహెచ్చెను. రెండుగంటల సేపు ఎడతెరిపిలేకుండెను. తర్వాత కొంచెము తగ్గెను. కాని సోమవారముదయమునుండి మరల గుండ్లు లెక్కకు మిక్కుటముగావచ్చి పడుచున్నవి.

లండను, ఫిబ్రవరి 9:—

జోహోరు బహ్రూకును సింగపూరుకు మధ్యనున్న సముద్రము, సింగపూరు పశ్చిమ కోస్తావద్ద వెడల్పు చాలా తక్కువ. జపాను సేన పశ్చిమకోస్తాలో దిగుట కిదే కారణమై యుండును. సింగపూరులో జరుగుచున్న యుద్ధమునకు సంబంధించిన వివరము లింకను తెలియుటలేదు.

దగ్గరదీవిలో జపానుసేన

మలయా దక్షిణ అగ్రమునున్న జోహోరుబహ్రూకును సింగపూరుకును మధ్యనున్న సముద్రముయొక్క తూర్పుకొననుగల పులావు ఉబిన్ అను దీవిలో జపానువారు గస్తీ సైనికదళములు దిగినవి. ఈ దీవి 5 మైళ్లు పొడుగు ఒకమైలు వెడల్పు. సింగపూరుకు సుమారుతికి మైలు దూరము. ఈ దీవిలో బ్రిటిషువారు శాశ్వతముగా సేనను ఉంచలేదు. అప్పుడప్పుడు బ్రిటిషుసైనికదళము లచ్చటికి పోయి చూచి వచ్చుచుండెను. అరక్షితమగు ఈ దీవిని శత్రువు ఆక్రమించుటలో విశేషమేమియులేదు.

ఫిరంగుల యుద్ధము

సింగపూరు, ఫిబ్రవరి 9:—

మలయాదక్షిణ అగ్రమునున్న జోహోరుబహ్రూనుండి సింగపూరుపై జపానువారు ప్రేల్చుచున్న ఫిరంగిగుండ్లకు బదులుగా బ్రిటిషువారు సింగపూరునుండి జోహోరుబహ్రూపై ఫిరంగిగుండ్లు ప్రయోగించుచున్నారు. బ్రిటిషువారు జోహోరుబహ్రూలోని జపానుసైనిక స్థావరములను మొదట చూచుకొని తరువాత గురిచూచి కొట్టుటవల్ల జోహోరుబహ్రూకు విశేషనష్టములు కలుగుచున్నవి. జపానువారు గ్రుడ్డిప్రేటుగా ఫిరంగులు ప్రయోగించుటవల్ల సింగపూరుకు విశేషనష్టము కలుగలేదు. ఆదివారమురాత్రి ఈ ఫిరంగులయుద్ధము నిరంతరముగా జరిగెను.

ఆదివారం పగలు

బ్రిటిషు ప్రకటనలోని విశేషములు:—

ఆదివారంపగలు సింగపూరులో అవతరించిన జపానువారి పెద్దఫిరంగిగుండ్ల ధాటికి కష్టములు వణికిపోయెను. సాధారణపుగుండ్లు మాటిమాటికిని పెద్దవి అప్పుడప్పుడు వచ్చి పడుచుండెను.

జోహోరుబహ్రూ ప్రదేశంలో మసాయి దగ్గరనున్న జపాను సైనికదళము నొకదానిని సింగపూరునుండి పనిచేసిన బ్రిటిషు ఫిరంగులు చెదరగొట్టినవి. జపానుఫిరంగులను కొన్నిటిని బ్రద్దలుచేసినవి.

ఆదివారం మధ్యాహ్నము జపాను ఫిరంగుల రొద చాలా ఎక్కువయ్యెను. వీటిలో కొన్ని చాలా పెద్దవనుటకు సందేహములేదు. జోహోరుబహ్రూ ఇండివాటిని ప్రేల్చుచున్న జపానువారి ఉద్దేశ్యము సింగపూరులోని రోడుమార్గములను పాడుచేయుట. ఈ ఉద్దేశ్యము నెరవేరలేదు. బ్రిటిషు ఫిరంగుల ఉద్దేశ్యము, జోహోరుబహ్రూలోని జపాను ఫిరంగులను నాశనమొనరించుట. ఈ ఉద్దేశ్యము కొంతవరకు నెరవేసినది.

మధ్యాహ్న అనంతరము కొంతసేపు శత్రు ఫిరంగుల శబ్దము ఆగిపోవుచుండెను. మరల కొంతసేపు విడువకుండ గుండ్లను వర్షించుచుండెను.

ఆదివారముదయం

శనివారం తెల్లవారుజామున ఈ గుండ్ల శబ్దమే ప్రజలను మేల్కొలిపినది. కొంతసేపు ఆగి విచ్చలవిడిగా వచ్చిపడెను.

ఇంతవరకు వీటిప్రేలుడు ఫలితంగా సింగపూరులోని ప్రజలు నిత్యవ్యవహారములను మానుకొనలేదు. ఆదివారం ప్రార్థనలకు మాత్రము కొంతఆటంకము కలిగెను.

జపానుబోటును ముంచుట

జోహోరు బహ్రూకును సింగపూరుకును మధ్యనున్న సముద్రములో 30 మంది జపాను సైనికులున్న ఒకబోటును 4గురు బ్రిటిషుసైనికులు గల ఒకబోటు ముంచివేసెను. ఈ బ్రిటిషుసైనికులు దగ్గరకుపోయి చేతితో బాంబులువేసిరి. నీటిలో పడి ఈదుచున్న జపాను సైనికులను బ్రిటిషుతుపాకులు తుదముట్టించెను.

విమానదాడులు

సింగపూరుపై శనివారంరాత్రి దాడి జరగలేదు. ఆదివారముదయం వచ్చిన 24 శత్రు విమానములను బ్రిటిషువిమాన విధ్వంసక ఫిరంగులు హడలగొట్టెను. శత్రు విమానములకు బాంబులువేయుటకు వ్యవధి చిక్కలేదు. శనివారం విమానదాడుల ఫలితంగా 8 మంది మరణించిరి. 52 మంది గాయపడిరి.

ఆదివారముదయం ఒక శత్రు విమానము కూలెను. మరి రెండు పాడయ్యెను. బ్రిటిషువిమానము లన్నియు నిరపాయముగా తిరిగి వచ్చినవి.

మలయాగవర్నరు సేవ

మలయాగవర్నరు సెంటాన్ తామస్ గారు సతీ సహితంగా సింగపూరులో బాంబులుపడిన ప్రదేశములకుపోయి నష్టపడిన ప్రజలకు ధైర్యము చెప్పుచున్నారు. ఆసుపత్రులకు పోయి గాయపడిన వారిని సందర్శించుచున్నారు. పిరిపట్ల ప్రజలకు గాఢమగు అభిమానము కుదిరినది.

టాంజియరులో అల్లరులు

బ్రిటిషువారిపట్ల ద్వేష ప్రదర్శనం

ఆక్సిసు ప్రేరితమనుసూచన

టాంజియరు, ఫిబ్రవరి 8:—

టాంజియరు రేవుపట్టణమున శుక్రవారం బాంబుప్రేలిన నిమిత్తం యీవారశనివారం ఉదయం 8 గంటలవరకు కొందరు అరబ్బులు స్పెయిను ప్రజలు అల్లరులు చేస్తూ ప్రధానముగా ఇంగ్లీషు వర్తక సంస్థలపట్లను బ్రిటిషు జాతిపట్లను ద్వేషం ప్రదర్శించిరి. ఒక బ్రిటిషు తపాలాఫీసుకు చాల నష్టం కలిగించబడెను. అనేక యిండ్ల తలుపులను విరుగగొట్టి విశేషనష్టం కలిగించిరి.

టాంజియరులో జరిగిన అల్లరులు ఆక్సిసు ప్రేరితమై జరుపబడ్డవని వార్తలబట్టి రాయిటరుకు విదితమగుచున్నది. అల్లరియూక బ్రిటిషువారిపట్ల యిట్టి ద్వేష ప్రదర్శనం చేసెను బ్రిటిషు అధికారులయొక్క రెండు మోటారుబండ్లనుకూడా వారు తలక్రిందులు చేసిరి. అల్లరియూక చర్యలను అణచటానికి పానికపోలీసులు మొదట నేచర్యపైకొనలేదు. టాంజియరులోని బ్రిటిషు కాన్సులు జనరలు తీవ్రంగా ఆక్షేపించినమీదట సైనికరక్షణ శీఘ్రముగా యొసగునట్లు వెంటనే తెలుపబడెను. అల్లరులమూలమునఉభయపక్షాలలో జనహాని కలుగలేదు.

జర్మను ఉన్నతోద్యోగి డా॥ టాడ్

విమాన ప్రమాదంవల్ల చనిపోవుట

మోటారురోడు నిపుణుడు

బర్లిన్, ఫిబ్రవరి 8:—

డా॥ టాడ్‌గారు మోటారురోడు నిపుణుడు మిలిటరీ పనులు నిర్వహిస్తుండగా విమానప్రమాదంలో మరణించెనని యీ వారరాత్రి జర్మను అధికారవార్తాసంఘం ప్రకటించెను. ఇతడే మోటారు రోడ్లను సీగ్‌ఫ్రీడ్ శ్రేణిని కట్టెను. ఆతనికి 50 సం॥ వయస్సు యుండెను. గౌరవప్రదమగు అంత్యక్రియలు జరపాలని హిట్లరు ఆజ్ఞాపించియున్నాడు. అట్లాంటికరక్షణల నిర్మాణమునకుకూడా డా॥ టాడ్‌గారే బాధ్యులు. ఇటీవల హఠాత్తుగా మరణమునకు పాలైన జర్మన్ ఉన్నతోద్యోగులలో డా॥ టాడ్‌గారు కడపటివారు. ఫీల్డుమార్షల్ రీచ్నౌగారు జబ్బుతో మరణించారని తెలుపబడెను. జర్మను వైమానిక దళాధిపతి జనరలు వీలెర్డు, నిపుణవైమానికుడు కేప్టెన్ మోల్డర్సుగార్లు విమానప్రమాదాలమూలాన చనిపోయిరి. మరొక విఖ్యాత వైమానికుడు జనరలు అర్నెస్టు ఉడెట్‌గారు "లాత్త ఆయుధపరీక్ష చేస్తుండగా" చంపబడెను.

సులభముగా విజయం చేకూరదు

జపానుమంత్రి హెచ్చరిక

టోకియో, ఫిబ్రవరి 9:—

జపాను వర్తక పారిశ్రామిక మంత్రియగు కిషీగారు రేడియోద్వారా జపాను ప్రజలనిట్లు హెచ్చరించిరి:—

బ్రిటను అమెరికాలతో యుద్ధము ఇప్పుడే ప్రారంభమగుచున్నదని మీరు గుర్తెరుగవలెను. దూరప్రాచ్యములో మనము విజయము సాధించుటకుముందు అనేక కష్టములు నెదుర్కొనవలసియుండును. సులభవిజయము నకాశపడరాదు. ఇప్పుడు మనము జయింపయత్నించుచున్న తూర్పు ఆసియా రాజ్యములలో జపానుకు కావలసినసంపద యావత్తు దొరుకునని తలచుటయు పొరపాటే

ఫిన్సుఆఫ్ వేల్సరిపట్టణములలో నుండిన నౌకాదళ సైనికు లిప్పుడు సింగపూరురక్షణలో పాల్గొనుచున్నారు.

ఫిలిప్పైన్సు:

మనిలా సముద్రంలో దీవులు

జపానువారు ఫిరంగిగుండ్లు ప్రయోగించుట

బాటన్ ప్రదేశమున అమెరికావిజయం

వాషింగ్టను, ఫిబ్రవరి 8:—

అమెరికను ప్రకటన:—

మనిలా సముద్రంలో ఇంకను అమెరికనుల వశమందున్న దీవులలోని కోటలపై కావిటీ రేవు పట్టణమునున్న జపాను సేనలు ఫిరంగి గుండ్లు ప్రేల్చెను. 4 నిమిషములకొకసారి గుండువచ్చి పడుచుండెను. కాని ఎక్కువ నష్టము కలుగలేదు.

బాటన్ ప్రదేశములో మా సైన్యము యొక్క ఉత్తరభాగముమీద జపాను సేన దెబ్బతీయుటకు యత్నించెనుగాని యుద్ధము సేయలేక వెనుకకు తగ్గెను. ఈ ప్రదేశములోని అమెరికనుసేన మాటిమాటికి విమానదాడులకు గురియగుచున్నది."

* * *

ఆస్ట్రేలియా:

డార్విను లో విమానదాడి హెచ్చరిక

బాంబులుపడలేదు

కాన్బరా, ఫిబ్రవరి 8:—

ఆస్ట్రేలియాలోని డార్విన్ రేవు పట్టణములో విమానదాడిహెచ్చరిక మ్రోగెనుగాని బాంబులు పడలేదని ఆస్ట్రేలియన్ ప్రకటన తెలుపుచున్నది. శత్రువిమానములు రాలేదు $1\frac{1}{2}$ గంటయైనతర్వాత భయము తీరినదనుకూడ చెప్పబడెను. జపానుతో యుద్ధము ప్రారంభమైన తర్వాత ఈ పట్టణములో హెచ్చరిక మ్రోగుట కిది మూడవసారి.

ఆస్ట్రేలియాకు సమీపమునున్న న్యూగినీలో ఒకచోట విమానదాడిఫలితంగా ఒకనికి దెబ్బతగిలెను. సమరాయిలో బాంబులు పడెనుగాని నష్టము శూన్యము.

* * *

చైనా

వెబో జపానువశమైనది

హూనానులో పోరాటము

బొంబాయి, ఫిబ్రవరి 8:—

చైనాశతడియో ప్రకటన:—

"ఉత్తర హూనానులో సింగ్యాబోనించియం, బ్యూవియనులలోనున్న 2 వేల జపాను సేన సలిపినదాడిని చైనాసేన మరలించెను. 5 గంటలసేపు పోరాటము జరిగెను.

కాంటనుకు 75 మైళ్లు తూర్పున నున్న వైబో, ఆనేకదినముల పోరాటము జరిగిన తర్వాత నిన్న జపానువారి హస్తగతమైనది. గతవారంలో మూడుమార్లు చేతులుమారినది.

ఎంత జపానుసేన ఎచ్చటనున్నది?

చైనాలోని జపానుసైన్యము 8 లక్షలకన్న తక్కువ. మంచూరియాలో అనగా రష్యా సరిహద్దుదగ్గరనున్న సేన 6 లక్షలు.

చైనాలో హాంకాను కాలూను హైనాన కాంటన్ స్వాటో ప్రదేశములలో మాత్రమున్న జపానుసేన 70 వేలుండును."

మాల్టా పై శత్రువిమానదాడులు

ఒక శత్రువిమానం చెడగొట్టబడెను

మాల్టా, ఫిబ్రవరి 8:—

శత్రువిమానాలదాడులు మాల్టామీద సాగుచున్నవి. ఆదివారం ప్రకటన యిట్లు తెలుపుచున్నది శనివారం సాయంత్రం మాల్టా విమానఘ్న శతఘ్నులు ఒక శత్రువిమానాన్ని చెడగొట్టెను. నిన్నరాత్రి 8 మారులు విమానదాడి హెచ్చరికలు మ్రోగెను. కొన్నిబాంబులు పడెను, సివిలియను ఆస్తికినష్టం చాలాతక్కువగా కలిగెను. కాని జనహాని కలుగలేదు. విమానఘ్న శతఘ్నులు ప్రేల్చబడెను. ఆదివారంనాడు శత్రుపోరాటవిమానాలు దాడి జరుగునని మూడు హెచ్చరికలు జరిగెను. మన పోరాట విమానాలు పహారా తిరిగెను. శత్రువుతో సంఘర్షణ జరుగలేదు. బాంబులు పడలేదు. దాడి యింకా సాగుచున్నది.

బ్రిటిషు డిస్ట్రాయరు ముంచబడుట

లండన్, ఫిబ్రవరి 8:—

బ్రిటిషు డిస్ట్రాయరు మాటాబెల్ ముంచబడెనని అడ్మిరాల్టీ ప్రకటనయొకటి తెలుపుచున్నది.

బ్రిటను తనవిధిని నిర్వహించుటలేదు

(*)

ఇండియాసహాయమంత్రి ప్రకటనపై 'గార్డియను' విమర్శ

బ్రిటను వెంటనేచర్యకైకొనవలసిన అవశ్యకత

లండన్, ఫిబ్రవరి 7:—

ఈవారము ప్రభువుల సభలో భారతదేశమువిషయమై జరిగిన చర్చను సింహావలోకనముగావించుచు మాంచెస్టరుగార్డియను పత్రిక సంపాదకీయవ్యాసము వ్రాయుచున్నది. భారతదేశమునందలి రాజకీయ విభేదములు యుద్ధప్రయత్నమునకు యోగ్యమగానిరీతి ముకలిగింపలేదని ఇండియా సహాయమంత్రి డేవనపైరద్యూక్ చెప్పిన మాటలను పత్రిక తీవ్రముగా విమర్శించుచు పత్రిక యిట్లువ్రాయుచున్నది:—

మనదేశములోనే యిట్టి తీవ్రవిభేదములుండి, పాలకులకు ప్రజలకును ఎడమొగము పెడమొగమై, ప్రజానాయకులలో చాలామంది ప్రతికూలముగానైనా, చెరసాలలోగానియున్నచో మన యుద్ధప్రయత్నము యథాప్రకారము జరుగునని యెంతస్వారస్యముగానుండునో డేవనపైర్ ద్యూకన్న మాట గూడ అంతస్వారస్యముగానున్నది. భారతజాతీయోద్యమవిషయమై డేవన్ పైరుద్యూకుకు స్వాతంత్ర్య అభిప్రాయములు కొన్నియున్నట్లున్నది. కాని భారతీయులే భారత భాగ్యవిధాతలుగా నుండవలెనను గాఢవాంఛ భారతజాతీయోద్యమమునకు కీలకమైయున్నది.

ఇండియన్ సివిల్ సర్వీసులో 578 బ్రిటిషు యువకులు మాత్రమే కలరనియు, ఇప్పుడు మనము భారతదేశమును పరిపాలించుచున్నామను మాట విపరీతమనియు ఇండియా సహాయమంత్రి యనుచున్నాడు. కాని భారతదేశముపైగ జప్రతినిధికి విశేషాధికారములు లేవా? ముఖ్యసమస్యలన్నిటియందును తుదిమాట చెప్పవలసినవాడు ఎమెరీగారు కాదా? భారతదేశముయొక్క విదేశాంగ విధానమును, ఆర్థిక విధానమును నిర్ణయించువారు వీరిద్దరే కదా సైనికవిషయములలో అధికారము వీరిరువురికేకదా కలదు? ఒక దేశము తన్నుతాన పరిపాలించుకొనుచున్నదా లేదా అను విషయములు యీ ముఖ్య విషయములపైన నే గదా ఆధారపడియుండును?

పర్చిల్ వాగ్దానము

ఇండియా సహాయమంత్రి ఉపన్యాసములో చాలభాగము నిజమప్రస్యలకు సంబంధించి యుండలేదు. అప్పుడప్పుడు తాను తమవిధికి తప్పుచున్నట్లు ప్రభుత్వమువారు ప్రకటింపరారు. భారతదేశ సమస్య పట్ల కారమగుటకు నిజమైన ఆటంకములు దేశమునందలి విభేదము లనియు ఈ భేదములు తొలగించుటపై భారతీయులకు తోడ్పడుట తమ స్థిరసంకల్పమనియు ఎమెరీగారు చెప్పియుండిరి. "భారతీయులలో నన్నిమతములవారికి, అన్నిజాతులవారికి, అన్ని తరగతులవారికి ఒడంబడిక కుదుర్చుటకు ప్రభుత్వమువారు సర్వశక్తులా తోడ్పడెదరని చర్చిలుగారు స్వతముగా స్పష్టపరచిరి. ఆఫ్ ఇండియా వారికి (భారతదేశ మిత్రవృందము) వ్రాయుచుండిరి. ఇప్పుడు వెంటనే ఒడంబడిక కుదుర్చుటలో 'ఈస్థిర సంకల్పము' "ఈసర్వ శక్తుల తోడ్పడుట" యొక్కడికిపోయినవి.?

రుమేనియాలో ప్రతిష్టంభన

ముగ్గురు సేనానులు రాజీనామా నిచ్చుట

అంకారా, ఫిబ్రవరి 8:—

రుమేనియా సేనానులు జెకోబిస్, టపారమ సైనికచర్యల డైరెక్టరు పాలాంగెనూ గార్లు రాజీనామా నిచ్చిరనే సంగతి యిక్కడి రుమేనియా వర్గాలవారు స్థిరపరుచుచున్నారు. ఇక్కడనూ, ఇస్తాన్బులులోనుగల రుమేనియనులు యీ విషయమై ఆశ్చర్యము తెలుపుచున్నారు. రాజీనామాలు రుమేనియాలో ప్రతిష్టంభనను విదితం చేస్తున్నవని అభిప్రాయం తెలుపబడుచున్నది. ఈ రాజీనామాలకు కారణం వసంతకాలంలోగా జర్మనీ కోరిన 3 లక్షల సైన్యమును రుమేనియా ఆయత్తపరుచుటకు సాధ్యంకాదనియైనా యుండవలెను లేదా జర్మనులు యింకా ఎక్కువసంఖ్యను కోరియైనా యుండవలెనని ఎంచబడుచున్నది. పూర్వపరంలో ట్రాన్సిల్వియనులను సైన్యంలో చేర్చినందుకుకూడా నిరసనము తెలుపబడుచున్నది.

జావాపై జపాను సంరంభం

మిత్రమండలి సర్వసేనానిస్థావరము

డచ్ సేనలు ప్రస్తుత మొంటరిగానే పోరవలసియుండును

బటేవియా, ఫిబ్రవరి 8:—

డచ్ ఈస్టిండీసు దీవులలో ప్రధానమైనదగు జావాపై జపాను విమానదాడు లెక్కువగుచున్నవి. ఈ దీవిలో త్వరలో శత్రువు సేనను దింపునని ప్రముఖు లూహించుచున్నారు. దూరప్రాచ్య యుద్ధమును నిర్వహించుచున్న మిత్రమండలి సర్వసేనానియగు వేవెల్‌గారి కేంద్ర స్థానము జావాలోనే యున్నది.

సింగపూరుతోపాటు జావాను ఆక్రమించు యత్నము

బటేవియా, ఫిబ్రవరి 8:—

"దూరప్రాచ్యములో మిత్రమండలి ప్రతిఘటనమునకు కేంద్రమగు జావాదీవిని గూడ సింగపూరుతోపాటు ఏకకాలముననే పట్టుకొనుట జపాను సంకల్పమైనట్లు కనబడుచున్నది. ఆ దీవిలో పెద్దనౌకాశ్రయమగు పొరబయాపై మరల నేడు తీవ్రమగు విమానదాడి జరిగినది. జపానువారు నలుదెసలనుండి ఏ స్థలముపై విమానదాడులు గావింతురో ఆ స్థలమునకు సేనలనుపంపి ఆక్రమించుట గూడ వారి ఉద్దేశ్యమని ఇంతవరకు జరిగిన యుద్ధమునుబట్టి ఊహింపబడుచున్నది.

జావానుండి టిమారువరకు గల దీవులపై దృష్టి

పొరబయానుండి అరగంట నేపటిలో విమానములు బలిద్వీపమును చేరగలవు. కనుక పొరబయాతోపాటు బలిద్వీపము గూడ శత్రు విమాన సంరంభమునకు గురియైనది. బలిద్వీపమునకు టిమారు ద్వీపమునకు మధ్య కొలది దీవులుగలవు. కాబట్టి జావాటిమారులతో సహా, ఈ దీవులను గూడ జయించుటకు ప్రస్తుతము జపాను పూనుకొనియున్నది.

డచ్ ఈస్టిండీసు ముఖ్యపట్టణము బటేవియా జావాలోనే యున్నది. గాని ఇంతవరకు శత్రు వైమానికుల బాంబుల రుచి చూడలేదు. నేడు శత్రు విమానములు వచ్చి బటేవియాను చూచి పోయెను. రేపు వచ్చువచ్చును, బేయటకు బాంబులను తీసికొనివచ్చును.

జావాకు బలమైనరక్షణ

జావాకుబలమైన రక్షణయున్నది. కొన్నికోట్ల దీవి యెంత జెడల్పుగానున్నదో అంత మేరను వరుసగా సేనలు కోటలుగలవు కాబట్టి శత్రువు చాలా కష్టములపాలగును. రక్షణపన్నాహములను స్వయముగా తిలకించితిని. నాకు సంపూర్ణమైన సంతృప్తి కలిగినది. సైనికు లద్భుతపరాక్రమసంపన్నులు, చాలా ఉత్సాహము కనబరుచుచున్నారు. ఒక్క మనిషి మిసులువరకు ఒక్క తుపాకి మిసులువరకుగూడ యుద్ధము కొనసాగించుచుండవలెనేగాని వెనుకకు పోగూడదని తమ సత్తరువులు వచ్చినట్లు వారు చెప్పిరి. ఇప్పుడు జావాలోనున్న సైనికులు, జపాను ఆక్రమణములో నున్న డచ్‌దీవులనుండి వచ్చినవారు. వారి బంధువులు మిత్రులు అచ్చట జపానువారివల్ల అనుభవించుచున్న అగచాట్లకు తగిన ప్రతిక్రియ చేయవలెనను కసివారి మనస్సులలో నుండియున్నది. అంతే కాని బ్రతుకవలెనను ఆశ వారికిలేదు. హాలెండు దేశమును జర్మనీ పట్టుకొన్నతర్వాత దక్షిణాఫ్రికా నుండి ఒక డచ్ యువకుడు డచ్ ఈస్టిండీసుకు వచ్చెను. ఎవరి ప్రేరణయు లేక సొంత బర్తుతో వచ్చిన యితడు జపానువారితో యుద్ధముచేయుటకు సిద్ధముగా నున్నాడు డచ్ సైనికులందరు ఇటువంటి వీరులు.

పసిఫిక్ మహాసముద్రము మరల బ్రిటిషు నౌకాదళముయొక్క ఆధిపత్యము క్రిందకు వచ్చువరకును, బయటినుండి సహాయమువచ్చువరకును, డచ్‌వీరులు ఒంటరిగానే పోరవలసియుండును. వీరికి సహాయముగా ఎక్కువ విమానము లైనను ఉండవు. బ్రిటిషు నౌకాదళముయొక్క బలము తాత్కాలికముగా తగ్గినది గనుక బ్రిటిషు నౌకాదళ ప్రతిఘటన భయము లేకుండ డచ్ ఈస్టిండీసులో ఎచ్చట బట్టిన అచ్చట జపానువారు తమసేనలను దింపగలుగుదురు. ఈ కష్టముల నన్నిటిని సంతోషముతో భరించి తుదకు విజయము సాధించుటకు డచ్ ఈస్టిండీసు కృతనిశ్చయమై యున్నది."

పొరబయాకు నష్టము

పొరబయాపై ఆదివారం జరిగినదాడిలో 9 జపాను బాంబు విమానములు పాల్గొనెను. 35 మంది మరణించిరనియు 60 మంది గాయపడిరనియు, రేవుప్రదేశము నావలను నిర్మించు ప్రదేశము ముఖ్యముగా దాడికి పాత్రమయ్యెననియు డచ్‌వారియో తెలిపెను

మకాసార్ నగర రక్షణ

బోర్నియోకు సెలిబెసుకు మధ్యనున్న మకాసార్ సముద్రమును రక్షించుటకు కొలికిపూసవంటి పట్టణము మకాసారు. ఇది సెలిబెస్ దీవియొక్క పశ్చిమకోస్తాలో నున్నది. ఈమకాసార్ పట్టణ రక్షణ అద్భుతముగానున్నది. దీనిమీద చాలాసార్లు శత్రు విమానములు బాంబులు వేసెనుగాని అచ్చటి డచ్ సేనలు భయపడుటలేదు. మకాసారును, దక్షిణబోర్నియోలో బాంకర్ నూసీనును శత్రువశమునకెడల జావా తూర్పు భాగమునకు వచ్చుటకును, బలిటిమారులకు వచ్చుటకును, శత్రువుకు ఆటంకము కొలగిపోవును.

డచ్ ప్రకటన

డచ్ ప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

"పొరబయా నౌకాశ్రయమున కెక్కువ నష్టము కలుగలేదు.

బుడెంసుదగ్గర పెంగలెంగను జిల్లాలో కార్మికులపై శత్రువైమానికులు మరఫిరంగి గుండ్లు ప్రయోగించిరిగాని ప్రాణహాని ఎవ్వరును మరణించలేదు.

బంకాద్వీపములో ముంటోకుటో శత్రు బాంబులు పడెను. 6 గురికి దెబ్బలు తగిలెను. కొన్నిమంటలు బయలుదేరెను.

సుమత్రాలోపాలెంబాంగు విమానాశ్రయములోనున్న కొన్ని డచ్ విమానములు బాంబులవల్ల ధ్వంసమైనవి. వాటికి నష్టంలు కొనెను.

పెటెయిను స్పెయిను వెళ్లడంలేదు

పెటెయినుభార్య మాత్రం స్వంతపనిమీద వెళ్లుచున్నది

విచీ, ఫిబ్రవరి 8:—

మార్షలు పెటెయినుగారు స్పెయినుకు వెళ్లునట్లుగాని జనరలు ఫ్రాంకోగారిని మాటు సెంచినట్లుగాని ఉద్దేశింపబడుచున్నదని తాను తెలిసిన వర్గాలవారు విచీలో నేడు (ఆదివారం) తెలిపిరి.

పెటెయినుభార్య స్వంతపనిమీద స్పెయినుకు వెళ్లదలచియున్నట్లును ఆమె రేపు సాయంత్రం ప్రయాణం కానున్నట్లును తెలుస్తున్నది. ఆమెతోకూడా యం. జాక్వెస్ డుమోలిన్ డిలాబ్రైటేగారు సివిలు శాఖ ఉద్యోగి వెళ్లెదరు.





రంగూను నగరరక్షణ: ప్రభుత్వ స్థిరసంకల్పము

బర్మాగవర్నరు రేడియో ప్రసంగము

జపాను విమానదాడుల నిష్ఫలత్వము

చైనాసేనలు బర్మాలోని కింకను వచ్చుచున్నవి

రంగూను, ఫిబ్రవరి 9:—

బర్మాగవర్నరు నేడు రేడియో ఉపన్యాసములో ఇట్లు చెప్పిరి:—

కింపదంగులుకొని ఒకపోటినుండి ఇంకొక పోటినుండి విపరీతముగా వ్యాపించుచున్నవి. అందువల్ల ఒక్క విషయమును నేను నిస్సంశయముగా చెప్పదలంచినాను. రంగూనును ఏమైనాసరే రక్షించుటకు స్థిరసంకల్పులమై యున్నాము. సైన్యములనన్నా విమానములు మొదలైన యుద్ధసామగ్రియన్నా నిరంతరముగా ఇచటకు రంగూను రేవుద్వారా సప్లయి అగుచున్నవి. శత్రువు ఎక్కడ ఎదురుపడితే అక్కడ పోరాడగలము.

రంగూను నగరమును సైనికాధికారులు వశపరచుకొని రంగూనులో సైనికాధికారులే సర్వాధికారములను చలాయించెదరను వార్త అసత్యము. రంగూను సివిలుప్రభుత్వపు శాఖలన్నియు యథాపూర్వముగానే వ్యవహరించుచుండును.

ఈనగరమునుమీదకు శత్రువిమానాలువచ్చి బాంబులువేయుటకు ఎక్కువ అవకాశము కలదు గనుక, నగరములో వుండవలసిన అనావశ్యకమైన జనం భద్రమైన దూరప్రాంతములకు వెడలిపోవలెను.

కొన్ని గవర్నమెంటు డిపార్టుమెంటులును, వ్యాపారపుకంపెనీలున్నూ రంగూనుకు దూరంగావుండే యితరప్రాంతాలలో మకాము నేర్పరచుకొని వ్యవహరించుటకు వీలైనయెడల అట్టిప్రాంతాలకు పోవలసి యుండును. అవిధంగా అన్యప్రాంతాలకు కదలిపోవుటవల్ల యుద్ధసన్నాహములకెక్కువ సహాయకరముగా నుండగలదు.

రంగూనునగరమే ప్రభుత్వకార్యస్థానముగా నుండగలదు. జపానుసేనలను రంగూనులోదిగనిచ్చుట అసంభవము కాని, జపానువారు రంగూనుపై దాడివెడలుటకు ప్రయత్నమును సాగించినయెడల రంగూనులో ముఖ్యంగా నగరరక్షణకై యుండవలసిన సిబ్బందిదీనమునుకూడా రంగూనునుండి తొలగించివేయుట అనివార్యమైనయెడల, అట్టి పనికూడా చేయబడవచ్చును కాని, అట్టిపరిస్థితులు ఏర్పడవనియే నా నమ్మకము.

వావేలుసేనాని బర్మాకు మరల విచ్చేయుట

ఇటీవల వావేలుసేనాని తిరిగి రెండవమారు బర్మాకు వచ్చియుండెనని తెలియుచున్నది. అప్పుడతడు మోల్మీనువద్ద యుద్ధరంగమునకుకూడా వెళ్లెను. అచటి సైనికాధికారులతో మాట్లాడెను. అచటి సైనికబలము పంతృప్తికరముగానున్నదని చెప్పెను. వివిధ యుద్ధరంగములలోని సేనలను వేవెలుసేనాని స్వయముగా వెళ్లిచూచుటవల్ల తనసైన్యములకు మంచి యుత్సాహమును వేవెలుసేనాకలుగజేయుచుండును. సైనికాధికారులతో మాట్లాడేటప్పుడు జనరలువేవెలుగారు దూరప్రాచ్యయుద్ధపరిస్థితులవిషయములో తాను చాలా ధైర్యంగా వుంటున్నానని అతడు చెప్పెను.

గొప్ప శత్రువిమానదాడి

గత శుక్రవారం రాత్రి జపాను విమానాలు పెద్ద దండయాత్రను సాగించియుండెను. రాత్రులయందు యింత పెద్ద విమానదాడిని వారు యిటీవలలో ఎప్పుడును సాగించియుండలేదు. రాత్రి విమానదాడులలో ఇది 4 వ విమానదాడి. తెల్లవారుజామున 3 గం॥ మొదలుకొని 3 గం॥ కాలము జపానువారి బాంబు విమానాలు నిరంతరంగ మాలికలవలె వచ్చినవి పావుగంటకొక విమానతరంగముగా వచ్చెను. రంగూను నగరముమీదికే వచ్చెను. కాని రంగూను ఉత్తరభాగములోనున్న విమానాశ్రయముమీదనే బాంబులు వేయబడెను.

వృథా ప్రయత్నం

బర్మాలోని మిత్రమండలివారి విమానబలమును ధ్వంసముచేయుటకు జపానువారు యత్నించుచున్నారు. అపని చేసినచేతప్ప సాధ్యపడునదిని దాటుటకు యత్నింపజాలరు. ఎందుకల్లనగా ఆప్రదేశంలో జపానుసేనలు దాటుటకు యత్నిస్తే మిత్రమండలి విమానాలు సులభంగా వచ్చి శత్రువును నాశనము చేయగలవు. కనుక తమ జపానుసేనలు నిరపాయంగా ముందుకుసాగిపోగలపద్ధతిన్నీ రంగూనుపై నిరంతరముగా బాంబులువేసి రంగూనునగరం రక్షణలేని దుర్బలనగరంగా చేయవలెననిన్నీ జపానువారు ఆలోచించుచున్నారు.

ఒక విమానాశ్రయముమీద జపానువారు వేసిన బాంబులనుబట్టిచూస్తే యీ బ్రిటిషు విమానాశ్రయములను ధ్వంసం చేయవలెనే టటువంటి వారిప్రయత్నము వృథాప్రయత్నమని బుజువగుచున్నది.

బర్మాను రక్షించుటకు బ్రిటిషుసేనలే కాకుండా, ఆస్ట్రేలియనులు, అమెరికనులు, కెనడా సైనికులుకూడా విమాన యుద్ధములలో పాల్గొని బర్మాను రక్షించుచున్నారు.

గత రాత్రి రంగూనుపై విమానదాడి

రంగూను, ఫిబ్రవరి 8:—

గత రాత్రి (శనివారము రాత్రి) రంగూనకు ఉత్తరంగా ఉన్న విమానాశ్రయముమీదకు జపాను విమానములు దాడి వెడలెను. ఇది వరుసగా 5 వ రాత్రి విమానదాడి. గత విమాన దాడుల కంటె ఇది చాలా చిన్న విమానదాడి. మొదటి విమానదాడిలో 12 బాంబులు మాత్రమే వేయబడెను. బ్రిటిషు విమానాలు చాలా చురుకుగా పనిచేసెను.

గత రాత్రి జరిగిన విమానదాడిలో సొత్తు నష్టము అత్యల్పము. ఫిబ్రవరి 7 తేదీని సాయంకాలము బ్రిటిషు విమానాలు చాలా ముందుకు పోయి జపానువారి యుద్ధసామగ్రికి చాలా నష్టము కలుగజేసెను.

బర్మాకు చైనాసేనలు ఇంకను వచ్చుచున్నవి

రంగూను, ఫిబ్రవరి 8:—

జనరలు హట్టన్‌గారు రిట్లు చెప్పిరి —

గత రెండుమాసముల నుండియు చైనాలండి బర్మాకు చైనాసేనలు వచ్చుచునే యున్నవి. మున్ముందింకను రాగలవు. అవి తోవలో ఉన్నవి. ఈ చైనాసేనలు తమ నీవాధిపతుల ఉత్తరువుల ననుసరించియే పోరాడుచుండును.

పూర్వపరగణాల దక్షిణభాగములో యీ చైనాసేనలు చేరియున్నవి. ఇటీవల జనరలు వట్టనుగారు వెళ్లిచూచి వచ్చిరి. ఈ చైనాసేనల సామర్థ్యం చాలా కొనియాడదగినది. కియాంగుసీప్రదేశపు తమసేనలలో ప్రశస్తమైనవానిని పంపించుచున్నారు. బ్రిటిషువారితో చైనాప్రభుత్వం చాలా నిష్పక్షపాతంగా సహకారము చేయుచున్నది.

గత కొలదిదినములకంటె యిప్పుడు మనం ఎక్కువ కట్టుదిట్టముగా నున్నాము. చైనాసేనలు, మోల్మీనులలో, బ్రిటిషుసేనలు ఇరువరలో చాలా దుర్బలావస్థలో వుండెను. మనసేనలు వెనుకకు పారిపోవలసిన స్థితిలో వుండెను. మోల్మీనునది పడమటితీరమందంతటను మన బ్రిటిషుసేనలే యున్నవి. ఇదివరకు కంటె అక్కడ మనసేనలు చాలాబలంగా ఉన్నవి. కనుక ఇవి వెనుకకు మరలిపోజాలవు.

జపానువారు మలయాలో చేసినట్లుగా మర్టబాను వద్ద కొలది జపానుసేనలను బ్రిటిషు సేన లున్న మకామునకు వెనుకవైపుగా నదిని దాటించి దింపవచ్చును. మలయాలో జపానువారి తంత్రములను బాగా పరిశీలించినాను. మర్టబాను వద్ద అడవులులేవు. అది మైదానప్రదేశము కనుక జపానుసేనలు అచటదిగినయెడల మలయాలో అడవులలో దిగినట్లుగా దిగలేవు.

ఎయిర్-అమెరికా సంబంధములు

చక్కబరుచుటకు డీవలరావద్దకు అమెరికను రాయబారము

న్యూయార్కు, ఫిబ్రవరి 9:—

అమెరికాకును ఎయిరుకును సంబంధములను చక్కబరుచుటకుగాను డీవలరావుగారిని దర్శింపగల ప్రఖ్యాత ఐరిష్ అమెరికను సంఘపు ప్రెసిడెంటు రూజవెల్టు యేర్పరుపచ్చునని పత్రికలలో 'కాలములు' వ్రాయు ప్రఖ్యాతపుటమల బ్రాడ్‌కాస్టువలన తెలియుచున్నది. ఈకమిటీకి ఫిలిప్పైనుదీవులు మాజీగవర్నరు ఫ్రాంక్‌మర్ఫీగారు నాయకుడుగా నుండును.

* * *

కార్డెల్‌హాల్లు రష్యారాయబారిగా నియమింపబడునా?

న్యూయార్కు, ఫిబ్రవరి 9:—

రష్యాలో గొప్ప రాజకీయవేత్త యగు లిట్వినాఫ్‌గారిని రష్యావారు అమెరికాకు రాయబారిగా పంపులచేత తమదేశములో ప్రముఖుడగు కార్డెల్‌హాల్లుగారిని రష్యాకు పంపవిషయము ఆలోచనలో నున్నదని తెలియుచున్నది.

అతిపాహవాసపు పటాలము

అతిపాహవాసులతో గూడిన సైనికపటాలము లేర్పరుచుటకు 'వైల్డుబిల్లు' అని అమెరికాలో ప్రఖ్యాతివహించిన విలియము డానవనుగారిని నియమించెదరని కొందరనుచున్నారు. ఈదళములు బ్రిటిషుదళముల మాదిరివిగా నుండును.

రష్యనులతీవ్రపోరాటం

లెనిన్‌గ్రాడు నగరపరిరక్షణ

జెవ్‌వద్ద జర్మనులు చాలాచోట్ల ఓడింపబడిరి

మాస్కో, ఫిబ్రవరి 8:—

లెనిన్‌గ్రాడు రంగమువద్దనున్న జర్మను సేనమీదకు రష్యనుసేనలు తీవ్రంగా నడెత్తుచున్నవి. జెవ్‌వద్దకూడా రష్యనులు తీవ్రంగా పోరాడుచున్నారు. ప్రత్యేకమైన రష్యనుటాంకులు యీ పోరాటములో ప్రయోగింపబడుచున్నవి. ఉత్తరమున లెనిన్‌గ్రాడు నగరముచుట్టును రష్యనుసేనలు చేరియున్నవి. నగర రక్షణార్థము పోరాడే రష్యనుసేనలకు తోడ్పాటుగా చేరియున్నవి

జెవ్‌వద్ద రష్యనులు చాలా ప్రదేశములనుండి జర్మనులనుతరిమివేయగల్గిరి రష్యనుల నెదిరించుటకు జర్మనులు కొత్తసేనలను తీసికొనివచ్చినట్లు తెలియుచున్నది.

200 జర్మనులు ఒకచోట చంపబడిరి. జర్మనులు కొత్తసేనలను తీసికొని వచ్చినను వెనుకకు పారిపోవలసినవారగుచున్నారు. వెనుకకు పారిపోవుచున్న జర్మనుసేనలపై బాంబులను వేయుటవల్ల 100 జర్మనులారీలు ధ్వంసముచేయబడెను

కాలినిన్‌యుద్ధరంగములో జర్మనుసైన్యశ్రేణులను రష్యనుసేనలు స్మాలెంస్కుకు యీశాన్యంగా ఛేదించినవి. జర్మనులతాలూకు మరఫిరంగులను పెక్కింటిని పట్టుకొని, జర్మనుసేనల బారకీలులను అరింటిని ధ్వంసం చేసెను.

జర్మనువిమాననష్టం

ఫిబ్రవరి 7 తేదీని 17 జర్మను విమానాలు ధ్వంసముచేయబడెను. రష్యనులకు 12 విమానాలునష్టమైనవి. కాలమానం సరిగాలేదు. మంచుగడ్డలు విపరీతంగా కురియుచునే యున్నవి. రష్యనులు చాలా బాగామందుకు పోవుచునే యున్నారు. చాలా పల్లెలు గ్రామాలు జర్మనుల వశమందున్నవి. రష్యనులు ఆక్రమించుకొనిరి.

జర్మనుల నష్టము అపారంగా ఉన్నది. గత 15రోజులనుండియు కాలినిను రంగములోపోరాటము జరుగుచున్నది.

వెలికిలూకీ-జెవుమధ్యనున్న కీలకయిల్వేలైనుచాలా భాగం రష్యనుల వశమైనవి.

ఏదో ఒక ముఖ్యమైన ప్రదేశంకొరకై తీవ్రపోరాటం జరుగుచున్నది 328 కి॥మీ॥ జర్మనుకొబ్బలమునీన గత ఆదివారంనాడు తగిలివేయబడెను.

ఒక్కరోజున 8 పల్లెలను రష్యనులు ఆక్రమించిరి.

లెనిన్గ్రాడురంగం - రష్యన్ విజయం

లండను, ఫిబ్రవరి 9:—

లెనిన్‌గ్రాడు రంగంలో రష్యనులు అశ్విక, జర్మను సేనను భేదించెను. జర్మనులు ఇంతవరకు కోల్పోయిన ఫిరంగుల సంఖ్య చాలాహెచ్చు. జర్మనీని మరల సమకూర్చుకొనుట కష్టమని రష్యను సైనిక పత్రిక యగు రెడ్‌స్టార్ వ్రాసెను

మాస్కో-వార్తా కాలవ మీద రష్యనుల పడవలు నడచుచున్నవి.

సిరియా లెబనాన్‌కు బ్రిటిష రాయబార ప్రతినిధి

లండన్, ఫిబ్రవరి 8:

సిరియా లెబనాసులందు బ్రిటిషు ప్రభుత్వరాయబార ప్రతినిధిగా మేజరు జనరలు సర్ ఎడ్వర్డు లూయిస్పియర్సుగారిని రాజుగారు నియమించిరి

ఇంగ్లాండులో సబ్బు రేషనింగు

లండన్, ఫిబ్రవరి 8:

ఇంగ్లాండులో సబ్బుల రేషనింగు రేపటినుండి అమలులో వచ్చును. శిరోజాలను పరిశుభ్రపరచే తైలాలకు పదార్థాలకు కూడ సబ్బులకు మాత్రం మినహాయింపు కలదు.

పంజాబు వ్యాపారస్థుల సత్యాగ్రహం

214 మంది లాహోరులో అరెస్టు చేయబడుట

అరెస్టయిన మొత్తం సంఖ్య 487

లాహోరు, ఫిబ్రవరి 8:—

అమృతసరంపన్ను నిరసిస్తూ జరుగుచున్న సత్యాగ్రహంలో నేటి మధ్యాహ్నం 118 మంది వ్యాపారస్థులు అరెస్టు అయిరి. మరి 15 మంది లాహోరుకు సమీపప్రాంతమగు కృష్ణనగరులో అరెస్టు అయిరి. లాహోరు అరెస్టుల మొత్తం యిప్పటికి 214.

పంజాబులో పలుపట్టణాలలో మొత్తం మీద 487 వ్యాపారస్థులు అరెస్టు గావింపబడినారని పంజాబు వ్యాపారమండలికి అందినట్లు తెలుపుచున్నది. (ఆ. ప్రె.)

మదరాసుకి భయం లేదు

సంరక్షణపు ఏర్పాటులు చేయబడుచున్నవి

రుదరుఫర్డ్‌గారి అభయము

మదరాసు, ఫిబ్రవరి 9:—

అంబికరై లక్ష్మీతిమేటరు నందు పైదాపేటు యుద్ధసంఘం యాజమాన్యమున జరిగినసభలో అధ్యాక్షత వహించిన టి. జి. రుదరుఫర్డ్‌గారు యుద్ధగతి గూర్చి విపులంగా తెల్పుచు చివరకు మిత్రమండలివారు జయిచెదరనుటకు ఎట్టి సందేహం లేదనిరి.

మదరాసులో అనవసరమగు భయము గలదు. రంగూను నుండి వచ్చినవారి కబురులు మదరాసువాసుల ధైర్యం చెడగొట్టుచున్నది అధికారులు ఎంత ఎక్కువ ప్రమాదానికైనా తగు యేర్పాటులు చేయుచున్నప్పటికి మదరాసునకు నిజంగా పెద్ద హానికలిగే సూచన ఏమిలేదని రుదరుఫర్డ్‌గారు తెలిపి, దొంగతనంగా ఏదైనా శత్రువొక హిందూమహాసముద్రమునందు కాని, బంగాళాఖాతమునందుగాని యున్నప్పటికి అది మదరాసు చేరుటకు 10 గంటలు ముందుగానే మన గూఢచారులు తెలుసుకోగలరు. కాని ఆ శత్రువు విమానాలుంటే, అవి 20 నిమిషాలలో లేక అర్ధగంటలో 150 లేక 200 మైళ్లు రాగలదు. రంగూనుతలి మధ్యనులో గూడ ఎన్నడేనా జరుగుతే, యితరచోట్లనున్న విమానదళం తప్పక యిచటికి వీలయినంత త్వరలో రప్పింపబడగలదు. అని రుదరుఫర్డ్ ఆడ్వైజరుగారు చెప్పిరి.

వి భాష్యం అయ్యంగారు, కె. బాలసుబ్రహ్మణ్యం, మరికొందరు యుద్ధానికి ప్రజలసహాయంకోరుచు ఉపన్యసించిరి.

ధర్మాదాయముల బోర్డు కమిషనరు పర్యటనం

శ్రీపురాణపండా కామేశ్వరరావుగారు, హిందూ ధర్మాదాయములబోర్డు సభ్యులు, 9 వ తేదీ రాత్రి మదరాసు విడచి, కుడిచుపరితి సంచారం చేయుదురు. 10 చాగలమర్రి, ఆళ్లగడ్డ, ఆహోబిలం, 11-నంద్యాల, మహానంది, 12 బండిఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు, పెద్దచెరువు 13 14-15 తేదీ శ్రీశైలం, 16 కర్నూలు, గోరంట్ల, 17-నన్నూరు, ఒరవకల్లు, కాల్వ, (కర్నూలు) 18-రోడు మూరు, గూడూరు, పోలకల్లు, పత్తికొండ, తుగ్గలి, పెదవలి, మద్దికెర; 19-రోను, పైపలిచేర్ల; 20-నిద్దలూరు, మోక్షగుండం, పిట్టకాయలపల్లి, పేపయ్యపల్లి, రాచిపాడు, వార్వ, యర్రగొలం, కంభం; 21-మార్కాపురం, దుప్పాడు, విశ్వనాథపురం, రాజుపాలెం, త్రిపురాంతకం; 22-వరదరాజులపేట, కోటప్పకొండ, 23-మదరాసు చేరుట.

ఒక హెచ్చరిక

పల్లావరంలో శియంగు సైనికులు ఎక్కువ సైనికులకు 12 వ తేదీ రాత్రి 6-30 గంటలనుండి 10 గంటల వరకు తెల్లకిస్తున్నట్లు వీధులు వెళ్లకుండునట్లు ప్రజలు ఆ సమయంలో ఇళ్లకొని భద్రపరచవలసిరాగలదు.

కెప్టను శ్రీనివాసమూర్తిగారికి పీడ్కోలువిందు

మదరాసు, ఫిబ్రవరి 9:-

ప్రభుత్వ దేశీయ వైద్య పాఠశాల ప్రిన్సిపాలను కెప్టను జి. శ్రీనివాస మూర్తిగారు సింగపురు వైదొలగుచున్నందున, వారికి ఉపాధ్యాయులును, విద్యార్థులును పీడ్కోలు విందొసగిరి. ప్రాత విద్యార్థులుగూడ సంతోషపు విందునకు వచ్చియుండిరి.

జె. ఎస్. రాజరత్నంగారు అందరికి తరపున శ్రీనివాసమూర్తిగారికి పీడ్కోలు పత్రము నొసంగుచు, వీరికి జాతీయ వైద్య నందు మతిప్రచారమును కుండునంతగా కలదనియు, 17 సం॥ ల నుండి పాఠశాల అధ్యక్షులుగ నుండినియు, "శ్వేతాంబరధారి"వలె నుండెనని తెలిపిరి. సన్మానపత్రములు అన్నిభాషలలో నొసంగబడెను.

శ్రీనివాసమూర్తిగారు ప్రత్యుత్తర మొసగుచు, తమకు పొగడలు రాజాగారికి కలపటయంగూర్చియు, యీ పాఠశాల స్థాపింపబడుటగూర్చియు, ఉద్యోగకీర్తి తమకు కలిగిన కష్టసుఖములగూర్చియు తెలిపి, యీ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు మంచి సామరస్యం కలిగియుండుట సంతోషదాయకమనియు తెలిపిరి. పాఠశాలకు చెందియున్న పుత్రి పేదవారికి చాల సహాయకారిగనున్నదనియు చెప్పి, యింకను పతించిన విద్యార్థులు, ఏ వైద్యం చదివినా భారతీయులమనమాట మరచిపోరాదనియు, దేశీయ వైద్యవిధానము దేశంలో అన్నిమూలలకు కొంపోయి దాని ప్రాశస్త్యమును చాటవలెననియు, విద్యార్థులను కోరిరి.

డిటెన్యూల విచారణ

మూడోవంతు జబాబులు వంపిరి

మదరాసు, ఫిబ్రవరి 9— :

న్యాయమూర్తి బర్నుగారి విచారణ త్వరలో ముగియవున్నదని తెలియుచున్నది మదరాసు ప్రభుత్వంవారు నిర్బంధించిన రాజకీయ ఖైదీలందరిలో మూడోవంతు సుమారు 50 మంది, తమ ప్రతివాదమును బర్నుగారికి పంపిరి. తక్కినవారు పంపలేదు అయినా అందరిని గూర్చి వారు విచారించుచున్నారు. ప్రతివాదము పంపుటకు నేడే ఆఖరుది. ఇంకోవారంలోగా బర్నుగారి నివేదిక ప్రభుత్వంవారికి అందజేయబడగలదు.

రైలుక్రింద మరణం

ఇరువురు యువకులు సినీమా చూడివస్తూ చనిపోయిరి

మదరాసు, ఫిబ్రవరి 9 —

ఇరువురుయువకులు శనివారంరాత్రి చెటుపటు లయోలాకాలేజిమధ్య రైల్వేమార్గంపై పడియుండుట లయోలాకాలేజి విద్యార్థులు ఆ దారిని పోతూచూచిరి. అందొకడు చనిపోయెను. వేరొకడు పోలీసువారు ఆస్పత్రికి తీసుకొనిపోవుచుండగ చనిపోయెనని వారు రాజు 22, రామకృష్ణ 16 సంవత్సరములవారు.

శవపరీక్షయందు రాజు తల్లి సాక్ష్యం చెప్పుచు, తన భావగారి కొడుకు రామకృష్ణుడు ఆ సాయంకాలం చూళయినుండి సంగం థియేటరు సినీమా చూచుటకై వెళ్లెనని, ఆ సమయంలో తన యింటికి వచ్చి, తన కొడుకు సినీమాకు తీసుకపోయెననియు, తిరిగి వచ్చునపుడు రైలైను దాటుచు రైలుక్రింద పడి చనిపోయియుండు రని యామె చెప్పెను.

డా॥ పట్టాభిగారి విశాఖపట్నం ప్రయాణం

గుడివాడ, ఫిబ్రవరి 8:—

నిన్న ఉదయము శ్రీపట్టాభి సీతారామయ్య పంతులుగారు కాకినాడకు బందరునుండి బయలుదేరిపోయిరి అక్కడనుండి 10 తేదీ నాటికి విశాఖపట్నము ఆంధ్ర స్త్రీ కాంగ్రెసుపక్షం కమిటీమీటింగు జరుగుచున్నదట. మీటింగైపోయిన తర్వాత అఖిల భారతీయ కారకసంఘముయొక్క ఆంధ్రశాఖకు తనిఖీచేయుచూ బందరుకు 14 తేదీ సాయంత్రము చేరుదురని తెలియుచున్నది (స్వ. వి.)

సిటీ సివిల్‌కోర్టు:

శ్రీ కె. ఆదిశేషారెడ్డిగారి పిటిషను

గవర్నమెంటు ప్లీడరు తొలిఆక్షేపణ

12 వ తేదీకి వాయిదా

ప్రిన్సిపల్ జడ్జి గౌ॥ జె. ఎ. సింటోగారు

చెన్నపురి, ఫిబ్రవరి 9:—

నెల్లూరువాస్తవ్యులగు శ్రీ కె. ఆదిశేషారెడ్డిగారు దాఖలుచేసిన పిటిషను సిటీసివిల్‌కోర్టు ప్రిన్సిపల్‌జడ్జి గౌ॥ జె. ఎ. సింటోగారి ఎదుట నేడు విచారణకు వచ్చెను. నెల్లూరులో హిందువులు పండుగలరోజున ఊరేగింపులు తీసుకొని పోవచ్చునని లోగడ కోర్టువారిచ్చిన డిక్రీని అమలుసరచుటకుగాను అప్పటి నెల్లూరు కలెక్టరుగనున్న కె. కరంతుల్లా వి. సి. ఎస్. గారిని అరెస్టుచేసి సివిల్‌జైలులో నిర్బంధించవలసినదని శ్రీ కె. ఆదిశేషారెడ్డిగారు నెల్లూరుకోర్టులో దావాలు చేసిన పిటిషను సిటీ సివిల్‌కోర్టువారు సస్పెండుచేయబడెను.

గవర్నమెంటు ప్లీడరు ప్రభుత్వపక్షమున వాదించుచూ, ఉద్యోగరీత్యా నెల్లూరులో ఉండియుండిన కలెక్టరు కరంతుల్లాగారిని నెల్లూరు ముస్లింల ప్రతినిధిగ ఎంచుట ఎట్లనియు ఇంతకు ఇప్పుడాయన మంగుళూరు కలెక్టరుగ ట్రాన్సుఫరు చేయబడియుండిరి గావున సదరు పిటిషను నిలువదని తొలిఆక్షేపణను తెలిపిరి.

గవర్నమెంటు ప్లీడరు తెలిపిన ఆక్షేపణను పరిశీలించుకొనియు, పిటిషనులోని విషయముల ఎంక్వైరీ సందర్భమును అలోచించుటకుగాను ఫిబ్రవరి 12 వ తేదీకి జడ్జి పిటిషను విచారణను వాయిదా వేసిరి.

శ్రీ కామరాజు కృష్ణమూర్తి పిటిషనరు తరపున గవర్నమెంటు ప్లీడరు క్రాస్ తరపున వాదించిరి.

భారతదేశమునకు స్వాతంత్ర్యము

యుద్ధము ముగిసినవెంటనే యొసంగెదమని గారంటీ చేయవలెను

బ్రిటిష్ ప్రభుత్వమునకు సర్ స్టాఫర్డ్ క్రిప్సు హెచ్చరిక

అమెరికి పదచ్యుతి కలుగునా?

లండను, ఫిబ్రవరి 8:—

యుద్ధము ముగిసిన వెంటనే స్వాతంత్ర్యమొసంగెదమని మనము భారతదేశమునకు సంపూర్ణముగ గారంటీ యొసంగవలెనని నేడు బ్రిస్టలులో ఉపన్యాసము గావించిన తరువాత ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగుచు నిదివరకు మాస్కోలో బ్రిటిషు రాయబారిగా నుండిన సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు చెప్పిరి.



అమెరికి పదచ్యుతి?

బ్రిస్టలులో తెలపెనుక గొప్ప రాజకీయకల్లోలము

బ్రిస్టలులో గావించియుండిన ఈ ప్రకటనను వివరించుచు నేటిరాత్రి (ఆదివారము) సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు రూటరు విలేఖరికి ఈ క్రిందివిధముగా చెప్పెను:-

1926 సం॥ లో బాల్ఫర్ ప్రభు వుపయోగించిన మాటల నుపయోగించి, భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి యొసంగెదమను వాగ్దానము మనము సుస్పష్టముగా గావింపవలెను. అనగా యిష్టము వచ్చినచో సామ్రాజ్యము లో నుండు హక్కు, ఇష్టములేనిచో సామ్రాజ్యమునుండి వేరైపోవు హక్కు అధినివేశములకుండవలెను అధినివేశములు స్వతంత్రము గా నుండు హక్కుండవలెనన్నమాట. ఇట్టి హక్కు యుద్ధానంతరము భారతదేశమున కుండునని మనము వాగ్దానముచేయుచో, యీ ప్రాతిపదికపై ప్రస్తుత కష్టములన్నియు తొలగిపోగలవు యుద్ధసమయమున, యుద్ధప్రయత్నమునందు తోడ్పడుటకు భారతదేశము సిద్ధముగానుండుటకు కెట్టి సందేహము లేదు. కాని, స్పష్టముగా, నిశ్చితమైన వాక్యములలో మనము వాగ్దానము చేసినప్పుడే, యుద్ధసమయమున నిట్టితో డ్పాటునకు లభింపగలదని నేను నమ్ముచున్నాను."

లండను, ఫిబ్రవరి 9:—

తెరవెనుక భారతదేశ విషయము జాతీయ రాజకీయ కలవరము జరుగుచున్నది, అని నేను రేనాల్డ్సు న్యూస్‌పత్రిక వ్రాయుచున్నది.

"ఇండియా మంత్రి ఎల్. ఎస్. ఎమెరీగారు ఉద్యోగమునుండి వెళ్లిపోవునంటు నిశ్చయమనియే చెప్పవచ్చును. స్థితిగతులు లేబర్ పార్టీ సభ్యులకు అదుర్దా కలిగించుచున్నవి, ఇందువిషయమై వారు గట్టి పట్టుపట్టవలసి వచ్చును." అని పత్రిక వ్రాయుచున్నది.

టేడ్‌యూనియన్ కాంగ్రెసు

(4 వ పేజి తరువాయి)

సమ్మెలు - ప్రభుత్వవైఖరి

"తమ ఫాక్టరీలో కార్మికులు సమ్మెకట్టదలచినట్లు అనుమానించగా వుందని ఆఫ్యాక్టరీ యజమానులు అధికారులకు తెలియజేసిన వెంటనే కార్మిక నాయకులు ఆ ఫాక్టరీ పరిసరములకు కూడా వెళ్లగూడదని అధికారులు ఉత్తరవులను చేస్తూవుంటారు ఏపట్టణంలోనే కార్మికులు సమ్మెకట్టిన యెడల దాని నడచివేయుటకు ప్రభుత్వంవారు తమ సర్వశక్తులను వుపయోగపరుస్తారు. సమ్మెకట్టు తొలిగిపోయేవరకు న్యాయస్థానాలనుకూడా మూసివేస్తారు. ప్రభుత్వంవారి పరిపాలనకిందవున్న వైల్వేల వారిదరు సైనికాధికారుల ఆజ్ఞలను సైనికులయొంత విధేయతతో నెరవేరుస్తారో, అంతవిధేయతతో దొంగతనంవారి ఆజ్ఞలను నెరవేరుస్తూవుంటారు." అని హెచ్ ఎస్ లెయిన్సుఫర్డ్‌గారు వెనుకవ్రాశారు.

"వారంరోజులు ముందుగా అనుమతిని పొందితేగాని సభలు పూరేగింపులు మొదలైనవాటిని జరుపడానికి వీలుండదు. అధికారుల అనుమతిలేకుండా ఎంత అవసరం వచ్చినా కార్మిక సంఘాలవారికి ప్రచారం చెయ్యడానికి కూడా వీలులేకుండావుంది.

డిటెన్యూలు

చాలా మందిని విచారణ లేకుండానే జయిళ్ళలో పెట్టారు. వీరు నేరములు చేసినట్లు దొరతనంవారికి ఆధారాలున్న యెడల వీరిమీద న్యాయస్థానాలలో వారెందుకు కేసులు చెయ్యగూడదు. వీరి నీలాగు విచారణ లేకుండా జయిళ్ళలో వుంచడమునకు వీరి అభిప్రాయాలకు దొరతనంవారు ప్రతికూలంగావుండడం తప్ప మరే కారణముకనపడదు. కార్మికుల పక్షలో మాట్లాడినందుకు శిక్షించబడిన వారు, రాజకీయఖైదీలు, డిటెనసులు మొదలైనవారి నందరినికూడా వెంటనే విడుదల చెయ్యవలెను.

కార్మిక పక్షంవారికి శాసన సభలలో స్థానాల సంఖ్య చాలా తొడ్డిగావుంది గనక కార్మికసంఘాలు మరివక రాజకీయపక్షంతో చేరితేగాని శాసనసభలలో కార్మికుల ప్రతినిధులసంఖ్య హెచ్చుగావుండదు. ఎన్నికల నిమిత్తం కాంగ్రెసు సంఘాలవారు యితర రాజకీయపక్షాలతో చేరవలెనుకాని కార్మిక సంఘాలు యే రాజకీయపక్షానికి యెల్లప్పుడు కూడా అనుబంధాలుగా వుండగూడదు

ఇండియనులు పరిశ్రమశాలల్లో పనిచేస్తున్న కార్మికుల సంఘాలను యేర్పరుచుట ప్రారంభమై యిప్పటికి యిరవయ్యేళ్లయినప్పటికి వీటిసంఖ్య మిక్కిలి తక్కువగానేవుంది. పెద్దపరిశ్రమలవిషయంలో శేషనలు లేబర్ ఫెడరేషనులను యేర్పరచవలెను. (ఆ. ప్రె.)

మదరాసు హైకోర్టు:

ప్రివీకౌన్సిలు అప్పీలుకు నిరాకరణ

పిఠాపురం మహారాజావారి పిటిషను కొట్టివేసిరి

(ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ వార్దుపత్తు, న్యా॥ పితంజలిశాస్త్రి)

చెన్నపురి, ఫిబ్రవరి 9:—

పైన తెలిపిన వ్యాజ్యమూర్తు లోగడ పిఠాపురం మహారాజా రి ఇన్‌కంటాక్సు రిఫరెన్సులో ఇచ్చిన తీర్పు పై మహారాజా గారు ప్రివీకౌన్సిలుకు అప్పీలు చేయుటకు అనుమతి నివ్వవలెనని దాఖలు చేసిన పిటిషనును న్యాయమూర్తులు నేడు కొట్టివేసిరి.

పిఠాపురం మహారాజాగారు తమ వలపరు కుమార్తెల పేరిట రద్దుచేసుకొను అధికారమును తాముంచుకొని కొన్ని ఆస్తులను వ్రాసియిచ్చిరి. 1939 సం॥ సం॥ ఏప్రిల్ మొదటి తేదీనుండి అమలులోనికివచ్చిన ఇండియన్ ఇన్‌కంటాక్సు చట్టం 16 (1) సెక్షను ననుసరించి ఇన్‌కంటాక్సు ఆఫీసరు సదరు ఆస్తులపై వచ్చిన ఆదాయమును మహారాజావారి ఆదాయముగ పరిగణించి 1939-40 సం॥లో ఇన్‌కంటాక్సును విధించెను. 1938-39 సం॥లో వచ్చినఆదాయముపై పన్ను వసూలుచేయబడెననియు అప్పటికి సదరుచట్టం అమలులోనికి రాలేదనియు, అందువల్ల తమనుండి అక్రమముగ పన్ను వసూలు చేయబడెననియు సదరు సెక్షను గత సాలుకు వర్తింపచేయలేదనియు మహారాజావారితరపు వాదము. ఈ విషయము లోగడ న్యాయమూర్తుల విచారణకు వచ్చినపుడు ఇన్‌కంటాక్సు అధికారులకు అనుకూలముగ న్యాయమూర్తులు తీర్పునిచ్చుచు ఇన్‌కంటాక్సు 1939, 40 అస్సెస్‌మెంటు సాలుకు వసూలు చేయబడెననియు, రద్దు చేయు అధికారములో వ్రాయబడిన ఆస్తుల ఆదాయము తండ్రి ఆస్తిగనే ఎంచవచ్చు ననియు సదరు చట్టము తెలుపుచున్నదనిరి.

దానిపై ప్రివీకౌన్సిలుకు అప్పీలుచేయుటకు అనుమతించవలసినదిగ మహారాజావారు దాఖలుచేసిన పిటిష

మదరాసు మార్కెటు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, ఫిబ్రవరి 9:—

జపాను పట్టువలె కనబడునూలు

	(5 పౌనుల కట్ట) రు. అ. పై
64/2 నిప్పాన్ చలవరకం	11-4-0
64/2 కనుగ చలవరకం	13-0-0
64/2 నిప్పాన్ చలవరకం	18-4-0
జపాను రయాన్ నూలు (కిలో)	
(10 పౌనుల కట్ట)	150 (ఏ)
ఫ్లూ 24-0-0 (150 నెం. 1)	తోతి 24-0-0

జపాను రెయాన్ నూలు (పెలుల్సు)

(10 పౌనుల కట్ట) 2/150 స్టార్ ఎలి ఫులు	27-0-
హాట్ ఎలి ఫులు	27-0-0
బోయో 27-0-	2/120 కెనుతి 36/-
స్టార్ ఎలి ఫులు	34/
మధురమిల్లు నూలు 20 నెం. (10	
పౌనులకట్ట) బూడిదరంగు	8-4-
నెం. (5 పౌనుల కట్ట) బూడిదరంగు	6-0-
నెం (5 పౌనులు) బూడిదరంగు	8-7-
80 నెం (5 పౌనులు)	10-4-0

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

20½ నంబోడియా (10 పౌ॥ కట్ట)	8-1-
40 నెం రంగవిలాస్ (10 పౌ)	11-9-0
40 నెం కామధేను (10 పౌ)	11-9-0
60 నెం పయనీరు (5 పౌ)	8-7-0
,, కోతారి ,, (1 వ రకం)	8-4-0
,, ధనలక్ష్మి ,,	8-0-6
,, కొచ్చిను ,,	8-2-0
,, ఇతరరకాలు ,,	7-14-0నుండి 8-2-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	10-8-0
,, ఇతరరకాలు ,,	10-0-0
100 నెం పయనీరు ,,	14-0-0
,, ఇతరరకాలు ,,	13-0-0
8 నెం (10 పౌ)	9-8-0
80 నెం ,,	9-13-0
32 నెం ,,	10-0-0
,, వసంత ,,	

ఇత్తడి రాగిరేకుల ధరలు

మదరాసు, ఫిబ్రవరి 9:—

ఎల్లో షీటులీట్స్ ఇ. సి. సి. 20 × 40	
,, ,, (బారువు)	410-0-0
రాగిరేకులు 20 × 40 (బారువు)	450-0-0

పదునుచేసినతోళ్లు చర్మములు

(వెలలు పౌను 1 కి)

పదునుచేసిన ఆవుతోలు ప్రైము బెంగ్లూర్	
,, (5-5½) రు	0-15-8 టు 1-0-0
డిటో (6-6½) ,, అ	0-14-0 టు 0-14-9
డిటో (7-7½) అ	0-13-6 టు 0-14-0
డిటో (8-8½) అ	0-13-0 టు 0-13-9
(10-12)	0-12-9 టు 0-13-3
పదునుచేసిన గేదతోలు	
,, (10-12) అ	0-9-9 టు 0-9-10
డిటో (6-6½) పౌ (తేలిక సరకు)	
అ	0-10-9 టు 0-11-0
డిటో (5-5½) పౌ	0-11-3 టు 0-11-6
డిటో (4-4½) పౌ	0-11-9 టు 0-12-0
పదునుచేసిన చర్మం	
ఆవు దూడ 1½-2 పౌ	1-7-0 టు 1-8-9
గేదె దూడ 1½-2½ పౌ	0-14-9 టు 0-15-9
8-10 పౌ పదునుచేసిన మేకప్రైము	
రూ	1-10-0 టు 1-15-0
డిటో ఉత్తమప్రైము సరుకు	
రూ	1-9-0 టు 1-10-0
డిటో త్రోపుదులు రూ	1-2-0 టు 1-3-0
పదునుచేసిన గొర్రెచర్మం ప్రైము	
రూ	1-7-0 టు 1-9-0
డిటో ఆర్డినరి రూ	1-5-0 టు 1-6-0
మధ్యరకం పిండిగల్ రూ	1-4-0 టు 1-5-0

వేరుసెనగలు

చెన్నపురి, ఫిబ్రవరి 9

(581 బారీ బారీ 1-కి ఎక్సు కాస్తాగుడ్డలు	
మెడికాపక్క ఆఫీసురకం	8-8-0 33-0-0
స్థానిక రకం	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌ	
కలడి 1-కి) వెల చెక్కురకం	
కోటరి	69-0-0 70-8-0
ఎక్సుపెల్లర్	
టెంకాయనూనె కాండి పెంగాంగ్ 500	
గలడి వెల కొలంబో	88-0-0 90-0-
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌ	
1-వ రకం	81-8-

చక్కెర ధరలు

ప్యారీ	84 12-
కాన్పూరు	83-12-9 84 6-
ఉయ్యూరు	స్టాకులేదు
పామర్లకోట	84 6-

వెండి బంగారు ధరలు

చెన్నపురి, ఫిబ్రవరి 9

పవరను 1-కి (టోకుధర)	83 9-0
పవరను 1-కి (చిల్లరధర)	83 10-0
మింటు బార్ గోల్డు తులం 1-కి (రిడి)	47 6-0
,, ,, (వా)	47 6-0
గోల్డుమోహరు తులము 1-కి	46 14-0
సీమవెండి తులము 100-కి (రిడి)	70 8-0
వెండి ,, (వా)	64-12-
వెండి తులం	

రేడియోవార్తలు

(10-2-1942)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. వర్తమానవిషయాల ప్రసంగము లేదా సంగీతం. 8-0 గం. పట్టిణత్తార్ రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ పి. కే. కృష్ణమూర్తి (గాత్రం) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ కే. ఆర్. గణపతి (మురళి) 1-30 గం. ఆంగ్లమున వార్తలు 1-35 గం. స్త్రీలకై ప్రసారం (తమిళం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. శ్రీమతి ఆర్. బృహదాంబాళ్ (గాత్రం) 2-40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం. (తెలుగు) 4-30 గం. యూరోపియను సంగీతపురికార్డులు. 5-0 గం. శ్రీ టి. వి. వ మ శ్వి వా యం (గాత్రం 5-45 గం. గ్రామఫోను రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ కే. ఆర్ గణపతి (మురళి) 6-30 గం. శ్రీ టి. వి. వి. శ్వినాయం (గాత్రం) 7-0 గం. ప్రపంచ యుద్ధం, మిత్రమండలిగూర్చి తెలుగులో శ్రీ కే. వి. గోపాలస్వామి ప్రసంగం. 7-10 గం. జంత్రసమ్మేళనం. 7-25 గం. వాణిజ్యవార్తలు. 7-30 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ టి. యన్. స్వామినాథపిళ్లై (మురళి) 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం న్యాయామక్రీడలగూర్చిప్రసంగం. 9-55 గం. బి. బి. సి. ప్రసారశ్రవణం. 10-0 గం. యూరోపియను సంగీత పురికార్డులు. 10-30 గం. ముగింపు

(60-98 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు) సా. 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలోవలె. 6-5 గం. మళయాళంలోవార్తలు. 6-15గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) జానపదాలు, సుద్దులు, నాటిపదార్థాలు గూర్చి ప్రసంగం. గ్రామీయుల పాటలు, వర్తమాన విషయాల ప్రసంగం. మార్కెటు రేట్లు 6-45 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 7-45 గం. విశ్వవిద్యాలయములకై ప్రసారం. 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె. 9-30 గం. అబ్దుల్ కరీంఖాన్ రికార్డులు. 9-45 గం. నుండి 9-55 గం. వరకు 211 మీటర్లలోవలె 9-55 గం. మహాసై రికార్డు. 10-0 గం. శ్రీమతి ఆర్ బృహదాంబాళ్ (గాత్రం) 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు) ఉదయం 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ కే. కే. శివరామన్ (వీణ) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. గ్రామఫోను రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారం- మధ్యాహ్నం: 1-0 గం. పిలింపాటల రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ ఆర్. లక్ష్మణన్ (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. విద్యావిషయిక ప్రసారం. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 4-0 గం. శ్రీ కే. కే. శివరామన్ (వీణ) 5-45 గం. సంగీతపాఠం 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-5 గం. గ్రామీయులకై ప్రసారం 6-30 గం. యుద్ధధర్మము (తమిళనాటిక) 7-15 గం. మన యుద్ధప్రయత్నం గూర్చి తమిళప్రసంగం. 7-30 గం. ప్రకటనలు, రికార్డులు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. మదరాసులో వలె. 9-15 గం జుతికారాయి రికార్డులు. 9-20 ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి వార్తలు. 9-45 గం. గ్రామఫోను రికార్డులు. 9-55 గం. బి. బి. సి. ప్రసారశ్రవణం. 10-0 గం. ముగింపు

(11-2-1942)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు 7-50 గం. సంగీతం. లేదా వర్తమాన విషయాలప్రసంగం. 8-0 గం. మీరాబాయి రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ వి. శ్రీనివాసఅయ్యంగారు (గోటువాద్యం) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. ఏ. ఐ. ఆర్. విద్వాంసులు (వీణ, విడేలు) 1-30 గం. ఆంగ్లమునవార్తలు. 1-35 గం. శ్రీ టి. వి. శ్రీనివాసాచారి (గాత్ర) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. హైస్కూళ్లకై ప్రసారం. 2-40 గం. టాకీపాటల రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. స్త్రీలకై ప్రసారం (ఇంగ్లీషు) 4-30 గం. యూరోపియను సంగీతపురికార్డులు. 5-0 గం. శ్రీ శ్రీనివాసపిళ్లై (నాగస్వరం) 5-45 గం. హిందూస్థానీ భజన రికార్డులు. 6-0 గం ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీమతి జి. విశ్వేశ్వరమ్మ (గాత్రం) 6-30 గం. ఏ. ఐ. ఆర్. విద్వాంసుడు (క్లారియనెట్) 7-0 గం. చిత్రకళగూర్చి - శ్రీ వి. ఆర్. రామచంద్ర దీక్షితులు (తమిళప్రసంగం.) 7-10 గం. శ్రీమతి జి. విశ్వేశ్వరమ్మ (గాత్రం) 7-25 గం. వాణిజ్యవార్తలు. 7-30 గం తెలుగువార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. ప్రణయవిజయం (తెలుగునాటకం) శ్రీ వి. వి. రామవాణ్ 8-30 గం. శ్రీమతి జి. విశ్వేశ్వరమ్మ (గాత్రం) 9-0 గం. మన యుద్ధప్రయత్నంగూర్చి ప్రసంగం. 9-10 గం గ్రామఫోను రికార్డులు. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం: యూరోపియను సంగీతం. 9-55 గం. బి. బి. సి. ప్రసారశ్రవణం 10-0 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. ముగింపు.

(60.98 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 5-45 గం. విరామం.

(87-34 మీటర్లు) 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలోవలె. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) కిరాతార్జునీయం, పురాణకాలక్షేపం విద్వన్మాన విషయాలు, మార్కెటురేట్లు. 6-45 గం నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 7-45 గం. పరస్పర ఫిలిము ఆర్కెస్ట్రా రికార్డులు. 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె. 9-30 గం. శ్రీ టి. వి. శ్రీనివాసాచారి (గాత్రం) 10-0 గం. గ్రామఫోను రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు) ఉదయం 7-30 గం. సంగీతం. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ యస్. యస్ వెంకటరదపిళ్లై (దివ్యప్రబంధ గానం) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు

2-వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 గం. గ్రామఫోను రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యస్. యస్. వెంకటరదపిళ్లై (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. విద్యావిషయిక ప్రసారం. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 4-0 గం. శ్రీ పాలఘాటు సి. ఆర్. మణి (ఫిడేలు) 5-45 గం. సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. 6-30 గం. శ్రీ తంజావూరు పి. నారాయణస్వామిపిళ్లై (గాత్రం) 7-10 గం వార్తాసమీక్షలు. 7-30 గం. ప్రకటనలు, వర్తకరికార్డులు, లేదా వర్తమానవిషయాలు 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం శ్రీ పాలఘాటు సి. ఆర్. మణి (ఫిడేలు) 8-45 గం. శ్రీ తంజావూరు పి. నారాయణస్వామిపిళ్లై (గాత్రం) 9-20 ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు 9-45 గం. గ్రామఫోను రికార్డులు. 9-55 గం. బి. బి. సి. ప్రసారశ్రవణం. 10-0 గం. ముగింపు

రాష్ట్రీయ సహకారబ్యాంకు

మదరాసు, జనవరి 8:—

మదరాసు రాష్ట్రీయ సహకారబ్యాంకు అధ్యక్షులుగా టి. ఎ. రామలింగంచెట్టిగారును, ఉపాధ్యక్షులుగా కె. కాళిదాసుగారును, కార్యనిర్వాహకులుగా ఏడుగురును ప్రాతవారే బ్యాంకు కొరకు సర్వసభ్యులయందు ఎన్నుకొనబడిరి.

దక్షిణదేశమునకు ఆంధ్రప్రచారకులు

ఆంధ్రమహాసభవారినిర్ణయం

తూత్తుకుడి ఆంధ్రమహాసభవారి సంతసము

తూత్తుకుడి, ఫిబ్రవరి 2:—

తూత్తుకుడి ఆంధ్రసంఘం అధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. మన్నారయ్యపంతులు గారి అధ్యక్షతను 28-1-41 తేదీన గణేశసభాభవనములో బహిరంగసభ జరుపబడెను. అధ్యక్షులు శ్రీబాగ్‌లో జరిగిన ఆంధ్రమహాసభ కార్యకర్తలవిశేషములను, దక్షిణాంధ్రుల ఉత్తరాంధ్రులకు గల ఆదరాభిమానములను గూర్చి ముచ్చటించిరి. దక్షిణదేశమున ఆంధ్రతేజమును రగుల్కొల్పవలెననియు, ఆంధ్రభాషాలిపి ప్రాణమును చదువును ప్రజలకు నేర్పవలెననియు తెలిపిరి.

కార్యదర్శి శ్రీ తోట్లమల్ల సీతారామరావుగారు గ్రామములలో నూ, పట్టణములలో నూ తాము జరుపుచున్న ఆంధ్రప్రచారమును 22 వ ఆంధ్రమహాసభ విశేషములను తెలుపుచూ దక్షిణదేశమున ఆంధ్రప్రచారకులను పంపుచున్నందుకు సంతోషమును తెలుపుచు, ఆంధ్రపత్రికవారు, ఆంధ్రమహాసభవారు దక్షిణాంధ్రులు ఏమి చూపుచున్న శ్రద్ధకు వినతినిచ్చిరి.

అనంతరము ఆంధ్రమహాసభ స్థాయీసంఘ సభ్యులుగ నిర్ణయింపబడిన శ్రీ మన్నారయ్య, శ్రీసాధు వరదరాజంపంతులుగార్లకు అభినందనముల తెలుపుచును, ఆంధ్రమహాసభవారు దక్షిణదేశమునకు ప్రచారకులను పంప నిర్ణయించినందులకు సంతోషమును తెలుపుచును, వారి ప్రయత్నమును హర్షించుచును, సర్ భిగదయల నందిన డా॥ ఆర్. రెడ్డి, టి. ఎస్. వెంకట్రామయ్య (కోనుంబత్తూరు) సి. ఐ. ఇ. బిరుదమునందిన శ్రీ కొ. శి రామమూర్తి గారలకు అభినందనముల తెలుపుచును, తీర్మానించిరి.

దక్షిణాంధ్రమున ముందుగ టిన్నెవిల్లి జిల్లాలో సంచారముచేసి ప్రచారము చేయుటకు శ్రీ మన్నారయ్య, వరదరాజంపంతులు, సీతారామరావు గారలు గల ఉపసంఘమును నియమించిరి. మరియొకపురస్తులతోడ జతపరచుకొనుటకు అధికారమిచ్చబడెను.

గ్రామములలో ప్రచారము

చంద్రగిరి ఆంధ్రసంఘ అధ్యక్షుడు, కార్యదర్శులతో మహా తూత్తుకుడి ఆంధ్ర మహాసభ కార్యదర్శి అగు శ్రీ సీతారామారావుగారు చంద్రగిరి చుట్టుపట్ల సుమారు నిరు గ్రామములలో తిరిగి ఆంధ్రభాషను మరచిపోకుండవలసిన ఆవశ్యకతను ఆంధ్ర సంస్కృతిని గూర్చి బహిరంగసభలలో చాటుచుండిరి. ప్రజలు, గ్రామ పెద్దలు ఆంధ్రగీతోద్యమమందు ఉత్సాహమును చూపిరి.

కేంద్రసంఘముల స్థాపన

గత క్రింది గ్రామములలో సంఘముల స్థాపించబడెను. శివజ్ఞానపురం శ్రీస్థలపురం మహారాజరెడ్డిపురం, నమ్మిశాయపురం.

మరియు పలమనేరు గ్రామములో గ్రామప్రతినిధుల సభ శ్రీ సీతారామారావుగారి అధ్యక్షతను జరుగబడెను.

25 గ్రామముల ప్రతినిధులు సభకు హాజరైరి. ప్రతి గ్రామమందును దక్షిణాంధ్ర సభ శాఖలను స్థాపించవలసిన అవసరమును అధ్యక్షులు తెలిపిరి. శ్రీ బొజంగివారు కొండారెడ్డి (చంద్రగిరి సంఘ అధ్యక్షులు) గారి అభివందన సభతో సభ ముగిసెను. (ఆ. ప.)

వ్యాయామక్రీడలు

యు. యు. సి. ఫుట్ బాల్

బెంగ్లూరు మల్లి మంగళం మినెర్వాను ఓడించింది

మదరాసు, ఫిబ్రవరి 9:—

యు. యు. సి. ఫుట్‌బాల్ మ్యాచ్ రెండో సెమిఫైనలులో బెంగ్లూరు మల్లి మంగళం నిన్న సాయంత్రం మినెర్వాజట్టును 4-0 గోలలతో ఓడించి కడపటి కి నిలచిరి. బెంగ్లూరు మల్లిములు విశేషనిపుణతతో ఆడిరి. మొదట అరగంటలో రసూల్ ఒకగోలు, రెండో అరగంటలో అబ్దుల్లాఖాన్, పాన్నుస్వామి, మహ్మద్ ఖాన్ తారీ ఒకగోలు గాంచిరి.

విజయులు రేపు మంగళవారం మాడు కాపటిహోటీయందు బి. అండ్ సి. మిల్ జట్టుతో ఆడెదరు.

ఒక మరణము

మదరాసు ఎలక్ట్రిక్ రైల్వేలైను ప్రక్కన కోడంబాకం చెట్టుపలు స్టేషనలమధ్య 8 వ తేదీ ఉదయం ఒకడు తలనిలిపి పడియుండెను. ఆస్పత్రికి తీసుకపోయేలోపు మరణించెను.

ధరలకంట్రోలు

ఢిల్లీసభ సిఫార్సులు

ప్రాంతీయసంఘాల నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:—

సర్ ఎ. రామస్వామి మొదల్యారుగారి అధ్యక్షతనజరిగిన నాల్గవ ధరలకంట్రోలు సభ ఇవాళ్తో ముగిసింది. ఆయాప్రాంతాలలో ప్రాంతీయసంఘాలు ఏర్పడిచాలనీ, అవి తమప్రాంతాలపక్కా కావలసిన ప్రధానసరకుల సరఫరాలను చూచుకుంటూ ఉండవలసిందిసభవారు సిఫార్సుచేశారు.

సభాధ్యక్షులు తమ ముగింపు ప్రసంగంలో చాలసరకులమీద ధరలకంట్రోలు తీసివేయనిస్తే సమయంలో వచ్చిందనీ ధరలకంట్రోలుతోపాటు ఎగుమతి దిగుమతి సౌకర్యాలు, సరకుసమానంగా సరఫరా అయ్యేసందర్భం ముఖ్యమైనవేననీ, అందుమూలాన ఈరెటినీ కేంద్రప్రభుత్వంవారు ధరలకంట్రోలు చేయుటకి ముందే తమ ఆజ్ఞాయుక్తులోకి తీసుకోవలసిఉంటుం దన్నారు.

ప్రాంతీయసంఘాలు

రాష్ట్రాలయొక్క, సంస్థానాల యొక్క సమూహానికి చెందిన ప్రాంతీయసంఘాలను యమించాలెననీ, కొన్నిసరకుల సరఫరా, హద్దారి సౌకర్యాలుచూస్తూ ఉండటం, ఆయాప్రాంతాలకు పంపవలసిన సరకుల కోసు ధరలతగ్గనియమించటంలో కేంద్రప్రభుత్వంవారికి సల్హాలివ్వటం ఇవి సంఘాల పని అని సభవారు సిఫార్సుచేశారని అధ్యక్షులు చెప్పారు. ఇరుగుపొరుగు ప్రదేశాల్లో వున్నధరలనుగూడా వీరగమనించి, తమ ధరలకు, ఆ ధరలకు వ్యత్యాసాలు చెపుతూవుంటే సాధ్యమయినంతవరకు హెచ్చుతగ్గులులేకుండా ప్రభుత్వంవారు చూడగలరు. ఇట్లాంటిసభలు మూడునెలలకు కదఫా దప్పక జరగటానికి సౌకర్యంగా ఉండదు. అందుమూలమున ప్రాంతీయసంఘాలవచ్చాక కేంద్రప్రభుత్వాన్ని వారు మాసానికి ఒకపర్యాయం కలుసుకునేసంగతి చూడవచ్చు.

కొన్నిసరకుల ఎగుమతిని నిషేధించటం శాస్త్రీయమయినా ఎట్లాఉన్నా అనవసరమని సభవారంగీకరించారు. ఆయాప్రాంతాల ప్రభుత్వాలు సరకులను నిలవచెయ్యటం ఖండించదగినదే. అయితే ఆయాప్రాంతాలకు ఆయాసరకులకు సమానంగా అవసరానికి తగినట్లు సరఫరాచేయుంచేభారం కేంద్రప్రభుత్వంవారికే ఉన్నది. సప్లయులు నిండాఉంటే అన్నిప్రాంతాలకు బాగాసేపంపవచ్చు. తగినంతలేకపోతే మితంగాపంపుతారు. అయితే కొన్ని ప్రత్యేకసందర్భాలలో కొంతవరకు సరకులు నిలవచేయుట తప్పదు.

ప్రత్యేక సరకులు

బియ్యం, గోధుమ, పంచదార, బొగ్గు, పత్తినూలు, నుడ్లలు, కొంతవరకు ఇట్లాంటి సరకులకు ధరల కంట్రోలు అవసరం. అయితే వీటిని జాగ్రత్తగ పరిశీలించి రాష్ట్రప్రభుత్వాలసలహాలు తీసుకొని ధరలు కంట్రోలులో ఉంచాలి.

బొగ్గు, సందర్భంలో ఇళ్లల్లో వాడుకొనేందుకు తగినంత లభించేట్లు చూడాలని సభవారభిప్రాయపడ్డారు. ఎగుమతి దిగుమతి సౌకర్యాలు ఎట్లాఉన్నా ఇప్పటికంటె అంతా సమంగా ధర ఉండేటట్లు చూడాలి.

ప్రత్తి నూలు

ప్రత్తినూలు పంచటానికి ఒకస్కీమును ఏర్పరాచేయాలని సభవారు సూచించారు. సెంట్రల్ యారన్ (నూలు) కమిషనరుతో సన్నిహిత సహకారంతో పనిచేయవలసిన యారన్ కమిషనరును ఆయారాష్ట్రాలలో నియమించాలని సభవారు సిఫార్సుచేశారు.

స్పెషల్ ఆఫీసర్లు ధరల కంట్రోలుకుగాను ఆయారాష్ట్రాలలోనూ, సంస్థానాలలోనూ స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని సిఫార్సుచేయబడినది. వాణిజ్యవార్తలను కేంద్రప్రభుత్వానికి తెలపటం ముఖ్యంగా వీరివిధి. అందుకుగాను నియామకం ఎంతయు అవసరం.

గవర్నమెంటువారికి పాట్టిరేజా ప్రత్తి కొనుదల, స్టోరేజి విషయమై సభవారు కొన్ని సూచనలు చేశారు. సాలీనాపంట ప్రత్తి భూమిసారాన్ని నిలిపే పైరులకు కేటాయించయ్యటానికి, సిఫార్సులు చేశారు. పాట్టిరేజా ప్రత్తి విషయం ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నారు. దీని శోచనీయస్థితి పరిష్కారమాటికి పోగలదని ధైర్యంగా చెప్పవచ్చునన్నారు. (ఆ. ప్రె.)

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసభకు భవనము

బెజవాడ, ఫిబ్రవరి 6:—

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యాలయ భవనము బెజవాడలో బందరు కాలువ ఒడ్డున శ్రీ కృష్ణా జిల్లాకలెక్టరు వారిచే లీజున కోసంగబడినస్థలములో నిర్మించుటకు సంఘ కార్యనిర్వాహకసమితివారిచే తీర్మానించబడినది. ఈనెలలో భవన అంకుస్థాపన గావించుటకు ఆంధ్రరాష్ట్రభాషా ప్రచారసమితి కార్యదర్శిగారును శ్రీయుత కాకా కాలేల్కరుగారు కోరబడిరి (ఆ. వి.)

క్రొత్త నెత్తురు

దారుధ్వనులు తన్నులు, అతిసారము, కడుపునొప్పులు, ఒరుపుకట్టుట మొదలగు రుగ్మతలతో నాటికి కొంచెమైనంతది విమయమున రక్తహీనత కారణమని తేలుచున్నది. అందుమీదను విశేషముగ బలము నిచ్చి రక్తము వృద్ధిచేసి శక్తిని దారుళ్యమునిచ్చు "లివోసాన్"కు మార్కెటు తప్పక విస్తారము చేయుచున్నారు. అది రక్తకణములను రక్తకణముల కిరణను పెంచుచూ హీమోగ్లోబిన్ (లోహసంబంధియగు యాగెకము)ను వృద్ధిచేయును. రక్తకోశములను నరములను పుష్టిచేయును. మరియు రక్తబీజోదరమందలి కలుగు అనేక రుగ్మతల స్వరూపు నివారింపజేయును. శిశువులందు రోగులు "లివోసాన్" సేవించుటచే సూతన జీవనమును, ఆరోగ్యమును తిరిగి సంపాదించిరి.

రోగము మరిదినప్పుడు శీఘ్రమున నయమగుటకుగాను "లివోసాన్"కూడి మందు (ఇంజక్షన్)ను ఉపయోగించుడు.

రక్తవిహీనతకు లివోసాన్

ఆంధ్ర ఫార్మస్యూటికల్ వర్క్స్, లిమిటెడ్., బెజవాడ.

బారతి రక్షకు

ఇంటి ఏరక్రాఫ్ట్ మరఫిరంగి.

5 లక్షల సైనికులలో పిరికివారు, చాల ఎత్తున కాక, క్రిందనే ఎగురు విమానములను గురిచూచి కాల్చుటకు ఈ మరఫిరంగితో అభ్యసించుచున్నారు. ముక్కాలి పీటమీద అమర్చబడిన తిరుగుడు చీలమీద ఈ ఫిరంగి ఆధారపడినందున, క్రిందకి దిగు విమానమును ఆ మార్గముగా త్రిప్పి ఆ విమానము తేలుచు కొట్టవచ్చును.

ప్రకృతపు భారత సైన్యములో జాతి మత భేదాలు లేక అన్ని జాతులవారు అన్ని జిల్లాలవారు నచ్చియున్నారు. అందుకల్ల పరదేశస్థు లెవరైనను మన దేశముపై దండెత్తి వచ్చిన, ప్రతి జిల్లామొక్క వైపరీత్యస్థితి తలెత్తిన మన సైనికులు వారిని అవలీలగా ఎదుర్కొనగలరు. ఈ సైనికులకు పాస్థితులకు మన ఆయుధములు, దుస్తులు యొసగబడినవి.

చురుకుదనము, మరియు బొత్తము, ఈ రెండును సోల్జర్లు ధరించు నుక్కలమీద ఆధారపడి యుండును. వీరు ధరించు బూటీకోట్లు మనదేశములోనే తయారుచేయబడినవి. శుద్ధ స్వదేశి. ఇది బక్కింగ్‌హామ్ అండ్ కర్నాటిక్ మిల్స్ వారిచే ఎక్కువగా తయారుచేయబడుచున్నది.

SAVE FOR SAFETY

బక్కింగ్‌హామ్ అండ్ కర్ణాటిక్ మిల్స్

మదరాసు.

సాధారణ ప్రజలకుగాను, మేలైన మన్నికగలవి, మచిలీపట్నపు పేలైన చేతితో నూటింపులను తయారుచేయువారు.

మేనేజింగ్ ఏజంట్లు:-బిన్ని అండ్ కంపెనీ (మదరాసు) లిమిటెడ్

అమూ ఆమ్రూ పోమెడ్
మూలికలతో తయారయినది
ఒకసారి పరీక్షించుడు

ఆంధ్రపత్రిక

1942 కాలెండరు
అందమైన మహావిష్ణు కాలెండరు ఉచితం
Sait Nagjee Purushotham & Co. Madras

మనదేశంలో యుద్ధం జరిగితే!

—(౫)—

ప్రజాసంరక్షణకు అందరు సిద్ధంగా వుండాలి

ఢిల్లీలో రాష్ట్రపతి ఉద్బోధ

ఢిల్లీ, ఫిబ్రవరి 8:—

నేడురాత్రి ఢిల్లీలో గాంధిమైదానంలో భారత అసెంబ్లీసభ్యుడు అసఫాలీగారి అధ్యక్షతకింద ఖహిరరంగసభ జరిగింది. ఆ సభలో మౌలానా అబుల్‌కలాం ఆజాదుగారు వుపన్యసిస్తూ యీలాగు చెప్పారు.

"శేషుబోసుగారు తమ సర్వస్వమునుకూడా త్యాగం చెయ్యడమునకు ప్రజలందరు సిద్ధంగా వుండవలెను. ఇప్పుడు యుద్ధం మనదేశానికి చాలాచేరువలోనే జరుగుతూవుంది. ఇటుపైని రెండుమూడు వారాలలో యేమిజరుగుతుందో యెవరూకూడా చెప్పజాలరు. గత 12 నెలలలోను ప్రపంచములో చాలామార్పులు జరిగాయి. మన దురదృష్టంవల్ల ఇండియాలోమాత్రం యేవిధమైన మార్పూకూడా జరగలేదు. బ్రిటిషువారికి మనస్నేహితము లేకపోవడమే దీనికి ముఖ్యకారణము. ఇండియాకు అధికారులుగావున్న బ్రిటిషు సామ్రాజ్యవాదులనే తలుపులు బిగించి గడియలుపెడితే భారతీయులు తలుపులు తెరిచే యుంచారు. దేశంలో ప్రశాంతగా దీక్షగా నిర్మాణకార్యక్రమమును కొనసాగించవలెనని కాంగ్రెసువారు కోరుచున్నారు. శాంతిని రక్షించడానికి నిర్మాణ కార్యక్రమం అత్యావశ్యకంగా తోడ్పడుతుంది. మన దౌర్బల్యంవల్ల ఇండియాలోకూడా యుద్ధం జరగేయెడల దేశాన్ని కాపాడుటకున్నూ జనసామాన్యమునకు సేవచేయుటకున్నూ దేశీయులందరుకూడా బద్ధకంకణులు కావలెను."

మౌలానా అజదుగారు యీనెల 11 వ తేదీని లాహోరు చేరుతారని తెలిసింది.

మౌలానాగారికి సన్మానపత్రం

నేడు మధ్యాహ్నం మౌలానా అజదుగారు ఢిల్లీలో వోఖ్లాలో వున్న జమియా మిల్లియా ఇస్లామియా పాఠశాలకు వెళ్లారు. ఆ పాఠశాలవారు మౌలానాగారికి స్వాగతమిచ్చారు. సన్మానపత్రములనుకూడా సమర్పించారు. (అ. ప్రె.)

ఒక సైనికోద్యోగి హత్య

ముద్దాయిలకు మరణదండన

వాకీ, ఫిబ్రవరి 7:—

పూనాలో మెడికలు రిక్రూటింగుఆఫీసరైయుండిన కేప్టెను యస్. యస్. ఆప్టేగారు గత ఆగస్టు 25 వ తేదీని రైలులో ప్రయాణంచేస్తుండగా డిటెనూలాలో స్టేషనుకు బండి సమీపిస్తున్న సమయమున డోనాల్డు ఆర్డ్రగు మాక్‌గ్రాగరు అనే ఆర్డి సెర్వీసిపో ఉద్యోగి మోటారు మెక్యానికు మహ్మద్ ఫజల్‌ఆర్ అనువారు నడుస్తున్నబండి ప్రవేశించి దౌర్జన్యంతో ఆప్టేగారిద్రవ్యమును అపహరింపయత్నించిరి. ఆప్టేగారు చేతిగడియారమును తనవద్ద మిగిలియుండిన బిల్లరదబ్బును వారికి యిచ్చివేసిరి. కాని అంతస్వల్పంతో వారు తృప్తిపడకుండా ఎక్కువ చూపమనికోరి ఆతనిపెట్టెను తెరచిరి. అపుడు దానిలోపైని కోటోగ్రఫీదు స్త్రీ ఫోటోను కొనరాగా అందుకు భయపడి ఆప్టేగారిని కత్తితో పొడిచి చంపి, బండిని వదలి పోయిరి. వారిపై కేసును నాసిక్ జిల్లా సెషన్సుజడ్జి విచారించి ముద్దాయి లిద్దరికి మరణదండన విధించిరి. దోషిడి చేసేందుకు యత్నించిన నేరమునకూడా మాక్‌గ్రాగరుకు రెండేండ్లు, పద్దారు మహ్మద్‌కు 7 యేండ్లు శిక్ష విధింపబడెను.

(అ. ప్రె.)

సరాజమల్
వజ్ర మణి
నమ్మకమైన నగల వర్తకులు
313, ఎస్‌ప్లనేడ్, మద్రాసు.

భారతదేశము-అహింస

భారతసాంప్రదాయములు యుద్ధమునకు ప్రతికూలము

అహింసావాదుల శపథము

శ్రీ ప్రకాశంగారి ప్రకటన

(మొన్నటి తరువాయి)

II

కాబట్టి, మేమింక చేతులు ముడుచుకొని కూర్చుండజాలము. ఈ మారణ హోమము అంతు లేకుండా జరుగుతూవుంటే చూస్తూ ఊరుకోలేము. లోకంలో అన్ని దేశములలోను సత్పురుషులు, సజ్జనులు వున్నారు. వారందరికూడా మా ఈ సందేశముతో తథాస్తు అని తమ సందేశమునకూడా ముక్తకంఠముతో ఏకరాగమున మేళవించి నియంతలనిగాని ప్రజాప్రతినిధులనిగాని పేరుపెట్టుకొని వర్తించుచున్న ఈ రణోన్మాదులందరు తమ మూఢవిధ్వంస మార్గములనుండి తమహస్తములు ఒరలలోనికి తమ ప్రపంచశాంతికి సత్కల్యాణమార్గమునకు తమ సంకల్పకళ్లను మరలించునట్లు చేయుదురుగాక యని విశ్వసించుచున్నాము.

ప్రపంచంలో అన్ని దేశాలలోవున్న స్త్రీలు పురుషులు యావన్మంది కూడా "ఇకచాలు, ఈ మారణకృత్యము కట్టిపెట్టండి. శాంతిపద్ భావములు సంస్థాపించండి" అని ఏకకంఠముతో మానవకోటియొక్క ఒక్క పెట్టున హృదయాంతరాళమునుండి గంభీరారావముగా ఘోషించినచో 'తథాస్తు' అని దివినుండి దేవతలు దీవించరా? లోకములో ముఖులుల బయల్వెళ్లిన ఈ సమస్త సజ్జనుల ఆర్తఘోష సేవ ప్రచురించు వారిరించిన ఈ ప్రళయాంధకారమునుకూడా చీల్చి కొనిపోగలదు. ఏమైనాకానీ, ఈ యుద్ధప్రళయం అతీతరవలె. కాని యీలోగా మాది ఒక్క మనవి. ఆర్త మానవకోటి పక్షముగా చేయు ఈ సందేశము లోకమునాని యాగానవ్యవదిజ్జలయము, నాగరిక మానవకోటియొక్కయు సంపూర్ణ ఆమోదమును బలమును పొందేలోగా కనీసము విమానములలో నుండి బాంబులను విసరు ఈ క్రూరకృత్యమైనా మీ యంతట మీరు మానుని, మీ మానవత్వ గౌరవమును అంతవరకైనా నిలుపుకోండి" అని యిచ్చుడే యుద్ధములలో దిగిన జాతుల వారి నందరిని ఇందు మూలముగా కోరుచున్నాము. ఈ యుద్ధములో జరిగే ఘోరాతి ఘోరములలో విమానాలనుండి బాంబులను విసరే ఘోరం కంటే ఘోరమైన క్రూరకృత్యం ఇంకొకటిలేదు.

యుద్ధరంగంలో నిలువబడని అమాయకులు స్త్రీలు, పసిబిడ్డలు మొదలునవారిమీద పైనుండి ఆగ్నివర్షం కురిసించడంకంటె క్రూరకృత్యం కరుణావిహీనమైన కృత్యం విద్యకృత్యం ఇంకొకటి వుంటుందా? శాస్త్రపరిజ్ఞానంవల్ల సంపాదించుకొన్న నెలివితేటలన్నిటిని మనుష్యులు ఇంత ఉపయోగించుకొందా! ఎంత హీనం! ఎంత ఆసహ్యం! ఇట్టి ఘాతుక కృత్యమును ఎంత నిగర్హించుతుము? మనుష్యకృత్యమును యుద్ధములో పాల్గొనుచున్న జాతులవారందరు గమనించి దీనిని తక్షణమే నిలుపుదల చేయుదురని ఆశించుచున్నాము.

యుద్ధమునకు భారతసాంప్రదాయము వ్యతిరేకము

ఈ మహాపంచదేశమును ప్రపంచములోఅన్ని దేశములలోనుగల స్త్రీ పురుషులు యావన్మంది అంగీకరించి ప్రపంచశాంతికి తోడ్పడుదురు గాక యని వేడికొనుచున్నాము. ముఖ్యముగా ఇండియాలోగల యావన్మంది ప్రజలను దీనిని తప్పక అంగీకరించవలసినదని కోరుచున్నాము.

భరతఖండమునకు తేజోవంతమగు సాంప్రదాయములు గలవు. భరతఖండము లోకమునకంతకు మహోదాహరణము పంచదేశము నాసంగగల సురుచికరుగా గలదు. అత్తిలెంది యున్న లోకమునకు ఇంకా శాంతిమృత్తిమార్గము చూపే దివ్యజ్యోతి భరతఖండము. అహింసా పరమోధర్మ అనే దివ్యసందేశాన్ని భరతఖండము మరియొక పాలి లోకమునకు బోధించి ఆచరించి చూపవలసియున్నది. యుద్ధరంగములోకి ఇండియాను మాత్రం ఈప్రయత్నములు జరుగుచున్నవి. కాని ఇండియాయొక్క ఆత్మజ్యోతి ఈప్రయత్నమునకు ఎదురుతన్ని నిలుచుచున్నది. ఈ తిరుగుబాటు తప్పదు. తన స్వాతంత్ర్యమును సంపాదించుకొనే యత్నములలోనే హింసామార్గమును పరిత్యజించిన హిందూ దేశము లోకము వారించిన ఈ క్లిష్టసమస్యతో తన స్వధర్మమును తాను వీడజాలదు. ఇండియాదేశము లోకాని కంతకు గట్టిగా చాటి చెప్పవలసినమాట ఏమంటేనే- "ఇదిగో దేశము ఏయుద్ధాలకు కాని పతితేకమే. కాబట్టి ఈ యుద్ధానికి కూడా వ్యతిరేకమే దీంతో ఇండియాకు ఎట్టి సంబంధం లేదు" అని నిస్సందిగ్ధముగ ఇండియా చెప్పివేసి వెయ్యవలెను.

దురాక్రమణ ఇండియాకులేదు

పగులమీద కవ్వించి పడుదుమను దురాక్రమణ ఇండియాకు ఏలోకానాలేదు. ప్రపంచంలో ఏ దేశంతోగాని, ఏజాతితోగాని ఇండియాకు విరోధములేదు. ఇంగ్లండువచ్చి ఇండియామీద చేసిన దురాక్రమణకు ఇండియా రోషించుచున్నది కాని, ఇంగ్లీషు ప్రజలను ద్వేషించలేదు. అనగా, ఇండియాదేశము ఏ ఇతర ప్రజలకుగాని విరోధి కాబడలేదు.

ఇక ఇండియామీదకు రావడానికి ఎవరికేమిగలదు? ఏ నేరము ఇండియామీద పెట్టి ఎవరుగాని ఇక్కడకు న్యాయముగా రాగలరు? అయినప్పటికి రూపేణా, ఇండియాకు కూడా యుద్ధబాధ తప్పకపోవచ్చును. గనుక అహింసావాదులమగు మేము లోకానికంతకు ఇప్పుడే సంపూర్ణముగ చెప్పివేయవలసినమాట ఒకటివున్నది. అదేమనగా: మీరు మా మీద చేసే దురాక్రమణ దౌర్జన్యాన్ని మేము ప్రతిహింసచేయక మా అహింసచే ఎదుర్కొంటాము. అహింస అజేయమైనదని మాదృఢవిశ్వాసము.

కనుక మేము లోకానికి ఘంటాపథముగ చేసేశపథము ఏమంటే:—

మృగ్యుకోవతాకోర అయః పాషాణ హృదయ క్రూరకర ఘాతములకు మాగుండెలు నిచ్చి మేరుసమధీరతతో జంకక నిలువబడెదము. ప్రపంచశాంతి స్థాపనకొరకు, మా దేశ స్వాతంత్ర్యలక్ష్యముకొరకు, మేము మా ప్రతికక్షి యొక్క మేము ఉపయోగించుకొనక నిరస్త్రులమై, నిరాయుధులై నిశ్చలచిత్తముతో అర్పించెదము. బలయుక్త ప్రేమముకొనక, సర్వప్రాణి క్షేమకాంక్షతో, అహింసయనే దివ్యధర్మాంశస్థాపనకై, గగనవంతుడు మాకిచ్చిన ప్రాణములను బలిదానముగ సమర్పించెదము. ఇదే ఈశ్వరప్రతిజ్ఞగా గాక.

పంజాబు అసెంబ్లీ

కాంగ్రెసుపక్షువారు హాజరయ్యెదరు

రాష్ట్రపతి ఉత్తరువు

ఢిల్లీ, ఫిబ్రవరి 8:—

"రేపు లాహోరులో పంజాబు అసెంబ్లీసభ ప్రారంభ మవుతుంది. రేపు మొదటిరోజు రేపుసభలో వర్తకుల హంటాలకు సంబంధించిన ఆజ్ఞలను మోమను సభలో వుపపాదించబడును. దీనిపైని జరిగే చర్చలో కాంగ్రెసువారు ముఖ్యంగా పాల్గొనవలెను" అని పంజాబు అసెంబ్లీ కాంగ్రెసు పార్టీవారు మౌలానా అజదుగారితో నొక్కి చెప్పినందున, రేపు ఒక్కరోజున మాత్రమే వీరు అసెంబ్లీసభకు వెళుటకు మౌలానా అబుల్‌కలాం ఆజదుగారనుమతి నిచ్చారు. (అ. ప్రె)

బెంగాలు అసెంబ్లీసభకు కాంగ్రెసు సభ్యులు వెళ్ళెదరు

కలకత్తా, ఫిబ్రవరి 9:—

బెంగాలు అసెంబ్లీ బడ్జెటు సమావేశసభలలో కాంగ్రెసువారు ముఖ్యంగా వెళ్ళవలసి వస్తోందనులలో కాంగ్రెసువారు సభలకు వెళ్ళుటకు మౌలానా అజదుగారనుమతినిచ్చారు. అసెంబ్లీ కాంగ్రెసుపార్టీవారి సభ యీనెల 15 తే జరుగుతుంది. ఈసభలో కార్యక్రమమునిర్ణయించబడును. (అ. ప్రె.)

శరతుబోసుగారితో బెంగాలుమంత్రుల సంప్రదింపు

ఇండియాప్రభుత్వ అనుమతి

కలకత్తా, ఫిబ్రవరి 2:—

బెంగాలు మంత్రివర్గంలో వ్యవసాయ పరిశ్రమలశాఖామంత్రి ఫజ్లుల్‌హక్కు నాయకుడు బహుదూర్, ఆరోగ్య స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి ఫణిభూషణ్ మజుందార్ బోసుగారిని కలుసుకొనుటకు ఆదివారం వాళ్లు సెంట్రల్ జయిలులో వున్న సందర్భంలో బోసుగారితో మాట్లాడుటకు ఇష్టపడినందున దొరతనంవారు అనుమతి నిచ్చినందున వీరిద్దరు నేడుమధ్యాహ్నం కలకత్తాకు వచ్చి తిరిగివచ్చునట్లికి త్రైయిలులో బయలుదేరారు. జయిలులో బోసుగారి కింకా ఎక్కువ సౌకర్యములను కలుగజేయవలెనని ఇండియా దొరతనంవారిని వీరు కోరుతారు. వీటినిగురించి వీరు బోసుగారితో ముఖ్యంగా మాట్లాడుతారు.

[illegible] చుచున్నది. ఈ తిరుగుబాటు తప్పదు. తన స్వాతంత్ర్యమును సంపాదించుకొనే యత్నములలోనే హింసామార్గమును పరిత్యజించిన హిందూ దేశము లోకము వారించిన ఈ క్లిష్టసమస్యతో తన స్వధర్మమును తాను వీడజాలదు. ఇండియాదేశము లోకానికంతకు గట్టిగా చాటి చెప్పవలసినమాట ఏమంటేనే- "ఇదిగో దేశము ఏయుద్ధాలకు కాని పతితేకమే. కాబట్టి ఈ యుద్ధానికి కూడా వ్యతిరేకమే దీంతో ఇండియాకు ఎట్టి సంబంధం లేదు" అని నిస్సందిగ్ధముగ ఇండియా చెప్పివేసి వెయ్యవలెను.

దురాక్రాంత ఇండియాకులేదు

పగులమీద కవ్వించి పడుదుమను దురాక్రాంత ఇండియాకు ఏలోకానాలేదు. ప్రపంచంలో ఏ దేశంతోగాని, ఏజాతితోగాని ఇండియాకు విరోధములేదు. ఇంగ్లండువచ్చి ఇండియామీద చేసిన దురాక్రమణకు ఇండియా రోషించుచున్నది కాని, ఇంగ్లీషు ప్రజలను ద్వేషించలేదు. అనగా, ఇండియాదేశము ఏ ఇతర ప్రజలకుగాని విరోధి కాబడలేదు.

ఇక ఇండియామీదకు రావడానికి ఎవరికేమిగలదు? ఏ నేరము ఇండియామీద పెట్టి ఎవరుగాని ఇక్కడకు న్యాయముగా రాగలరు? అయినప్పటికి రూపేణా, ఇండియాకు కూడా యుద్ధబాధ తప్పకపోవచ్చును. గనుక అహింసావాదులమగు మేము లోకానికంతకు ఇప్పుడే సంపూర్ణముగ చెప్పివేయవలసినమాట ఒకటివున్నది. అదేమనగా: మీరు మా మీద చేసే దురాక్రమణ దౌర్జన్యాన్ని మేము ప్రతిహింసచేయక మా అహింసచే ఎదుర్కొంటాము. అహింస అజేయమైనదని మాదృఢవిశ్వాసము.

కనుక మేము లోకానికి ఘంటాపథముగ చేసేశపథము ఏమంటే:—

మృగ్యుకోవతాకోర అయః పాషాణ హృదయ క్రూరకర ఘాతములకు మాగుండెలు నిచ్చి మేరుసమధీరతతో జంకక నిలువబడెదము. ప్రపంచశాంతి స్థాపనకొరకు, మా దేశ స్వాతంత్ర్యలక్ష్యముకొరకు, మేము మా ప్రతికక్షి యొక్క మేము ఉపయోగించుకొనక నిరస్త్రులమై, నిరాయుధులై నిశ్చలచిత్తముతో అర్పించెదము. బలయుక్త ప్రేమముకొనక, సర్వప్రాణి క్షేమకాంక్షతో, అహింసయనే దివ్యధర్మాంశస్థాపనకై, గగనవంతుడు మాకిచ్చిన ప్రాణములను బలిదానముగ సమర్పించెదము. ఇదే ఈశ్వరప్రతిజ్ఞగా గాక.

నిర్మాణ కార్యక్రమము

కాంగ్రెసు సంఘములకు సూచనలు

ఇతరస్థానిక సంఘముల సహకారము పొందుట లాభకరము

ఆచార్య కృపాలినిగారి సర్కులరు

అలహాబాదు, ఫిబ్రవరి 2:—

కృపాలినీగారు ప్రకటనలో యీలాగు వ్రాశారు:—

నిర్మాణకార్యక్రమమును కొనసాగించడం విషయంలో కాంగ్రెసు సంఘములు, స్వచ్ఛంద అసోసియేషనుల సంఘములు, గ్రామగృహపరిశ్రమల సంఘములు, హరిజన సేవక సంఘములు, జేసికువిద్యాసంఘములు కలసి పనిచేస్తే నిర్మాణ కార్యక్రమం యింకా చాలా బాగా జరుగుతుంది. ఈ సంఘాలన్నీ కాంగ్రెసుకు అనుబంధములైనవే గనుక ప్రతి రాష్ట్రంలో రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలవారు తమ సభలకు పైన తెలుపబడిన రాష్ట్రీయ సంఘాల కార్యదర్శులను ఆహ్వానిస్తూ వుండవలెను అని భారత కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానాబాబులకలాం ఆజదుగారి అనుమతితో అన్ని రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలకు సూచిస్తున్నాము."

(అ. ప్రె.)

నివేదికలను సిద్ధపరుచుట

అలహాబాదు, ఫిబ్రవరి 8:—

కృపాలినీగారి ప్రకటనలో యీలాగు వ్రాశారు.

ప్రతినెలలోను ప్రతి కాంగ్రెసు సంఘవారు చేసిన పనిని తెలిపే నివేదికలు సిద్ధపరుస్తూ వుండవలెను. ప్రతి జిల్లాలోను కాంగ్రెసు సంఘాలసంఖ్య ఆ సంఘములలో సభ్యులుగా వున్నవారిసంఖ్య, గ్రామములలోను పట్టణములలోను ఏర్పరచబడిన నిర్మాణ కార్యక్రమ కేంద్రాలసంఖ్య, కాంగ్రెసు సంఘాలు లేనిగ్రామాల సంఖ్య, కాంగ్రెసు జరుగుచున్న ప్రతికీ వారు శ్రద్ధగా పనిచేయు ఖండా వున్న గ్రామాలసంఖ్య, పృత్తిగా కాకుండా దేశసేవకొరకు రాట్టాలమీదను, కదురులమీదను నూలువడుకుతూ వున్నవారిసంఖ్య, ఖద్దరు నూలువడుకుట ఏకులనుచేయుట, ఖద్దరుబట్టలను నేయుట మొదలైనవనులు జరగడానికి జిల్లాలో వున్న ఆలంకరుల వివరములు, జిల్లాలో పత్తిచేలను పెంచుతున్నదీ లేనిదీ జిల్లాలో పండించబడే పంటల వివరాలు, పంటలలో ఆహారపదార్థములు పంటలు, అధికమైన ఆదాయమును కలిగించే పరుకుల పంటలు, పప్పులు, ముఖ్యంగా రైతుల ఆర్థికస్థితి, చేతిపనులలో జేసినైనా చేయుటకుగల ప్రత్యేక సౌకర్యములు, హరిజన కాంగ్రెసు కార్యకర్తలు సంఖ్య, హిందువులకు ముస్లిములకు సంబంధము విక్కట్టలు క్రయిస్తవులు మొదలైన యితర అల్పసంఖ్యాకసంఘముల వివరములు, వలంటీరుదళములున్నయా? వలంటీరులకు యూనిఫారము లియ్యబడినదా లేదా? వలంటీరుదళములు చేస్తున్నపని, స్త్రీలు కొనసాగిస్తున్న నిర్మాణకార్యములు, ఇంకా జయిల్లలోవున్న సత్యాగ్రహఖైదీల సంఖ్య, ఇతర రాజకీయఖైదీల సంఖ్య, వీటినన్నిటిని తెలుపుతూ ప్రతి నెలలోను ప్రతి జిల్లా కాంగ్రెసు సంఘంవారున్నూ, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలు నివేదికలను పంపవలెను. రాష్ట్రీయ సంఘాలవారి నివేదికలు ప్రసులను భారత కాంగ్రెసు కార్యాలయమునకు పంపుతూ వుండవలెను.

కాంగ్రెసువారి ప్రజారక్షణ ఏర్పాటులు

ప్రభుత్వం ప్రతికూలంగ వుండడానికి కారణంకనపడదు

మవులాన అజదుగారి అభిప్రాయం

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, ఫిబ్రవరి 7:

మా ప్రతినిధి రాష్ట్రపతిని సందర్శించి వివిధవిషయముల గురించి మాట్లాడగ వారి క్రింది అభిప్రాయములను తెలిపిరి:—

"ఇటీవల సింధులో గవర్నరు తన ప్రత్యేకాధికారము నుపయోగించాడు. ఈ విషయమునుగురించి నేను సింధు ప్రధానమంత్రితో మాట్లాడాను. ప్రధాన మంత్రి నాదము చాలా బలకరంగావుంది సర్ తేజబహాదరు సప్రూగారు కూడా యీలాగే చెప్పారు.

ప్రజలరక్షణకు కాంగ్రెసువారి యేర్పాట్లు

యుద్ధమల్ల కలిగే ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడుటకు కాంగ్రెసువారు చేస్తున్న స్వయం సహాయపు యేర్పాటులకు అధికారులు ప్రతికూలంగా వుండడానికి నాకేమీ కారణం కనపడడంలేదు. దొరతనంవారి సంఘాలకు పోటీగా కాంగ్రెసువారు సంఘాలు నిర్మించరు. దొరతనంవారున్నూ యితరపార్టీలవారున్నూ యేర్పరిచే సంఘాలలో కలిసి పని చేయడానికి కూడా కాంగ్రెసువారు సిద్ధంగా వున్నారు. కాంగ్రెసువారు నిర్మించదలచిన సంఘాలు కాంగ్రెసుసభ్యులు కానివారిని కూడా చేర్చుకుంటారు. దొరతనంవారు రక్షణకు యేపనులను చేయడంలేదో వాటిని తాము చేయవలెనని కాంగ్రెసువారనిశ్చయించారు. కాంగ్రెసువారు ముఖ్యంగా గ్రామాలలోని ప్రజలకు సహాయంచేస్తారు.

భారత అసెంబ్లీసభ

భారత అసెంబ్లీసభలకు కాంగ్రెసువారు వెళ్ళవలసిన అవసరం యిప్పుడు కలిగినట్లు కనపడడంలేదు. ఇటువంటిఅవసరం కలిగినే ఆ సభలకు కాంగ్రెసువారు వెళ్ళడానికి అనుమతియివ్వబడును.

ముస్లింలీగు

కాంగ్రెసు ముస్లిలీగు పార్టీలనాయకులు కలసి మాట్లాడడం విషయంలో యిప్పుడు యెటువంటి ప్రయత్నము జరిగియుండలేదు. ముస్లింలీగునాయకులతో రాయబారము జరుపుటకు కాంగ్రెసువారు సిద్ధంగానే వున్నారు.

ప్రస్తుతం భారతకాంగ్రెసు కార్యసంఘ సభ జరగదు.

బాలబాలికలు ఒంటిపట్టు ఆరోగ్యంగావుండాలంటే
పండిత డి. గోపాలాచార్యులవారి
బాలప్రాశ
అలవాటు చేయండి
ఆయుర్వేదాశ్రమం: మద్రాసు

మిత్రులారా
ఇందులో
మీ కేది యిష్టమో
చెప్పండి?
KANTI SHIKAKAI SANDALWOOD KHUS NEEM SOAP
స్వస్తిక్ టాయిలెట్ సబ్బులు.
ఈ స్వస్తిక్ సబ్బులలో దేనినైన నొక దానిని కోరుకొనుడు, మీరు మిక్కిలి సంతృప్తిపొందుదురు.
బహు పంవత్సరములు పరిశోధన, పరీక్షించిన రసాయనములు, శ్రేష్టమైన గుంపు నూనెలు, ప్రాచీన పరిమళద్రవ్యములతో ఈ స్వస్తిక్ సబ్బులు తయారు కావబడినవి.
ఈ విధరకములు మీ ఆరోగ్యమును శరీర సౌందర్యమును వృద్ధిచేయుటలో అసమానమైనవి
కాంతి తనసున్నితత్వ పరిమళముతో మోహపరచును.
షికాకాయ్ మీ కేశములను బలపర్చుటకు తోడ్పడును.
సాండల్ వుడ్ సువాసన మిశ్రమ ఆనందింపజేయును.
ఖస్ మిశ్రమ వళపర్చుకొనును.
నీ క్రిములను సంహరించును.
వీటిలో దేనినైనను వాడి మీ చర్మము యెంత ఆరోగ్యముగాను, మృదువుగాను, ఉండునో తెలిసికొనుడు.
THE SWASTIK OIL MILLS LTD., BOMBAY 15

స్త్రీలకు సౌందర్య చికిత్సగా ఆహారమును నిర్ణయించుట
సౌందర్యమైన చర్మము, ఆరోగ్యమైన శుభ్రత ప్రతి స్త్రీయును కోరును. సురేయు అది వారి హక్కు. మీ రనుకొన్నంత స్వచ్ఛముగా లేండిన అది మీ ఆహారములోని లోపమై యుండవచ్చును. శరీర సౌందర్యము, మీ నర్మములోని జీవాణువుల సుకుదనముపై ఆధారపడియుండును. మీ ఆహారములో విటమిన్ 'ఎ' తక్కువగానుండిన యీ జీవాణువులు పని చేయవు. అందువలే మీచర్మము పాలిపోయి, కరకుగా నుండును. డాక్టర్లు క్రూక్సు హాలిబట్ నూనెను సిఫార్సుయింతురు
ప్లాంథ్రు కాడ్‌లివర్ ఆయిల్ లోనున్న ప్రతి ఔన్సులో 80 రెట్లు విటమిన్ 'ఎ' గలదు.
30 రెట్లు విటమిన్ 'డి' గలదు.
క్రూక్సు హాలిబట్‌నూనెయొక్క కాన్సెంట్రేట్లు కూడాతమే ఒకటేతాలు—అని క్రొత్త పట్టీలుకు ఈ అర్థమును చేయును. ఈ కొత్తనెలతాలు అంబులలోను, ధాతువుడ్డిలోను యెంతో మార్పును కల్గించును.
CROOKES' PURE HALIBUT OIL
"COLLOSOL" BRAND (Regd.)
క్రూక్సు శ్రేష్ఠమయిన హాలిబట్ "కొలోసల్" నూనె బ్రాండు (రిజిస్టర్డు)
అన్ని (క్రూక్సు) హాలిబట్ నమూనాలు వాడువారివద్దకు చేయవలసిన చెతితో తారుపడవు.
రి క్రూక్సు హాలిబట్ లేబొరేటరీస్ (లిమిటెడ్) కొలోయిడ్స్ లిమిటెడ్, పార్కుటాయిస్, లండన్, ఇంగ్లాండు.
లండనులు: గ్రహంబోర్డు, బ్లాక్‌వుడ్ ఎవెన్యూ.

సునాయాసపజిల్సు
రిజిష్టర్డు
రాజమండ్రి
(ఇండియా గవర్నమెంటులో నెం. 50 క్రింద రిజిష్టరుకాబడినది "లిమిటెడ్" కాబోవుచున్నది.)
ఈ 6-వ, పజిలు పోటీ 14-2-42 తేదీకి ముగియుచున్నది. ఈ పజిలు పోటీనందు
పాతమెంబర్లు. కొత్తమెంబర్లు. (మీకు మంచి లాభములు కావలసినయెడల ఇందులో ప్రవేశించుడు.
రు 60 లను రు 65 లను నేడే పంపుకొనినయెడల గ్యారంటీ బహుమానాలు (గెలిచినను, లేకున్నను) రు 100 లు గ్యారంటీగా ఇవ్వబడును.
(వారులో మీకు రు 40 లు లాభము 30 రోజులకు రు 100 లు
,, 30 ,, ,, 35 ,, ,, ,, ,, రు 50 లు గ్యారంటీగా ఇవ్వబడును. ,, (రు 20 లు ,, ,,
,, 15 ,, ,, 20 ,, ,, ,, ,, ,, 25 ,, ,, ,, ,, (రు 10 లు ,, ,,
,, 10 ,, ,, 15 ,, ,, ,, ,, ,, 20 ,, ,, ,, ,, (రు 5 లు ,, ,,
రు 60, 65 లను పంపువారు 420 కూపన్లను, రు 30, 35 లను పంపువారు 210 కూపన్లను, రు 15, 20 లను పంపువారు 105 కూపన్లను, రు 10, 15 లను పంపువారు 58 కూపన్లను పూరించి 14-2-42 తేదీనాటికి మాకు అందజేయవలెను. ఇట్టివారికి అచ్చుకూపనులు పంపబడును
ఈ గ్యారంటీ బహుమానాలను పోటీవారు ముందుగా [illegible] పంపి, మొదట్లో [illegible] పంపవలెను. పజిలు బహుమానాలను 28-2-42 తేదీనుండి గ్యారంటీగా [illegible]
ఈసంస్థ [illegible]—25 మంది డైరెక్టర్లున్నారు. వారిలో [illegible] న్యాయవాదులు, భూస్వాములు [illegible] వ్యాపారస్థులున్నారు. [illegible] 3-2-42 తేదీ "ఆంధ్రపత్రిక" యొక్క [illegible] పజిలు బహుమానాలను [illegible] మీకు రాగల అపనమ్మకమును పురుచుకొనక మేము చెప్పు బాధ్యతను మీ మీదుంచి [illegible] నేడే మీ రసమును పంపుకొని రిజిష్టరుపొంది మంచి లాభములను నిర్ణీతకాలమునుండి పొందెదరుగాక.
ప్రొప్రైటర్సు:—సునాయాస పజిల్సు, (గవర్నమెంటు రిజిష్టర్డు) రాజమండ్రి.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6, 7 Thambu Chetty Street, Madras.